# సైబర్ క్రైమ్ ప్రధాన నిందితుడు వికాస్ చౌదరి అరెస్టు...

## రూ 549 కోట్లు క్రైమ్ లో కీలక సూత్రధారి..



ఉడతనేని వికాస్ చౌదరి

సత్తుపల్లి ఫిబ్రవరి 23 ప్రభాతవార్త : సైబర్ క్రైమ్ నేరాలకు పాల్పడి రూ 549 కోట్ల రూపాయలు నిధులు వివిధ ఖాతాలకు మళ్లించి మోసాలకు పాల్పడ్డ దాంట్లో కీలక సూత్రధారైన ఉడతనేని వికాస్ చౌదరి నీ సత్తుపల్లి పోలీసులు సోమవారం అదుపులోకి తీసుకున్నారు. సైబర్ నేరాలకు పాల్పడుతున్న ముఠాసంఘటన ఆనాడు జిల్లా వ్యాప్తంగా సంచలనం కలిగించింది

5 లో


ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

మంగళవారం 24, ఫిబ్రవరి 2026 16 పేజీలు


## పరీక్షలకు హాజరుకానున్న 35, 188 మంది విద్యార్థులు



# ఇంటర్ పరీక్షలకు సర్వం సిద్ధం

రేపటి నుంచి పరీక్షలు ప్రారంభం

ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షల నిర్వహణ

2 లో

ఖమ్మం ఫిబ్రవరి 23, ప్రభాత వార్త: ఖమ్మం జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. రేపటి నుంచి ప్రారంభం కానున్న ఈ పరీక్షలు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో జిల్లా యంత్రాంగం తీసుకున్న చర్యలు, పరీక్షల నిర్వహణపై చేసిన ఏర్పాట్లు, విద్యార్థులు పాటించాల్సిన జాగ్రత్తలపై ప్రభాత వార్త ప్రత్యేక కథనం..ఖమ్మం జిల్లాలో ఇంటర్ పరీక్షలకు సర్వం సిద్ధమైంది. జిల్లా యంత్రాంగం అందుకు అవసరమైన ఏర్పాట్లను పూర్తి చేశారు. ఖమ్మం జిల్లాలో ఇంటర్మీడియట్ మొదటి, రెండో సంవత్సరాల పరీక్షలకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. రేపటి నుంచి ప్రారంభమయ్యే ఈ పరీక్షలకు జిల్లా వ్యాప్తంగా ఇంటర్ ఫస్ట్ ఇయర్ విద్యార్థులు 17, 467 మంది హాజరు కానున్నారు. సెకండ్ ఇయర్ విద్యార్థులు 15,721 మంది కలుపుకొని మొత్తం 35,188 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించేందుకు విస్తృత ఏర్పాట్లు చేసినట్లు ఇంటర్మీడియట్ జిల్లా విద్యాశాఖ అధికారి కె .రవిబాబు ప్రభాతవార్తకి వివరాలు వెల్లడించారు.

జిల్లాలో66 పరీక్ష కేంద్రాల ఏర్పాటు పరీక్షల ఏర్పాట్లు పై" ప్రభాతవార్త" కి వివరాలు వెల్లడించిన డిఐఈఓ రవి బాబు

# అనుమతులంటే కష్టం... అంతా మాఇష్టం..

## నోటీసులిస్తే భయపడాలా..?

- అధికారులకు సవాల్ విసురుతున్న బట్టీ నిర్వాహకులు..
- మామూలుగా వదిలేస్తున్న అధికారులు
- ఇష్టారాజ్యంగా విద్యుత్ వాడకం.. పట్టించుకోని విద్యుత్ శాఖ
- అక్రమంగా కలప వినియోగం..
- చూసీచూడనట్లు అటవీశాఖాధికారులు
- అన్నీ తెలిసినా పట్టించుకోని రెవెన్యూశాఖ
- మూడుపువ్వులు..ఆరుకాయలుగా అమ్యామ్యాల పరంపర..?

2 లో



కూసుమంచి, ప్రభాతవార్త నియోజకవర్గంలో నిర్వహించ బడుతున్న ఇటుక బట్టీలపై పత్రికలలో వరుసకథనాలు వెలువడుతున్నా సంబంధిత అధికారులు కనీసం అటువైపు కన్నెత్తి కూడా చూడకుండా ఉండడం పలు అనుమా నాలకు తావిస్తుంది. బట్టీలలో నియోజ కవర్గం వ్యాప్తంగా సుమారు 300నుంచి 400మంది చిన్నపిల్లలు చదువు, సంధ్య లేకుండా బూడిదలో బూడిదై, మట్టి దిబ్బలపాలై అనారోగ్యం పాలవుతుంటే కనీసం పంచా యతీ కార్యదర్శులు కానీ, జీపీ వోలు కానీ, రెవెన్యూ, మైనింగ్, శిశుసంక్షేమ శాఖ ఏ శాఖకు సంబంధించిన అధికారులు కూడా కన్నెత్తి చూడక పోవడం వెనుక భారీ ఎత్తున ముడుపులు ముట్టాయనే అనుమానాలు కలగక మానడంలేదు.

2లో

# బొగ్గు రవాణా తగ్గడానికి బాధ్యులెవరు..!



గణనీయంగా పడిపోయిన బొగ్గు లోడింగ్ కెటిసిపిఓ నిర్వాకమే ఇందుకు కారణమా..?

## కొత్త ప్రాజెక్టుల అనుమతుల కొరకు తగిన చర్యలు చేపట్టాలి



2లో

మణుగూరు, ప్రభాతవార్త : కొత్త ప్రాజెక్టుల అనుమతుల కొరకు సంబంధిత ప్రభుత్వ అధికారులను సంప్రదించి తగిన చర్యలు చేపట్టాల ని, పీకేఓసి కొత్త బెల్ట్ వర్క్ పనులు త్వరగా పూర్తి చేయాలని సింగరేణి డైరెక్టర్ (ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్ ) కొప్పుల వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన సోమవారం మణుగూరు లో ఏరియా జిఎం దుర్గం రాంచందర్‌తో కలిసి పర్యటించారు.

పీకేఓసి కొత్త బెల్ట్ వర్క్ పనులు త్వరగా పూర్తి చేయాలి

మణుగూరు ఏరియాలో పర్యటించిన సింగరేణి డైరెక్టర్ (పీపీ) కొప్పుల వెంకటేశ్వర్లు

### అనుమతులంటే కష్టం...

# అంతా మాఇష్టం..

నోటీసులిస్తే భయపడాలా..?

అధికారులకు సవాల్ విసురుతున్న బట్టీ నిర్వాహకులు..

మామూలుగా వదిలేస్తున్న అధికారులు

ఇష్టారాజ్యంగా విద్యుత్ వాడకం.. పట్టించుకోని విద్యుత్ శాఖ

అక్రమంగా కలప వినియోగం..

చూసీచూడనట్లు అటవీశాఖాధికారులు

అన్నీ తెలిసినా పట్టించుకోని రెవెన్యూశాఖ

మూడుపువ్వులు..ఆరుకాయలుగా ఆమ్యామ్యాల పరంపర..?

**కూసుమంచి, ఫిబ్రవరి 23 (ప్రభాతవార్త) :** నియోజకవర్గంలో నిర్వహించబడుతున్న ఇటుక బట్టీలపై పత్రికలలో వరుసకథనాలు వెలువడుతున్నా సంబంధిత అధికారులు కనీసం అటువైపు కన్నెత్తి కూడా చూడకుండా ఉండడం పలు అనుమానాలకు తావిస్తుంది. బట్టీలలో నియోజకవర్గం వ్యాప్తంగా సుమారు 300నుంచి 400మంది చిన్నపిల్లలు చదువు, సంధ్య లేకుండా బూడిదలో బూడిదై, మట్టి దిబ్బలపాలై ఆనారోగ్యం పాలవుతుంటే కనీసం పంచాయతీ కార్యదర్శులు కానీ, జీపీవోలు కానీ, రెవెన్యూ, మైనింగ్, శిశుసంక్షేమ శాఖ ఏ శాఖకు సంబంధించిన అధికారులుకూడా కన్నెత్తి చూడకపోవడం వెనుక భారీ ఎత్తున ముడుపులు ముట్టాయనే అనుమానాలు కలగక మానడంలేదు. సంబంధిత అధికారులు ఏదైనా వ్యాపారం చేయాలంటే అన్ని పత్రాలు సరిగా ఉన్నాయోలేవో సరిచూసి ప్రభుత్వ ఆదాయాన్ని పెంచేలా చూడాల్సింది పోయి తమ జేబులు నిండితే చాలు అన్నచందంగా వ్యవహరించడం ఏంటని మండలప్రజలు చర్చించుకుంటున్నారు.

**ఇష్టారాజ్యంగా కలప వినయోగం.**

బట్టీలలో ఇటుక కాల్చేందుకు టన్నులకొద్ది కలప అవసరం. అలాంటి కలప ట్రాక్టర్ల కొద్ది లోడ్లు అక్రమంగా తరలిస్తుంటే సంబంధింత అధికారులు కనీసం బట్టీలవైపు కన్నెత్తి చూడకపోవడం వెనుక రహస్యం అర్థంకాని ప్రశ్న. ఇదంతా



ముందస్తుగా ముడుపులు ముట్టినాయి కాబట్టే అధికారులు అటువైపు కన్నెత్తి చూడడంలేదనేది తేటతెల్లం అవుతుంది. ఇటుక కలప లేనిదే కాలవనేది అక్షరసత్యం. మరి అలాంటప్పుడు కలప ఎక్కడనుంచి వస్తుంది, ఎప్పుడు వస్తుంది అనేది నిఘాపెట్టి పట్టుకోవాల్సిన అధికారులే వదిలేస్తుంటే వ్యాపాంస్తులు కూడా మామూలుగా తీసుకుని అధికారులను ప్రసన్నం చేసుకుంటున్నారు.

**ఇష్టారాజ్యంగా విద్యుత్ వినియోగం..**

బట్టీల నిర్వహణ పూర్తిగా వ్యాపారమయం. కానీ ఇక్కడ వినియోగిస్తున్న విద్యుత్ వాడకంపై నేటికి సంబంధిత అధికారులు తేల్చకపోవడం విడ్డూరం. రాత్రి పూట ఇష్టారాజ్యంగా వాడుతూ, ఉదయంపూట వేరే రంకంగా ఉంటూ ప్రభుత్వ అధికారులను బురిడీ కొట్టిస్తున్నారు. అయినా విద్యుత్ శాఖ అధికారులు పట్టించుకోకపోవడంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

**తూతూమంత్రంలా చర్యలు..**

వ్యాపారం చేస్తున్న భూములకు నాలా అనుమతులు లేకుండా, మట్టి వినియోగానికి మైనింగ్ అధికారుల అనుమతులు లేకుండా, వాడుతున్న విద్యుత్ కు సరైన అనుమతులు లేకుండా, బట్టీలలో కాల్చే కలప వాడకానికి అటవీశాఖ అనుమతులు లేకుండా, బట్టీలు కాల్చేందుకు పర్యావరణ శాఖ అనుమతులు లేకుండా, బట్టీలలో పనిచేసే కార్మికులకు కార్మికశాఖ అనుమతులు లేకుండా, ఇవిఅన్నీ చూపిస్తేనే పూర్తి స్థాయిలో పంచాయతీ నుంచి అనుమతి తీసుకుని బట్టీలనిర్వహణకు సహకరించాల్సిన గ్రామపం చాయతీ అనుమతులు లేకుండా యథేచ్ఛగా ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయానికి గండికొట్టి కోట్లుసంపాదిస్తుంటే రెవెన్యూ అధికారులు నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకుని చోద్యం చూడడం వెనుక ఆంతర్యం అర్థంకాని ప్రశ్న..

# ఇంటర్ పరీక్షలకు సర్వం సిద్ధం

రేపటి నుంచి పరీక్షలు ప్రారంభం

**ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షల నిర్వహణ**

**పరీక్షలకు హాజరుకానున్న 35, 188 మంది విద్యార్థులు**

**జిల్లాలో66 పరీక్ష కేంద్రాల ఏర్పాటు పరీక్షల ఏర్పాట్లు పై "ప్రభాతవార్త' కి వివరాలు వెల్లడించిన డిఐఈఓ రవి బాబు**

**ఖమ్మం ఫిబ్రవరి 23, ప్రభాత వార్త:** ఖమ్మం జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. రేపటి నుంచి ప్రారంభం కానున్న ఈ పరీక్షలు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో జిల్లా యంత్రాంగం తీసుకున్న చర్యలు, పరీక్షల నిర్వహణపై చేసిన ఏర్పాట్లు, విద్యార్థులు పాటించాల్సిన జాగ్రత్తలపై ప్రభాత వార్త ప్రత్యేక కథనం..ఖమ్మం జిల్లాలో ఇంటర్ పరీక్షలకు సర్వం సిద్ధమైంది. జిల్లా యంత్రాంగం అందుకు అవసరమైన ఏర్పాట్లను పూర్తి చేశారు. ఖమ్మం జిల్లాలో ఇంటర్మీడియట్ మొదటి, రెండో సంవత్సరాల పరీక్షలకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. రేపటి నుంచి ప్రారంభమయ్యే ఈ పరీక్షలకు జిల్లా వ్యాప్తంగా ఇంటర్ ఫస్ట్ ఇయర్ విద్యార్థులు 17, 467 మంది హాజరు కానున్నారు. సెకండ్ ఇయర్ విద్యార్థులు 15,721 మంది కలుపుకొని మొత్తం 35,188 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించేందుకు విస్తృత ఏర్పాట్లు చేసినట్లు ఇంటర్మీడియట్ జిల్లా విద్యాశాఖ అధికారి కె .రవిబాబు ప్రభాతవార్తకి వివరాలు వెల్లడించారు.

**జిల్లా వ్యాప్తంగా 66 పరీక్ష కేంద్రాల్లో కట్టుదిట్టమైన ఏర్పాట్లు :**

జిల్లాలో మొత్తం 66 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. ప్రతి కేంద్రంలో అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడంతో పాటు పరీక్షల నిర్వహణకు తగిన సంఖ్యలో సిబ్బందిని నియమించారు. కేంద్రాల వద్ద తాగునీరు, ఫ్యాన్లు, సరైన వెలుతురు, హెల్త్ సెంటర్ వంటి సదుపాయాలు అందుబాటులో ఉంచారు. అదేవిధంగా, పరీక్ష కేంద్రాల పరిసర ప్రాంతాల్లో 144 సెక్షన్ అమలు చేసి ప్రశాంత వాతావరణం లో నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసినట్లు వెల్లడించారు.

**35,188 మంది విద్యార్థులపై ప్రత్యేక దృష్టి :**

ఈ ఏడాది ఖమ్మం జిల్లాలో ఇంటర్ పరీక్షలకు మొత్తం 35,188 మంది విద్యార్థులు హాజరుకానున్నారు. వీరిలో మొదటి సంవత్సరం, రెండో సంవత్సరం విద్యార్థులు ఉన్నారు. పరీక్షల సమయంలో ఎలాంటి ఒత్తిడి లేకుండా, విద్యార్థులు ప్రశాంతంగా పరీక్ష రాయేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకున్నట్లు డి ఐ ఇ ఓ రవి బాబు తెలిపారు.

**అక్రమాలకు తావు లేకుండా నిఘా :**

పరీక్షల నిర్వహణలో అక్రమాలు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టారు. మాల్ ప్రాక్టీస్‌కు తావు లేకుండా ప్రత్యేక స్క్వాడ్లను ఏర్పాటు చేశారు. పరీక్ష కేంద్రాల్లోకి మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ పరికరాలు అనుమతించబోవని స్పష్టం చేశారు. కేంద్రాల వద్ద పోలీస్ బందోబస్తు కూడా ఏర్పాటు చేశారు. మూడు ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందాలు, మరో రెండు సెట్టింగ్స్ స్క్వాడ్ టీం లను ఏర్పాటు చేశారు.పరీక్ష కేంద్రాల సమీపంలో ఉన్న జిరాక్స్ సెంటర్ లను మూసి వేయనున్నారు.

**ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 వరకు పరీక్షలు:**

రేపు ఫస్ట్ ఇయర్ విద్యార్థులు పరీక్షలు రాస్తుండగా, ఎల్లుండి నుంచి ఇంటర్మీడియట్ సెకండ్ ఇయర్ విద్యార్థులు పరీక్షలు రాసినందుకు సిద్ధమవుతున్నారు. ఈ పరీక్షలు ఉదయం 9 గంటలకు ప్రారంభమై మధ్యాహ్నం 12 గంటలకు ముగియనున్నాయి. విద్యార్థులు పరీక్ష ప్రారంభానికి కనీసం అరగంట ముందుగానే పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని అధికారులు సూచించారు. ఆలస్యంగా వచ్చే వారికి పరీక్షకు అనుమతి ఉండదని స్పష్టం చేశారు.

**డౌన్లోడ్ చేసుకున్న హాల్ టికెట్లకు అనుమతి :**

వెబ్ సైట్ లో డౌన్లోడ్ చేసుకున్న హాల్ టికెట్లకు అనుమతి ఉంటుంది. జిరాక్స్ తీసుకున్న హాల్ టికెట్లపై ప్రిన్సిపాల్ ఇతరుల సంతకాలు అవసరం లేదని స్పష్టం చేశారు. విద్యార్థులు చెల్లించాల్సిన ఫీజులకు హాల్ టికెట్లకు ఎటువంటి సంబంధం లేదని తెలిపారు. విద్యార్థులు హాల్ టికెట్ తప్పనిసరిగా తీసుకురావాలని, ప్రశ్నాపత్రం అందుకున్న తర్వాత సమయాన్ని సక్రమంగా వినియోగించుకోవాలని సూచించారు. ఎలాంటి అనుమానాలు ఉన్నా వెంటనే ఇన్విజిలేటర్‌ను సంప్రదించాలని అధికారులు తెలిపారు.

**పరీక్ష కేంద్రాన్ని ఒకరోజు ముందుగానే పరిశీలించండి:**

పరీక్షకు హాజరుకానున్న విద్యార్థులు, తల్లిదండ్రులు ఒకరోజు ముందుగానే పరీక్ష కేంద్రాన్ని పరిశీలించడం మంచిది. ఖమ్మం నగరంలో అనేక బ్రాంచ్ లు కలిగి ఉన్న సెంటర్లలో పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఏ ప్రాంతంలో పరీక్ష సెంటర్ ఏర్పాటు చేశారు ముందస్తు అవగాహన కోసం ఆందోళన చెందకుండా ముందస్తుగా పరిశీలించటం వల్ల పరీక్షకు హాజరై రోజు ఎటువంటి ఆందోళన కు గురికాకుండా ఉండేందుకు ఉపయోగపడతాయి. వాహనాలు వినిపించే క్రమంలో గంట ముందుగానే పరీక్ష కేంద్రానికి చేరుకునేలా ఏర్పాట్లు చేసుకోండి. ఖమ్మం నగరంలో ట్రాఫిక్ సమస్యలేని ప్రాంతాల ద్వారా పరీక్ష సెంటర్ కు చేరుకునేలా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవడం ఉత్తమం. ఇతరులపై ఆధారపడి వాహనాలు సమకూర్చకుండా అటువంటి సదుపాయం లేకుండా పరీక్షలకు బయలుదేరితే ఇబ్బందులు తలెత్తే ప్రమాదం ఉంటుంది. సరైన సమయానికి పరీక్ష సెంటర్ కు చేరుకోలేక ఇబ్బందులు ఎదురవుతాయి. తల్లిదండ్రులు ముందస్తు చర్యలు చేపట్టటం విద్యార్థులను సకాలంలో పరీక్ష సెంటర్ కు పంపించే విధంగా ఏర్పాట్లు స్వయంగా చేపట్టడం ఉత్తమం ఇతరులపై ఆధారపడి ఇబ్బందులు తెచ్చుకోవద్దు. మొత్తంగా ఖమ్మం జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించడమే జిల్లా యంత్రాంగం ప్రధాన లక్ష్యంగా పెట్టుకుంది. విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాసి మంచి ఫలితాలు సాధించాలని అధికారులు ఆకాంక్షిస్తున్నారు.

# బొగ్గు రవాణా తగ్గడానికి బాధ్యులెవరు..!

గణనీయంగా పడిపోయిన బొగ్గు రవాణా..

కోయగూడెం ఓసి నుంచి గతంలో ప్రతిరోజు వివిధ పరిశ్రమలకు 15 నుంచి 18 వేల టన్నుల బొగ్గు రవాణా అయ్యేది. కానీ ఏడు ఎనిమిది నెలలుగా చానా కష్టంగా పది వేల టన్నులు కూడా రవాణా జరగడం లేదు. నవభారత్ కు ప్రతిరోజు 6000 టన్నుల బొగ్గు పంపించాల్సి ఉండగా కేవలం 2500 నుంచి 3000 టన్నులు మాత్రమే రవాణా చేస్తున్నారు. ఇక ఆర్సిహెచ్పి కి ప్రతిరోజు 8 వేల టన్నుల బొగ్గు రవాణా చేయాల్సి ఉండగా మూడు నుంచి నాలుగు వేల టన్నులు మాత్రమే రవాణా చేస్తున్నారు.

కారణం ఏమిటో..?

బొగ్గు ఉత్పత్తి అయిన అనంతరం వివిధ పరిశ్రమలకు రవాణా చేయాల్సి ఉంటుంది. బొగ్గును టిప్పర్లు, బాడీలకు బొగ్గు లోడ్ చేసేందుకు గతంలో టెరెక్సులు ఉండేవి. ఈ టేరెక్స్ లేమి బాడి లకు బొగ్గులోడు చేసేందుకు గతంలో టేరెక్స్ లు ఉండేవి. ఈ టేరెక్స్ లు ద్వారా టిప్పర్లకు, బాడీ లారీలకు బొగ్గును లోడ్ చేసేవారు. కానీ ప్రస్తుతం కేఓసీలో టెరెక్సులు గత ఏడు ఎనిమిది నెలలుగా లేవు. కెఓసిపిఓ టేరెక్స్ల నిర్వహణపై దృష్టి సారించక పోవడంతోనే ఈ పరిస్థితి తలెత్తింది. టెరెక్స్ లేకపోవడంతో కోల్ ట్రాన్స్పోర్టర్లు సొంత టేరేక్స్ ను పెట్టించి బొగ్గును లోడ్ చేసుకోవాల్సిన పరిస్థితి తలెత్తింది. దీంతో తమపై అదనపు భారం పడుతుందని వారు అంటున్నారు.

**అధ్వానంగా టిప్పర్ ఓనర్ల పరిస్థితి..**

కేఓసిను నమ్ముకుని టిప్పర్ లు కొనుగోలు చేసిన ఓనర్ల పరిస్థితి దయనీయంగా మారింది. గతంలో రోజుకి నాలుగు, ఐదు ట్రిప్పులు లోడింగ్ ఉండేది కానీ ప్రస్తుతం బొగ్గు రవాణా తగ్గిపోవడంతో రోజుకు ఒక ట్రిప్ మాత్రమే పడుతుందని లారీ ఓనర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒక ట్రిప్పుతో ఈఎంఐ లు కూడా కట్టలేని పరిస్థితి ఉన్నదని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.లోడింగ్ సరిగ్గా లేక ఈఎంఐ కట్టలేక పోతున్నాము నేలవెల్లి నరసింహారావు టిప్పర్ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఆయన మాట్లాడుతూ కె ఓ సి లో బొగ్గు లోడింగ్ సరిగ్గా లేకపోవడంతో రోజుకు ఒక ట్రిప్పు మాత్రమే పడుతుంది. దీంతో నెలవారీగా ఈఎం ఐ లు చెల్లించడం చాలా కష్టంగా మారింది. ప్రాజెక్ట్ అధికారి దృష్టికి పలుమార్లు సమస్యను తీసుకు వెళ్లినప్పటికీ ఆయన నుంచి ఎలాంటి స్పందన లేదు.

# కొత్త ప్రాజెక్టుల అనుమతుల కొరకు తగిన చర్యలు చేపట్టాలి

**పీకేఓసి కొత్త బెల్ట్ వర్క్ పనులు త్వరగా పూర్తి చేయాలి**

**మణుగూరు ఏరియాలో పర్యటించిన సింగరేణి డైరెక్టర్ (పీపీ) కొప్పుల వెంకటేశ్వర్లు**

**మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి23:** కొత్త ప్రాజెక్టుల అనుమతుల కొరకు సంబంధిత ప్రభుత్వ అధికారులను సంప్రదించి తగిన చర్యలు చేపట్టాలని, పీకేఓసి కొత్త బెల్ట్ వర్క్ పనులు త్వరగా పూర్తి చేయాలని సింగరేణి డైరెక్టర్ (ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్ ) కొప్పుల వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన సోమవారం మణుగూరు ఏరియాలో ఏరియా జిఎం దుర్గం రాంచందర్ తో కలిసి పర్యటించారు. ఈ పర్యటన లోభాగంగా ఆయన తొలుత మణుగూరు ఏరియా పీవీ కాలనీలో శ్రీవెంకటేశ్వర స్వామిదేవాలయాన్ని దర్శించి బ్రహ్మోత్సవాల కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పీకేఓసీ2, పీకేఓసీ 4 గనుల వ్యూ పాయింట్లను సందర్శించి అక్కడ జరుగుతున్న బొగ్గు ఉత్పత్తి ప్రక్రియ, ఉత్పత్తి పురోగతి, భద్రతా చర్యలను పరిశీలించి ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో కాన్ఫరెన్స్ హాల్లో అన్ని విభాగల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. మణుగూరు ఏరియాలో గనుల ఉత్పత్తి లక్ష్యాల సాధన, ఉత్పత్తి పెంపు చర్యలు, కార్మికుల భద్రత, వ్యయ నియంత్రణ, యంత్రాల సమర్థ వినియోగం తదితర అంశాలపై సమగ్రంగా చర్చించారు. కొత్త ప్రాజెక్టుల అనుమతుల కొరకు సంబంధిత ప్రభుత్వ అధికారులను సంప్రదించి తగిన చర్యలు చేపట్టాలని అన్నారు. పీకేఓసి కొత్త బెల్ట్ వర్క్ త్వరగా పూర్తి చేయాలని అన్నారు. మణుగూరు ఏరియా నిర్దేశిత బొగ్గు ఉత్పత్తి లక్ష్యమైన రోజుకు 40,000 టన్నులు మరియు ఓబి 2.15 లక్షల క్యూబిక్ మీటర్లు సాధించాలన్నారు. సమిష్టిగా కృషి చేసి రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తి సాధించేందుకు సమన్వయంతో పని చేయాలని, అధికారులకు భద్రతకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ ఉత్పత్తి పెంపు చర్యలు చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జిఎం బి. శ్రీనివాస చారి, పీకేఓసి పీవో ఎం. రమేష్, ఏరియా ఇంజినీర్ ఆర్. శ్రీనివాస్, ఏజిఎం (ఐఈ) సిహెచ్ రాంబాబు, ఏఎస్ఓ శ్రీ డి.వెంకటరామరావు, కేపీ యూజీ ఏజెంట్ వేణు మాధవ్ , ఎంఎన్ జికేసీ పీవో ఈ. శ్రీనివాస్ , డిజిఎం(పర్సనల్) ఎస్ రమేష్, ప్రాజెక్ట్ ఇంజినీర్ వీరభద్రుడు, డివై.సిఎంఓ జ్యోతిర్మయి, డా. శేషగిరి, డిజిఎం (ఈ అండ్ ఎం), కేసీహెచ్ పీ మధన్ నాయక్ , డిజిఎం(సివిల్) శివ ప్రసాద్, డిజిఎం (సర్వే) శ్రీ ఎల్ దయాకర్ , క్వాలిటీ హెచ్ వో డీ శ నాగరమేష్, ఏరియా సెక్యూరిటీ అధికారి కే. శ్రీనివాస్,ఏరియా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అమెరికా సామ్రాజ్యవాదాన్ని వ్యతిరేకించాలి

వైరా టౌన్ ఫిబ్రవరి 23 (ప్రభాతవార్త)



అమెరికా సామ్రాజ్యవాదాన్ని వ్యతిరేకించాలని, ప్రపంచ కార్మికులకు దిక్సూచి "కమ్యూనిస్టు ప్రణాళిక" అని జిల్లా రాజకీయ విద్యా విభాగం సభ్యులు పారుపల్లి చంద్రశేఖర్ బాబు, మల్లెంపాటి వీరభద్రరావు అన్నారు. స్థానిక బోడేపూడీ భవనంలో "రెడ్ బుక్ డే కార్యక్రమాన్ని పార్టీ వైరా డివిజన్ కార్యదర్శివర్గ సభ్యురాలు మచ్చా మణి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా పారుపల్లి చంద్రశేఖర్ బాబు, మల్లెంపాటి వీరభద్రరావు మాట్లాడుతూ కారల్ మార్క్స్, ఫ్రెడరిక్ ఎంగెల్స్ లు రచించిన కమ్యూనిస్టు ప్రణాళిక వెలువడిన 1948, ఫిబ్రవరి 21 రోజును "రెడ్ బుక్ డే"గా గుర్తు చేసుకుంటామని తెలిపారు. ఈ చిన్న గ్రంథం "ప్రపంచ కార్మికులారా ఏకంకండి, పోరాడితే పోయేదేమీ లేదు బానిస సంకెళ్లు తప్ప" అంటూ శ్రామిక వర్గానికి ఇచ్చిన పిలుపు పెట్టుబడిదారీ వర్గాన్ని ఉలికిపాటుకు గురిచేసింది అన్నారు. పెట్టుబడిదారి దోపిడి కబంధ హస్తాలలో చిక్కుకున్న ప్రపంచ శ్రామికులకు కమ్యూనిస్టు ప్రణాళిక ఒక దిశ నిర్దేశం చెందిందని అన్నారు. అమెరికా పెట్టుబడిదారులకు, ప్రజా వ్యతిరేక శక్తులకు కొమ్ము కాస్తూ ప్రపంచ దేశాల మధ్య యుద్ధోన్మాదాన్ని రెచ్చగొడుతుందని విమర్శించారు. ప్రపంచ దేశాల మీద తన ఆధిపత్యం కోసం సుంకాలను విధిస్తుందని, తన బెదిరింపులకు లొంగని దేశాల మీద దాడులు చేసి వారిని బంధీలుగా తీసుకొని పోతుందని అన్నారు. అంతర్జాతీయ న్యాయ వ్యవస్థను, ఐక్యరాజ్య సమితిని లెక్క చేయకుండా తన సామ్రాజ్యవాద వైఖరిని అమెరికా ప్రదర్శిస్తున్నదని అన్నారు. మన దేశం మీద అమెరికా సుంకాలతో దాడి చేస్తున్నప్పటికీ విశ్వ గురువుగా చెప్పుకునే భారతదేశ ప్రధాని మోడీ నోరు విప్పకపోవడం, అమెరికా విధానాలను ప్రోత్సహించడం సిగ్గుచేటని విమర్శించారు. దేశంలో అధికారంలోకి వచ్చిన బీజేపీ మత ఉన్మాదాన్ని రెచ్చగొడుతూ, భారత ఐక్యతను విచ్ఛిన్నం చేస్తుందని, ప్రాంతాలు, కులాలు, మతాలు మధ్య చిచ్చు పెట్టే, వారిని అధికారం నుంచి దించడానికి కమ్యూనిస్టు మేనిఫెస్టో అధ్యయనం ఎంతైనా అవసరం అన్నారు. సోషలిజానికి భవిష్యత్ లేదు అనేవారికి సోషలిజమే ప్రత్యామ్నాయమని చెప్పాల్సిన బాధ్యత కమ్యూనిస్టులు, అభ్యుదయ శక్తుల పైన ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తోట నాగేశ్వరరావు, గుడిమెట్ల మోహన్ రావు, హరి వేంకటేశ్వరరావు, బెజవాడ వీరభద్రరావు, మల్లెంపాటి ప్రసాదరావు, కొంగర సుధాకర్, షేక్ నాగుల్ పాషా, కామినేని రవి, నారికొండ అమరేందర్, అమరనేని కృష్ణ, చిత్తోజు నాగేశ్వరరావు, గుత్తా వాసు, వడ్లమూడి మధు, ఒర్సు సీతారాములు, దేవుళ్ళ కృష్ణ, మాడపాటి రామారావు, షేక్ అహ్మద్, షేక్ షఫీ, దోసపాటి పుల్లయ్య, పూనాటి సూరయ్య, తదితరులు పాల్గొన్నారు.

## సేవా పథంలో 20వ వార్డ్ కౌన్సిలర్ వరలక్ష్మి

.వైరా టౌన్ ఫిబ్రవరి 23 (ప్రభాతవార్త)



20వ వార్డు కౌన్సిలర్ శ్రీమతి ఉండ్రు వరలక్ష్మి, ఉండ్రు శ్యాంబాబు ఆధ్వర్యంలో మానవత్వంతో కూడిన ఒక గొప్ప సేవా కార్యక్రమం నిర్వహించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ "డాక్టర్ కాపా చంద్రకళ"డాక్టర్ కాపా మురళీకృష్ణ సమక్షంలో ఈ కార్యక్రమం జరిగింది. విద్యార్థులకు ప్రోత్సాహం అందించే విధంగా వైరా మున్సిపాలిటీ శాంతినగర్ ఎస్టి కాలనీ తండాలోని ఎం పిపిఎస్ పాఠశాలలోచదువుతున్న విద్యార్థులకు పాఠశాలబ్యాగులను పంపిణీ చేశారు. పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు విద్యే మార్గమని ఈ సందర్భంగా గుర్తుచేశారు. దివ్యాంగులకు ఊతం: నడవలేని స్థితిలో ఉన్న కేలోత్ చంద్రు అనే దివ్యాంగుడికివారిజీవనప్రమాణాలను మెరుగుపరిచేందుకు వీల్చైర్‌ను అందజేశారు. డాక్టర్ కాపా మురళీకృష్ణ "మాట్లాడుతూ.. రాబోయే ఐదు సంవత్సరాల కాల పరిధిలో 20వవార్డును ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు మరియు వార్డుఅభివృద్ధి కొరకుపూర్తిస్థాయిలో సహకరిస్తానని ప్రకటించారు. ఈకార్యక్రమంలోస్కూల్. హెడ్ మాస్టర్ రామకృష్ణ రెడ్డి తో పాటు స్థానిక నాయకులు, వంకాడోత్ బిక్య, గుగులోత్ లక్ష్మీ బాయి, ఎస్ కె. రహీం (పండు), తేజవత్ నాగేశ్వరరావు, గడసందుల దర్గయ్య, కొర్ర వెంకటేశ్వర్లు, బానోత్ కృష్ణ బాబు, తేజవత్ బాలమ్మ, వంకాడోత్ మని, భూక్యా లక్ష్మితదితరులు ఈసేవలోభాగస్వాములయ్యారు.

## డాన్‌బాస్కో పాఠశాలలో ఘనంగా విస్తరణ ఆశీర్వాద పండుగ



తల్లాడ, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త

మండల పరిధిలోని డాన్‌బాస్కో పాఠశాల మొదటి భవన ఆశీర్వాద విస్తరణ పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రొవెన్షియల్ థామస్ సాంతియాగో, యెగండ్ ఐనే వెల్డ్ సీఈఓ రైనాల్డ్ హైసెరెర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, తల్లిదండ్రులు, గురువులనుద్దేశించి ఫాదర్



థామస్ సాంతియాగో, యెగండ్ ఐనే వెల్డ్, సీఈఓ రైనాల్డ్ హైసెరెర్, ఫాదర్ నోయల్, ఫాదర్ కిషోర్, ఇంజనీర్ రాంబాబు, మాస్టర్ డెనీస్‌లను ప్రిన్సిపాల్, ఫాదర్ ప్రదీప్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అతిధులకు ఘన స్వాగతం పలికిన అనంతరం కేక్ కట్ చేసి థామస్ సాంతియాగో చిన్నారికి తినిపించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ డాన్‌బాస్కో పాఠశాలలో ఎక్కువ మంది పేద పిల్లలే విద్యనభ్యసిస్తారని, దాన్ని దృష్టిలో ఉంచుకుని ఉపాధ్యాయులు అంకితభావంతో విధులు నిర్వర్తించి పాఠశాలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలని కోరారు. ఈ సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. పాఠశాల డీన్ వందన సమర్పణ చేశారు. ఈసందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ ఫాదర్ వై. ప్రదీప్ రెడ్డి మాట్లాడుతూ తమ సంస్థలో పనిచేసే సిబ్బంది సమర్ధవంతంగా విధులు నిర్వర్తిస్తున్నారని ఈ సందర్భంగా స్వాగతం పలికిన వారికి అభినందనలు తెలిపారు.

## ప్రాథమిక పాఠశాలలో ఈసిఆర్ పై సబ్ కలెక్టర్ సమీక్ష

## రెండు వారాల్లో మళ్ళీ పాఠశాలను సందర్శిస్తా..

## సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్



తల్లాడ, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త

తల్లాడ పంచాయితీ శివారు నారాయణపురం ఎస్సీ కాలనీలో ఉన్న ప్రాథమిక పాఠశాలలో ఈసిఆర్‌పై కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ సమీక్ష జరిపారు. పాఠశాలలో ఎంత మంది పిల్లలు నమోదై ఉన్నారు.. వారు రెగ్యులర్‌గా పాఠశాలకు వస్తున్నారా.. వారి హాజరు శాతం.. విద్యార్థుల సామర్థ్యాలను అడిగితెలుసుకున్నారు. ప్రతి రోజు ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని, పిల్లల సామర్థ్యాలపై ప్రత్యేక దృష్టిసారించాలని, కొంత మంది విద్యార్థులు వెనుకబడి ఉన్నారని రెండు వారాల్లో నారాయణపురం పాఠశాలకు తిరిగివస్తానని అప్పటికెల్లా వారి సామర్థ్యాలు మెరుగుపరుచుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ఎంఈఓను పాఠశాలలను క్షుణ్ణంగా పరిశీలించి మండలంలో విద్యాబోధన మరింత మెరుగుపడేలా కృషిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ ఎన్. శ్రీధర్‌రాజు, ఎంఈఓ ఎన్. దామోదర ప్రసాద్, కాంప్లెక్స్ హెచ్ఎం జాబిశెట్టి ప్రసాదరావు, పాఠశాల హెచ్ఎం అనంతరాములు స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్ చంద్రావతి పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## గట్టుసింగారంలో ముమ్మరంగా పారిశుధ్య పనులు




కూసుమంచి, ఫిబ్రవరి 23 (ప్రభాతవార్త) :

కూసుమంచి మండలంలోని గట్టుసింగారం గ్రామంలో పారిశుధ్య పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. ఈ పనులను సర్పంచ్ మేడేపల్లి విజయ, ఉపసర్పంచ్ శీలం జానయ్య, పంచాయతీ కార్యదర్శి సాలె ఉపేందర్ లు దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్, ఉపసర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలోని డ్రైనేజీలలో పేరుకుపోయిన పూడికను పూర్తిగా తొలగిస్తున్నామని తెలిపారు. సోమవారం గ్రామంలోని పలు వార్డులలో పనులు కొనసాగినట్లు వారు తెలిపారు. ఇటీవల కాలంలో సర్పంచ్ ఎన్నికలు ముగియడంతో నూతనంగా ఎన్నికైన ప్రజాప్రతినిధులు గ్రామంలో సమస్యలు గుర్తిస్తూ ఒక్కొక్కటిగా పరిష్కరిస్తూ వస్తున్నారు. అందులో భాగంగానే గట్టుసింగారంలో కూడా పారిశుధ్య పనులు ప్రారంభించినట్లు వారుతెలిపారు. డ్రైనేజీలలో పూడికతో పాటు రహదారులవెంట పెరిగిన కంపచెట్లు, వాటర్ ట్యాంకులవద్ద పెరిగిని పిచ్చిమొక్కలు, అంతర్గత రహదారులవెంట చెత్తాచెదారం తొలగిస్తున్నట్లు తెలిపారు.

## గ్రీవెన్స్ కు గైర్హాజరైతే చర్యలుండవా..??

కూసుమంచి, ఫిబ్రవరి 23 (ప్రభాతవార్త) :

ప్రజాసమస్యల తక్షణ పరిష్కారంకోసం ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన కార్యక్రమం ప్రజావాణి కార్యక్రమం. అలాంటి ఉన్నతలక్ష్యంతో ఏర్పాటు చేయబడిన ప్రజావాణి కార్యక్రమం కూసుమంచి మండలంలో అధికారుల తీరుతో అభాసుపాలవుతోంది. ప్రభుత్వం ప్రతి సోమవారం పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశాలు జారీ చేసినప్పటికీ కార్యక్రమానికి డుమ్మా కొడుతున్న కొందిమంది అధికారులపై చర్యలుండ వా..? అని మండలప్రజలు చర్చించుకుంటున్నారు. ప్రజాపాలనలో అత్యంత కీలకంగా వ్యవహరించబడుతున్న ఫిషరీస్, ఆర్ అండ్ బీ, ఏపీఎం తదితర శాఖలనుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న అధికారులు ప్రజావాణి కార్యక్రమానికి హాజరుకాకుండా ఉంటే అధికారులు ఏమాత్రం చర్యలు తీసుకోకపోవ డంతో వారు ఆడిందే ఆట..పాడిందే పాటగా ప్రజావాణి కార్యక్రమం మారిందనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఇకనైనా ప్రజావాణి కార్యక్రమానికి గైర్హాజరైన అధికారులపై చర్యలుంటాయో...లేదో వేచి చూడాలి మరి...

## ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశాలు

కామేపల్లి, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త:



జోగ్గూడెం, టేకుల తండా, పాత లింగా ల, రాయి గూడెం, పొన్నెకల్లు గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశ కార్యక్రమం సోమవారం పండుగ వాతావరణం లో నిర్వహించారు. ఎమ్మెల్యే కోరం కనకయ్య, తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ సభ్యులు రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి గృహప్రవేశ కార్యక్రమాలను లాంఛనంగా ప్రారంభించారు. ప్రజా పాలన ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంతో సామాన్యుడి సొంతింటి కల ను సాకారం చేసిందన్నారు. గృహప్రవేశాల మహోత్సవానికి విచ్చేసిన ఎమ్మెల్యే కనక య్య, రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి కి అడుగడు గునా అపూర్వ స్వాగతం పలికారు. మహి ళలు మంగళహారతులతో, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు బాణాసంచా మోతలతో ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జీ.రవీందర్, తాసిల్దార్ సిహెచ్ సుధాకర్, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, సర్పంచులు భూక్య సైదమ్మ, రెడ్డయ్య, కిన్నెర, రమాదేవి, భూమిక, ఉప సర్పంచులు అనిత, పంచాయతీ కార్యదర్శి వత్సవాయి రవికుమార్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మాలపాటి సత్యనారాయణ, ఉపా ధ్యక్షులు గోపిరెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు ఏపూరి మహేంద్ర కుమార్, తోటకూరి శివయ్య, ఫత్తే మహమ్మద్, పుచ్చకాయల వీరభద్రం, మండల కాంగ్రెస్ నాయకులు గుజ్జర్లపూడి రాంబాబు, నల్లమోతు లక్ష్మయ్య, రామ్ రెడ్డి జగన్నాథ్ రెడ్డి, భూక్య లక్ష్మణ్ నాయక్, గణేష్ నాయక్, నల్లమోతు వెంకట నరసయ్య, రవి, మేకల మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

# 250 మంది పేదలకు అల్పాహారం అందజేసిన ఆటో డ్రైవర్స్

భద్రాచలం,టౌన్ ప్రభాతవార్త:

భద్రాచలంలోని ప్రభుత్వ ఆసుపత్రి వద్ద ఉండే ఆటో డ్రైవర్లు సోమవారం మీల్స్ ఆన్ వీల్స్ కార్యక్రమంలో భాగంగా 250 మంది పేదలకు యూనియన్ ఆధ్వర్యంలో అల్పాహారం అందజేశారు. ట్రాఫిక్ ఎస్సై తిరుపతి, ఏరియా వైద్యశాల సూపరింటెండెంట్ ముదిగొండ రామకృష్ణ లు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో ఆటో డ్రైవర్స్ పరిస్థితి చాలా అగమ్య గోచరంగా ఉండదని రోజు మొత్తం కష్టపడితే వాళ్ళు ఆటో ఫైనాన్స్ కట్టుకొని వారి కుటుంబ అవసరాలు తీర్చుకోవటమే కష్టతరమైన ఈ రోజుల్లో వారు కష్టాల్లో ఉన్న పేదవారికి అన్నదానం చేయాలనుకోటమే చాలా అభినందనీయమని అన్నారు. డాక్టర్ ముదిగొండ రామకృష్ణ గారు మాట్లాడుతూ ఆటో వర్కర్స్ యూనియన్ ని స్ఫూర్తిగా తీసుకొని పట్టణంలోని వివిధ సంఘాలు వివిధ స్వచ్ఛంద సంస్థలు లైన్స్ క్లబ్ వారికి సహకారం అందిస్తే యొక్క మీల్స్



అండ్ వీల్స్ కార్యక్రమం దీర్ఘకాలంగా కొనసాగించ టానికి వారికి సులభమవుతుందని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ గౌరవ అధ్యక్షులు కట్టా సత్తి పాల్, అధ్యక్షులు సతీష్ కుమార్, కార్యదర్శి నరేష్ బాబు, ట్రెజరర్ మద్దుల మంగ బాబు పాల్గొన్నారు.




## దేవాలయాలు సందర్శించిన కమెడియన్ గౌతమ్ రాజు

**దుమ్ముగూడెం ప్రభాతవార్త :** ప్రముఖ సినీ కమెడియన్ గౌతమ్ రాజు దుమ్ముగూడెం మండలంలోని పర్ణశాల లక్ష్మీనగరం గ్రామాల్లో ఉన్న దేవాలయాలను సోమవారం సందర్శించి పూజలు నిర్వహించారు పర్ణశాలలో శ్రీ సీతారామచంద్ర స్వామి వారిని దర్శించుకున్నారు అనంతరం సీత పంచవటి కుటీరం నార చీరల ప్రదేశాన్ని తిలకించారు అనంతరం లక్ష్మీనగరం గ్రామంలో ఉన్న శ్రీ దాసాంజనేయ స్వామి వారి దేవాలయాన్ని సందర్శించి స్వామివారిని దర్శించుకున్నారు ఈ కార్యక్రమంలో దుమ్ముగూడెం మండల వాసి నిర్మాత దర్శకుడు పాకాల పాటి విజయ్ వర్మ పలువురు లక్ష్మీ



నగరం గ్రామ వాస్తవ్యులు తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మీ నరసింహ స్వామి స్వయంభు తిరు కళ్యాణ మహోత్సవాల వాల్ పోస్టర్లను ఆవిష్కరించిన పీవో

భద్రాచలం,టౌన్ ప్రభాతవార్త:




శ్రీ జ్వాల లక్ష్మీ నరసింహ స్వామి స్వయంభు తిరు కళ్యాణ మహోత్సవాలకు సంబంధించిన కరపత్రాలను ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ సోమవారం తన చాంబర్‌లో ఆవిష్కరించారు. కరకగూడెం మండలం బుద్దారం గ్రామంలో మార్చి 3 నుంచి 8 వరకు తిరు కల్యాణ మహోత్సవాలు జరుగుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా చైతన్య శక్తి కొండ్రు సుధారాణి, జిల్లా అధ్యక్షులు వీసాల కృష్ణయ్య, ఆదివాసి యువ నాయకులు ఇర్పా శీను పాల్గొన్నారు.

## మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలి

**- డ్రంక్ అండ్ డ్రైవ్ చేస్తే కఠిన చర్యలు**

**- దుమ్ముగూడెం సీఐ వెంకటప్పయ్య**

దుమ్ముగూడెం ప్రభాతవార్త :



యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని చెడు వ్యసనాల బారిన పడకుండా తగు జాగ్రత్తలు పాటించాలని తమ భవిష్యత్తును బంగారు బాటలు వేసుకోవాలని దుమ్ముగూడెం సిఐ టి వెంకటప్పయ్య యువతకు



సూచించారు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఆదేశాలతో దుమ్ముగూడెం మండల పరిధిలోని పర్ణశాల గ్రామం వద్ద "ఎరైవ్ ఎల్లైవ్" పేస్ 2 కార్యక్రమంలో భాగంగా దుమ్ముగూడెం సీఐ తన సిబ్బందితో కలిసి యువతతో సోమవారం మాట్లాడుతూ డ్రంక్ అండ్ డ్రైవ్ వల్ల పలు ప్రమాదాలు చోటుచేసుకుని యువత ప్రాణాలు కోల్పోతుందని ఆయన తెలిపారు మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని జీవితం చాలా విలువైనదని యువతకు అవగాహన కల్పించారు దుమ్ముగూడెం మండలంలో గంజాయి ఎవరైనా విక్రయిస్తే పోలీసులకు సమాచారం అందించాలన్నారు ఈ కార్యక్రమంలో పలువురు పోలీస్ సిబ్బంది పర్ణశాల గ్రామస్తులు యువత తదితరులు పాల్గొన్నారు.

## ముత్తంగి అలంకారంలో భద్రాద్రి రామయ్య

**భద్రాచలం, కల్చరల్ ప్రభాతవార్త:** భద్రాచలంలోని శ్రీ



సీతారామచంద్రస్వామి వారు సోమవారం సందర్భంగా ముత్తంగి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సమయంలో అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు. అలాగే నిత్యకల్యాణ మండపంలో స్వామి వారి నిత్యకల్యాణం వైభవంగా జరిగింది. విశ్వక్సేనార్చన, పుణ్యాహావచనం, కంకణదారణ, జీలకరబెల్లం, మాంగల్యదారణ, తలంబ్రాలు, వేద ఆశీర్వచనంను వైదిక సిబ్బంది నిర్వహించారు.

## గ్రామాల అభివృద్ధిలో వార్డు సభ్యులు భాగస్వామ్యం కావాలి: ఎంపీడీవో జమలారెడ్డి

**బూర్గంపహాడ్,ప్రభాతవార్త:** గ్రామాల అభివృద్ధిలో వార్డు సభ్యులు భాగస్వామ్యం కావాలని ఎంపీడీవో జమలారెడ్డి అన్నారు. బూర్గం పహాడ్ మండల కేంద్రంలోని రైతు వేదిక లో సోమవారం అంజనాపురం, కృష్ణసాగర్, లక్ష్మీ పురం, మోతెపట్టినగర్, ముసలమడుగు, నకిరిపేట, పినపాక పట్టినగర్, టేకులచెరువు, ఉప్పుసాక, వేపులగడ్డ గ్రామ పంచాయితీల వార్డు సభ్యులకు రెండవ విడత శిక్షణ తరగతులు ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వార్డుల సభ్యులకు పంచాయితీ రాజ్ చట్టాల మీదపై అవగాహన కల్పించారు. వార్డు సభ్యుల విధులు బాధ్యతలను తెలిపారు. పంచాయితీ రాజ్ చట్టానికి సంబంధించిన విధి విధానాలు కలిగిన హ్యాండ్ బుక్ ను ఇచ్చారు. త్రాగునీరు సరఫరా, వీధి దీపాలా నిర్వహణ, మురికి కాలువల నిర్వహణ తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ప్రతి గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాల పరిస్థితిని సర్పంచులతో పాటు నిరంతరం పర్యవేక్షించి చిన్నారులు, బాలింతలకు



పోషకాహారం సక్రమంగా అందుతున్నదీ లేదో పరిశీలించాలని సూచించారు. అక్షరాస్యత పెంపు, విద్యాభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా గ్రామ పంచాయితీలకు అందుతున్న అభివృద్ధి నిధులను సక్రమంగా వినియోగించి త్రాగునీరు, పారిశుద్యం, రహదారులు, విద్యుత్, ఆరోగ్యం వంటి మోలిక సదుపాయాలకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. గ్రామాల్లో మంచినీటి ఎద్దడి తలెత్తకుండా పాలకవర్గం చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమం లో టీవోటీలు ఎస్ కృష్ణ చైతన్య, బి వెంకటేష్, కే శ్రీనివాసరావు, సిహెచ్ కిరణ్ కుమార్, గ్రామ పంచాయితీల కార్యదర్శులు, కంప్యూటర్ ఆపరేటర్స్, తదితరులు పాల్గొన్నారు.

## తహసీల్దారు కార్యాలయంలో ప్రజావాణి

**భద్రాచలం, టౌన్ ప్రభాతవార్త:** భద్రాచలంలోని తహసీల్దారు కార్యాలయంలో సోమవారం ప్రజావాణి తహసీల్దారు దనియాల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంకు మండలంలోని మండలంలోని ఐసీడీఎస్, ఎలక్ట్రికల్, గ్రామ పంచాయత్, ఐకేపీ శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ ప్రజావాణిలో గ్రామ పంచాయతీ, ఎలక్ట్రికల్ శాఖకు సంబందించిన అర్జీలు నాలుగు దరఖాస్తులు స్వీకరించి పరిష్కారం కోసం ఆయా శాఖలకు పంపారు.




## అక్రమ ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్లు పట్టివేత

**- అక్రమంగా ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు**

**- దుమ్ముగూడెం పోలీసులు హెచ్చరిక**

**దుమ్ముగూడెం . ప్రభాతవార్త :** దుమ్ముగూడెం మండల పరిధిలోని సీతారాంపురం గ్రామ సమీపంలో గోదావరి నది వద్ద నుండి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న నాలుగు ట్రాక్టర్లను దుమ్ముగూడెం సిఐ వెంకటప్పయ్య ఆధ్వర్యంలో సోమవారం పట్టుకున్నారు మారేడు బాక గ్రామానికి చెందిన నాలుగు ట్రాక్టర్లు ట్రక్కులపై అక్రమంగా గోదావరి నది వద్ద ఇసుకను తవ్వి తరలిస్తుండగా పట్టుకొని సీజ్ చేసినట్లు దుమ్ముగూడెం పోలీసులు తెలిపారు ఇసుకను అక్రమంగా గోదావరి నది వద్ద రవి అమ్ముకొనుటకు తరలిస్తున్నామని ట్రాక్టర్ డ్రైవర్లు తెలిపినట్లు పోలీసులు తెలిపారు నాలుగు ట్రాక్టర్లు నాలుగు ట్రక్కులను పంచనామా నిర్వహించి సీజ్ చేసి దుమ్ముగూడెం పోలీస్ స్టేషన్ కు తరలించి ట్రాక్టర్ యజమానులపై డ్రైవర్ల పై దుమ్ముగూడెం ఎస్సై గణేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

**- అక్రమంగా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు**

సిఐ ప్రభుత్వ అధికారుల అనుమతి లేకుండా ఎవరైనా అక్రమంగా ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని దుమ్ముగూడెం సిఐ టి వెంకటప్పయ్య హెచ్చరించారు.

## పాత పాల్వంచ ప్రజలకు మౌలిక వసతులు కల్పిస్తాం...

**- 46వ డివిజన్ కార్పొరేటర్ కొత్వాల విమలాదేవి**

**పాల్వంచ టౌన్, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త:**
పాత పాల్వంచ ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు రోడ్లు, డ్రైన్లు, పారిశుధ్యం, మంచి నీటి సరఫరా, స్ట్రీట్ లైటింగ్ వంటి వసతులు కల్పనకు కృషి చేస్తానని 46వ డివిజన్ కార్పొరేటర్ కొత్వాల విమలాదేవి అన్నారు. తన భర్త రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు తో కలిసి పాత పాల్వంచలోని రజక బజార్, ముదిరాజ్ బజార్ లలో విమలాదేవి విస్తృతంగా పర్యటించారు. శానిటేషన్, ఎలక్ట్రికల్, వాటర్ సప్లై, మిషన్ భగీరథ సిబ్బందితో పర్యటించి, ప్రజా సమస్యల పరిష్కారానికై సమాలోచనలు జరిపారు. ఈ సందర్భంగా విమలాదేవి మాట్లాడుతూ... తానెప్పుడూ ప్రజాసమస్యల పరిష్కారానికై ముందుంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కొత్వాల సత్యనారాయణ, వార్డ్ ఆఫీసర్ చందార్కార్, కాంగ్రెస్ నాయకులు



వాసుమల్ల సుందర్ రావు, సయ్యద్ యాకుబ్, నిమ్మల మల్లిఖార్జున్, షేక్ ఖాజామియా, షేక్ కరీం, నిమ్మల వెంకట్రావు, పెంకి శ్రీను, ధర్మరాజుల రమేష్, డీవీ, సయ్యద్ వజీర్, ధర్మరాజుల సాయిబాబు, ముదిగొండ శ్రీను, ప్రభాకర్, ముదిగొండ నాగేశ్వరరావు, కుసుమరాజుల సరవయ్య, కుసుమరాజుల కృష్ణ, బూసి శ్రీను, తిరుమలరావు, కిషోర్, యడ్ల ముత్యం, నిమ్మల గోపాలకృష్ణ, నిమ్మల పురుషోత్తమ్, సాంబశివరావు, ఉషా కిరణ్, నిమ్మల మోహన్, బొడ్డు రాములు, బొందిల బాలు, షేక్ యాకుబ్, బండారు తేజ, బొమ్మకంటి సంపత్, సాగర్, తదితరులు పాల్గొన్నారు.

## త్రివేణిలో సైన్స్ ఎక్స్ పో

**- విద్యార్థి టు విజ్ఞాన్, రూట్స్ టు రోబోట్**

**ఖమ్మం విద్యా విభాగం ఫిబ్రవరి 23, ప్రభాతవార్త:**



జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని త్రివేణి పాఠశాలలో సైన్స్ ఎగ్జిబిషన్ ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా ఎన్ సి ఎస్ సి కోఆర్డినేటర్ ఎనుముల వెంకటేశ్వర్లు ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులు అనేక రకాలైన ప్రాజెక్టు నమూనాలను తయారుచేసి ప్రదర్శనకు ఉంచారు. సహజ నీటి శుద్ధి పద్ధతులు, కృత్రిమ అవయవాల నిర్మాణం, కృత్రిమ డ్రోన్ నిర్మాణం, త్రీడీ హాలో గ్రామ్స్, స్మార్ట్ వీల్ చైర్, వ్యవసాయ వ్యర్థాల నుంచి బయో ఇంధన తయారీ, రోబోటిక్ ఇంజనీరింగ్ టెక్నిక్స్, ఆమ్లక్షారాల గుర్తింపు, ఆహార పదార్థాల కల్తీ నివారణ , రక్త గ్రూపుల నిర్ధారణ, షుగర్ పరీక్ష విధానం,శరీర అవయవాల పనితీరును తెలిపే మోడల్స్, ఇంకా అనేక



రకాలైన జీవనమూనాలను విద్యార్థులు ప్రదర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ.. సర్ సివి రామన్ భౌతిక శాస్త్రానికి చేసిన సేవకు గాను వారు పొందిన నోబెల్ బహుమతి ద్వారా ప్రపంచానికి భారతీయ శాస్త్రవేత్తల యొక్క గొప్పతనాన్ని చాటి చెప్పారని ఇప్పుడున్న ఆధునిక వైద్య శాస్త్రానికి సర్ సివి రామన్ కనిపెట్టిన రామన్ ఎఫెక్ట్ అనేటువంటిది ఎంతో ఉపయోగపడుతుందని రోగనిర్ధారణ పరీక్షలలో దీని పాత్ర గొప్పదని అన్నారు. పాఠశాల ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ విజ్ఞాన శాస్త్రం మానవుని యొక్క జీవనమని, మనిషి జీవితంలోని ప్రతి క్షణం ప్రతి విషయము, విజ్ఞాన శాస్త్రముతో ముడిపడి ఉన్నదని విద్యార్థులు ప్రతి విషయాన్ని ఎందుకు? ఏమిటి? ఎలా? అనే పరిశోధనాత్మక ధోరణిలో నేర్చుకోవాలని అన్నారు. అనంతరం సైన్స్ ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులకు సన్మాన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో కృష్ణవేణి త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు, పాఠశాల సి ఆర్ ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ ,పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న, ముస్తఫా, క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్, సందీప్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రతను ప్రజా ఉద్యమంగా మార్చడమే అరైవ్ అలైవ్ లక్ష్యం

**- రఘునాథపాలెం ఇన్స్పెక్టర్ ఉస్మాన్ షరీఫ్**

**ఖమ్మం అర్బన్, ఫిబ్రవరి 23(ప్రభాతవార్త):**
రోడ్డు భద్రతను ప్రజా ఉద్యమంగా మార్చడమే అరైవ్ అలైవ్-2026 ముఖ్య లక్ష్యమని రఘునాథపాలెం ఇన్స్పెక్టర్ ఉస్మాన్ షరీఫ్ తెలిపారు. సోమవారం రఘునాథపాలెం మండలం జింకల తండా వద్ద వాహనదారులకు రహదారి భద్రతపై రఘునాథపాలెం పోలీసుల ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ... ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నియమాలను తాము పాటించడంతో పాటు, ఇతరులను కూడా పాటించేలా ప్రేరేపించాలని



పిలుపునిచ్చారు. రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అనే అంశాలను పరికరంలోకి తీసుకొని హెల్మెట్ ధరించడం, సీట్‌బెల్ట్ వినియోగం, మద్యం సేవించి వాహనం నడపకూడదని అన్నారు. అలాగే తప్పుదారి డ్రైవింగ్ వల్ల జరిగే ప్రమాదాలపై అవగాహన కల్పించారు.

## శ్రీ చైతన్య పాఠశాలలో ఖిహ్యాపీ క్లబ్‌ఖి వేడుకలు

**పాల్వంచ టౌన్, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త:**



ఒడ్డుగూడెంలోని శ్రీ చైతన్య పాఠశాలలో ఖిహ్యాపీ క్లబ్‌ఖి కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ వేడుకల్లో విద్యార్థులు తమ ఆటపాటలు, నృత్యాలు మరియు ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన ఖిర్యాంప్ వాక్‌ఖితో



అలరించారు. ప్రధానోపాధ్యాయురాలు మిర్యాల రాణి మాట్లాడుతూ... ఇలాంటి కార్యక్రమాల వల్ల విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, సృజనాత్మకత పెరుగుతాయని, చదువుపై ఏకాగ్రత కలుగుతుందని తెలిపారు. ఏ.జీ.ఎం జయప్రకాష్, జోనల్ మాధవి మాట్లాడుతూ... పిల్లలు సంతోషంగా ఉన్నప్పుడే మెరుగైన ప్రతిభను కనబరుస్తారని, వారిలోని భయాన్ని పోగొట్టేందుకు ఇవి దోహదపడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రైమరీ ఇన్‌ఛార్జ్ మహమ్మద్ సిరాజ్ బేగం, పి.పి.టి ఇన్‌ఛార్జ్ బండారు శిరీష, ఉపాధ్యాయ బృందం పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## సైబర్ క్రైమ్ ప్రధాన నిందితుడు వికాస్ చౌదరి అరెస్టు...

**- రూ.549 కోట్లు క్రైమ్‌లో కీలక సూత్రధారి**

**సత్తుపల్లి ఫిబ్రవరి 23 ప్రభాతవార్త :**
సైబర్ క్రైమ్ నేరాలకు పాల్పడి రూ 549 కోట్ల రూపాయలు నిధులు వివిధ ఖాతాలకు మళ్లించి మోసాలకు పాల్పడ్డ దాంట్లో కీలక సూత్రధారైన ఉడతనేని వికాస్ చౌదరి నీ సత్తుపల్లి పోలీసులు సోమవారం అదుపులోకి తీసుకున్నారు. సైబర్ నేరాలకు పాల్పడుతున్న ముఠాసంఘటన ఆనాడు జిల్లా వ్యాప్తంగా సంచలనం కలిగించింది.సైబర్ క్రైమ్ లో రూ 549 కోట్ల రూపాయలు హైదరాబాద్ కేంద్రంగా మ్యాట్రిమోనీ, రివార్డ్ పాయింట్స్, పెట్టుబడి తదితర వాటి ద్వారా సైబర్ మోసాలకు పాల్పడుతున్న ముఠాను ఖమ్మం సిపి సునీల్ దత్తు గత జనవరి 11వ తేదీన పెనుబల్లి పోలీస్ స్టేషన్లో 24 మంది పై కేసు నమోదు అయినట్లు ఆరోజు 18 మందిని అరెస్టు చేసి రిమాండ్ పంపినట్లు వివరించారు. ఇందులో ప్రధాన నిందితుడైన వికాస్ చౌదరి తో పాటు మరో ముగ్గురు ఇప్పటివరకు పరార్ లోనే ఉన్నారు. సైబర్ క్రైమ్ లో కల్లూరు కు చెందిన పో ట్రు ప్రవీణ్, సత్తుపల్లి కి చెందిన పోట్రుమనోజ్ కళ్యాణ్, లను అరెస్టు చేసి ఆనాడు రిమాండ్కు పంపగా మూడో ప్రధాని నిందితుడుగా ఉన్న ఉడతనేని వికాస్ చౌదరి తప్పించుకొని పరార్ లో ఉన్నాడు. ఈ సైబర్ క్రైమ్ లో ఉడతనేనీ వికాస్ చౌదరి ఖాతాలో రూ 80 కోట్ల 41 లక్షలు, భార్య మేడ భానుప్రియ ఖాతాలో 45 కోట్ల 62 లక్షలు, ఆయన బామ్మర్ది మేడ సతీష్ ఖాతాలో 135 కోట్ల 48 లక్షలు, కరీంనగర్ కు చెందిన తాటికొండ రాజు ఖాతాలో 92.54 కోట్లు మొత్తం 435 కోట్లు 73 లక్షలు వీరి ఖాతాల్లోకి మార్చినట్లు పోలీసులు విచారణలో తేలింది. ఆనాటి నుండి ప్రధాన నిందితుడిగా ఉన్న వికాస్ చౌదరి పోలీసులు కి కంటపడకుండా ఇతర దేశాల్లో తలదాచుకున్నట్టు ప్రచారం జరుగుతుంది. ముందస్తుగా కోర్టులో బెయిల్ కోసం ప్రయత్నం చేసినప్పటికీ ఫలితంలభించకపోయేటప్పటికి వికాస్ చౌదరి సోమవారం పోలీసులకు లొంగిపోయినట్లు తెలిసింది. ఈ సైబర్ క్రైమ్ లో మొత్తం 24 మంది గాను ఇప్పటికే ఈయనతో 21 మంది అరెస్టు కాగా మరో ముగ్గురు ఇంకా అదుపులోకి తీసుకోవాల్సి ఉంది. ఈ కేసు విషయంలో పోలీసులు పూర్తిస్థాయిలో విచారణ చేపడుతున్నట్లు తెలిసింది.

## గ్రామ పంచాయతీలను ఆకస్మికంగా సందర్శించిన అడిషనల్ కలెక్టర్ విద్యాచందన

**జూలూరుపాడు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 23:**
మండలం పరిధిలోని జూలూరుపాడు, పాపకొల్లు, బోజ్యాతండా, కొత్తూరు, మాచినేనిపేట పలు గ్రామ పంచాయతీలను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అదనపు కలెక్టర్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి విద్యాచందన సోమవారం ఆకస్మికంగా సందర్శించారు. ఆయా గ్రామాల్లో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద జరుగుతున్న పనులను పరిశీలించారు. గ్రామ పంచాయతీల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నర్సరీల్లో మొక్కల పెంపకం కోసం చేపడుతున్న పనులను పరిశీలించి సిబ్బందికి తగు సూచనలు ఇచ్చారు. జూలూరుపాడు, మాచినేనిపేట గ్రామ పంచాయతీల పరిధిలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను పరిశీలించి కొలతల ప్రకారం పని జరగాలని, పనులకు సంబంధించిన మార్కింగ్ మస్టర్లను పరిశీలించారు. ఉపాధి కూలీలు పనిచేసేందుకు అవసరమైన పలుగు,పార, తట్ట వంటి పనిముట్లను ప్రతి ఉపాధి కూలీకి అందే విధంగా చూడాలని స్థానిక అధికారులను కోరారు. నిబంధనల ప్రకారం పని ప్రదేశాల్లో కూలీలకు నీడ కోసం టెంట్ ఏర్పాటు, తాగునీరు, అత్యవసర పరిస్థితిలో ప్రథమ చికిత్స కోసం అవసరమైన మందులను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. ఉపాధి హామీ పథకం ద్వారా జాబ్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికీ పని కల్పించడంతోపాటు సరైన సమయంలో వేతనాలు అందే విధంగా బాధ్యతగా వ్యవహరించాలని గ్రామ పంచాయతీల కార్యదర్శులు, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లను ఆదేశించారు. ఉపాధి పనులకు కూలీల హాజరు శాతం పెంచే విధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అజయ్, ఎంపీఓ తులసీరామ్, ఏపీఓ రామారావు, ఈసీ సైదులు, పాపకొల్లు సర్పంచ్ బాదావత్ రాంబాబు, గ్రామపంచాయతీ కార్యదర్శి ఖాదర్ మియా, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.



# అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం నిరంతరం కృషిచేస్తున్నా

- పేద ఇంటి ఆడబిడ్డలకు ప్రభుత్వ భరోసా అభినందనీయం
- ఆపదలో ఉన్నవారికి అండగా సీఎం రిలీఫ్ ఫండ్
- కార్పొరేషన్ ఫలితం అభివృద్ధిపై ప్రజలు ఇచ్చిన తీర్పుకు నిదర్శనం
- రూ.1.98కోట్ల విలువైన సంక్షేమ చెక్కులు అందించిన ఎమ్మెల్యే





**కొత్తగూడెం, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త:** నియోజకవర్గ ప్రజల సంక్షేమమే లక్ష్యంగా, పేద వర్గాల అభ్యున్నతే ధ్యేయంగా కొత్తగూడెం నియోజకవర్గ శాసనసభ సభ్యులు ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు సోమవారం భారీ ఎత్తున సంక్షేమ ఫలాలను పంపిణీ చేశారు. స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో కొత్తగూడెం టౌన్, చుంచుపల్లి, లక్ష్మీదేవిపల్లి, సుజాతనగర్ మండలాలకు చెందిన 168 మంది లబ్ధిదారులకు రూ. 1.68 కోట్ల విలువైన కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను ఆయన స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ.. పేద కుటుంబాల్లో ఆడబిడ్డల పెళ్లిళ్ల భారం కాకూడదనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ పథకాలను అమలు చేస్తోందని, వీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నియోజకవర్గ పరిధిలో ఒకే దఫాలో పెద్దమొత్తంలో 307 మందికి కల్యాణలక్ష్మి, షాదిముబారక్ చెక్కులు మంజూరుకావడం హర్షణీయమన్నారు. అనంతరం, అనారోగ్య సమస్యలతో ఇబ్బందులు పడుతూ చికిత్స పొందిన 72 మంది బాధితులకు రూ. 30.75 లక్షల విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను కూడా అందజేశారు. ప్రజాపక్షం వహించే నాయకుడిగా, నియోజకవర్గంలోని ప్రతి పేదవాడికి ప్రభుత్వ సాయం అందే వరకు నిరంతరం కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు. ప్రజా సమస్యల పరిష్కారమే తన తొలి ప్రాధాన్యతని, అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా పారదర్శకంగా పథకాలను అందజేస్తున్నామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, మేయర్ మూడ్ గణేష్, డిప్యూటీ మేయర్ లలితకుమారి, తహసీల్దార్లు పుల్లయ్య, కృష్ణప్రసాద్, నాగరాజు, కార్పొరేటర్లు, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

# ఐ.యల్.పి.ఏ మహిళ న్యాయవాదుల సదస్సు జయప్రదం చేయండి



**కొత్తగూడెం లీగల్, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త:** రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లో ఈనెల 28న జరిగే ఇండియన్ లీగల్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (ఐ.యల్.పి.ఏ) తెలంగాణ రాష్ట్ర మహిళా న్యాయవాదుల సదస్సు ను జయప్రదం చేయాలని ఇండియన్ లీగల్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు. అనంతరం రాష్ట్ర ఉపాధ్యక్షులు సాధనాల భానుప్రియ, మహమ్మద్ సాదిక్ పాషా, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి జనపరెడ్డి గోపి కృష్ణ ప్రసంగిస్తు మహిళా న్యాయవాదులకు వృత్తి నైపుణ్యం లో శిక్షణతో పాటు, న్యాయవాదుల సమస్యలు పరిష్కరం కోసం తీస్కునే చర్యలు గురించి చర్చించి నిర్మాణాత్మక నిర్ణయలు తీస్కోవడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి సితక్క ముఖ్య అతిథిగా హాజరు కానున్నారని, ఇండియన్ లీగల్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ జాతీయ అధ్యక్షురాలు సుజాత ఛౌడంటే తో పాటు జాతీయ, రాష్ట్ర స్థాయి లో ప్రముఖ మహిళా న్యాయవాదులు పాల్గొని ప్రసంగించనున్నారని తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ లీగల్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ భాధ్యులు ఆడపాల పార్వతి, మల్లెల ఉషా రాణి, కాకటి నీలివేణి, గుమ్మడి శాంత, లక్ష్మి సరిత, బేబి షామిలి, నకిరేకంటి ఉమా, న్యాయవాదులు రేపాక మనోరమా, కాటబోయిన స్వర్ణలత, నాగ శ్రావంతి, ఇందిరా ప్రియదర్శిని పాల్గొన్నారు.

## జిల్లా బార్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశం

- ఎగ్జిక్యూటివ్ కమిటీలో మహిళా న్యాయవాదులకు 30 శాతం రిజర్వేషన్



**కొత్తగూడెం లీగల్, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బార్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశంలో ఒక చారిత్రాత్మక మరియు ప్రగతిశీల నిర్ణయం ఏకగ్రీవంగా ఆమోదించబడింది. సుప్రీంకోర్టు గౌరవ న్యాయమూర్తులు జారీ చేసిన ఆదేశాలు ప్రకారం మహిళా న్యాయవాదులకు ఎగ్జిక్యూటివ్ కమిటీలో 30 శాతం రిజర్వేషన్ కల్పించాలని సమావేశంలో పాల్గొన్న న్యాయవాదులందరూ సమ్మతించారు. ఈ రిజర్వేషన్ కింద మహిళా న్యాయవాదులకు వైస్ ప్రెసిడెంట్ - 1 పోస్టు, ట్రెజరర్ - పోస్టు, క్రీడల సాంస్కృతిక కార్యదర్శి - 2 పోస్టు, మహిళా ప్రతినిధి (ఈ మహిళా ప్రతినిధి పదవికి మహిళా న్యాయవాదులు మాత్రమే ఓటు వేయాలని జనరల్ బాడీ ప్రత్యేకంగా తీర్మానించింది.) పదవులు కేటాయించబడ్డాయి. మొత్తం 4 పోస్టులు మహిళా న్యాయవాదులకు రిజర్వ్ చేయబడినవి. సుప్రీంకోర్టు ఆదేశాలను తెలంగాణ రాష్ట్రంలో మొట్టమొదటిసారిగా ఏకగ్రీవంగా ఆమోదించి అమలు దిశగా ముందడుగు వేసిన బార్ అసోసియేషన్గా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బార్ అసోసియేషన్ నిలిచి, తెలంగాణలోని అన్ని ప్రధాన బార్ అసోసియేషన్లకు ఆదర్శంగా మారింది. ఈ చారిత్రాత్మక నిర్ణయంపై మహిళా న్యాయవాదులు హర్షం వ్యక్తం చేశారు. రాబోయే మార్చి 26న జరగనున్న బార్ అసోసియేషన్ ఎన్నికల్లో ఈ రిజర్వేషన్ విధానం పూర్తిస్థాయిలో అమలులోకి రానుంది. ఈ నిర్ణయం న్యాయవృత్తిలో లింగ సమానత్వాన్ని బలోపేతం చేసే ఒక మహత్తరమైన ముందడుగుగా భావించబడుతోంది.

# మైనార్టీల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వం ధ్యేయం...

- రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంస్ మాజీ చైర్మన్ కొత్వాల



**పాల్వంచ టౌన్, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త:** క్రిస్టియన్, ముస్లిం మైనార్టీల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పాలనా సాగిస్తున్నదని రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. ఇటీవల కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో పాత పాల్వంచ 46వ డివిజన్ నుండి కాంగ్రెస్ అభ్యర్థిగా కొత్వాల విమలాదేవి ఎన్నికయ్యారు. ఆమె విజయాన్ని హర్షిస్తూ పాల్వంచ మండల పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో కొత్వాల తోపాటు ఆయన సతీమణి విమలాదేవి ని శాలువా, బొకేలతో సన్మానించారు. ఈ సందర్భంగా క్రిస్టియన్ సోదరులు ప్రార్థన చేశారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ... మైనారిటీలు ఎల్లప్పుడు కాంగ్రెస్ పార్టీకి అండగా ఉంటారన్నారు. క్రిస్టియన్ ల సమస్యల పరిష్కారానికై తన వంతు కృషి చేస్తానని కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ మండల పాస్టర్స్ ఫెలోషిప్ డైరెక్టర్ జాన్ విల్సన్, గౌరవ సలహాదారులు సామ్యులు దయానిధి, ఏసురత్నం, భాస్కరరావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు అనిల్ కుమార్, పాల్, సెక్రటరీ కొత్తపల్లి రవి, క్రిస్టియన్ నాయకులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.




# తొలి మ్యాచ్‌లో విజయకేతనం...

- కోలిండియా క్రికెట్ పోటీల్లో సింగరేణి జట్టు విజయం

**కొత్తగూడెం, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త:**



కోల్ ఇండియా ఇంటర్ కంపెనీ క్రికెట్ టోర్నమెంట్లో తొలి లీగ్ మ్యాచ్ డిన సింగరేణి జట్టు తన మొదటి మ్యాచ్‌ను విజయం తో ప్రారంభించింది. టాస్ గెల్చిన కోల్కత సిల్ టీమ్ మొదటగా బ్యాటింగ్ ఎంచుకుంది. అయితే ఎస్సీసీఎల్ సింగరేణి బౌలర్ల ధాటికి సీల్ బ్యాటర్ లు పెవిలియన్ కు క్యూ కట్టారు. దీంతో సీల్ జట్టు 18.5 ఓవర్లలో 60 పరుగులకే కుప్ప కూలింది. జట్టులో అనూప్ ఫిలిప్ ఒక్కడే పోరాడి 22 పరుగులు చేసాడు. ఎస్సీసీఎల్ బౌలర్లు తులసి రామ్ కేవలం 8 పరుగులు మాత్రమే ఇచ్చి 2 వికెట్లు, మరో బౌలర్ సాయి రాకేష్ 13 పరుగులకు 2 వికెట్లు పడగొట్టి సీల్ పతనాన్ని శాశించారు. అనంతరం 61 పరుగుల లక్ష్యం తో బ్యాటింగ్ ప్రారంభించిన ఎస్సీసీఎల్ తొలి వికెట్ గా ఓపెనర్ లక్ష్మణ్ ను త్వరగా కోల్పోయింది. మరో ఓపెనర్ శశికాంత్ (19)బాధ్యతగా బ్యాటింగ్ చేసి జట్టును విజయం వైపు నడిపాడు. వన్ డౌన్ బ్యాటర్ సంపత్ (16)నాటౌట్ గా నిలిచి మ్యాచ్ ను బౌండరీ తో ముగించాడు. చక్కటి బౌలింగ్ ప్రదర్శన చేసిన తులసిరామ్ ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ గా ఎంపికయ్యాడు. ఎస్సీసీఎల్ తన తదుపరి మ్యాచ్ 25వ తారీఖున ఎస్సీసీఎల్ రాంచి ఝార్ఖండ్ జట్టు తో ఆడనుంది.

# టీపీసీసీ లీగల్, హ్యూమన్ రైట్స్, ఆర్‌టీఐ విభాగం రాష్ట్ర కన్వీనర్‌గా మారపాక

**కొత్తగూడెం టౌన్, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త:** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) లీగల్, హ్యూమన్ రైట్స్ అండ్ ఆర్‌టీఐ విభాగం రాష్ట్ర కన్వీనర్ గా కొత్తగూడెం పట్టణానికి చెందిన ప్రముఖ న్యాయవాది మారపాక రమేష్ కుమార్ ను నియమిస్తూ రాష్ట్ర చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్ సోమవారం నియామకపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పొన్నం అశోక్ గౌడ్ మాట్లాడుతూ... న్యాయరంగంలో అనుభవం కలిగిన రమేష్ కుమార్ పార్టీ లీగల్ విభాగాన్ని మరింత బలోపేతం చేస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. మానవ హక్కుల పరిరక్షణ, బలహీన వర్గాలకు న్యాయ సహాయం అందించడం, ఆర్‌టీఐ హక్కులపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు సమర్థవంతంగా పనిచేయాలని సూచించారు. మారపాక రమేష్ కుమార్ మాట్లాడుతూ... తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు, పార్టీ బలోపేతం కొరకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి ప్రజలకు న్యాయం అందించే దిశగా నిబద్ధతతో పనిచేస్తానని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో హైకోర్టు న్యాయవాదులు, రాష్ట్ర టీపీసీసీ సెల్ కన్వీనర్ ఆకుల సత్యనారాయణ మూర్తి, రాజ్ కుమార్ పాల్గొన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టీపీసీసీ లీగల్ సెల్ జిల్లా చైర్మన్ వెల్లంకి వెంకటేశ్వరరావు, పడిసిరి శ్రీనివాస్, న్యాయవాదులు యెర్రా కామేష్, అంబటి రమేష్, ఎర్రపాటి కృష్ణ, సమంత్, వడ్లకొండ హరి తదితరులు అభినందనలు తెలిపారు.



# కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై సిపిఎం పోరుబాట

**- మధిరలో రహదారులు, డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తం..**

**- మోడల్ నియోజకవర్గం అంటే ఎక్కడి సమస్యలు అక్కడే ఉండటమా?**

**- సిపిఎం మధిర డివిజన్ కార్యదర్శి మడిపల్లి**



**బోనకల్, ప్రభాతవార్త :**

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరించే ప్రజా వ్యతిరేక విధానాలపై సిపిఎం నిరంతరం పోరాటాలు నిర్వహిస్తుందని సిపిఎం మధిర డివిజన్ కార్యదర్శి మడిపల్లి గోపాల్ రావు అన్నారు. మండల కేంద్రంలోని సిపిఎం కార్యాలయంలోమండల కమిటీ సమావేశం జొన్నలగడ్డ సునీత అధ్యక్షతన సోమవారం జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను ఎలా మోసం చేయాలనే ధ్యాస తప్ప ప్రజా సమస్యల పరిష్కారం కోసం పాటుపడుదాం అనేది లేదని విమర్శించారు. మున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మోసంతో విజయం సాధించారని అది తమ ఘనకార్యంగా కాంగ్రెస్ భావిస్తుందని విమర్శించారు. అధికారం పేరుతో ప్రజలను మోసం చేసి విజయం పొందారని ఎద్దేవా చేశారు. మధిర మున్సిపాలిటీ అభివృద్ధికి ఆమడ దూరంలో ఉంది అన్నారు. మధిర పట్టణంలో అన్ని ప్రధాన రహదారులు సైడ్ డ్రైనేజీ లేక ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారన్నారు. ప్రజలకు ఆశలు చూపించి గెలిచారని ఎద్దేవా చేశారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క తాను చేసిన అభివృద్ధి తమ పార్టీని గెలిపించిందని చెప్పుకోవడం ఓ పెద్ద వింత అన్నాడు. అభివృద్ధి తప్ప నాకు మరొకటి లేదని మల్లు భట్టి విక్రమార్క చెప్పుకోవడం వింతగా ఉందన్నారు. మధిర నియోజకవర్గంలో ప్రజలకు ఉపాధి చూపించే ఏ ఒక్క పరిశ్రమ నిర్మించలేదని ప్రజల ఆర్థిక శక్తి పెంచకుండా అభివృద్ధి ఎలా సాధ్యమవుతుందో మల్లు భట్టి విక్రమార్క సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. కేవలం రోడ్లు వేయటం వలనే అభివృద్ధి చెందినట్లు కాదన్నారు. అభివృద్ధిలో రోడ్లు అనేవి ఓ చిన్న భాగం అన్నారు. ప్రధానమైన ప్రజా సమస్యలను పరిష్కారం చేయకుండా తామేదో మున్సిపల్ ఎన్నికలలో విజయం సాధించామని గొప్పలు చెప్పుకోవడం అనైతిక మన్నరు విక్రమార్క డ్రైనేజీలు అద్వానంగా ఉన్నాయన్నారు. మధిరను మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దటం అంటే ఎక్కడ సమస్యలు అక్కడే ఉండటమా అని ఆయన ప్రశ్నించారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం పనిచేసేది సిపిఎం మాత్రమే అన్నారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దొండపాటి నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కిలారు సురేష్, నాయకులు బంధం శ్రీనివాసరావు, కొమ్మినేని నాగేశ్వరరావు, కూచిపూడి మురళీకృష్ణ, తెల్లాకుల శ్రీనివాసరావు, బంధం శ్రీనివాసరావు, పసుపులేటి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులపై సమీక్ష - ఇందిరా మహిళ డైరీ పరిశీలించిన డీఆర్డీఓ కొండపల్లి శ్రీరామ్

**ముదిగొండ ప్రభాతవార్త :**





ముదిగొండ మండలంలో డీఆర్డీఓ కొండపల్లి శ్రీరామ్ ఉపాధి హామీ పథకం అమలు తీరుపై సమీక్షా సమావేశం సోమవారం నిర్వహించారు. మండలంలో కొనసాగుతున్న ఉపాధి హామీ పనులు, కార్మికుల హాజరు, వేతనాల చెల్లింపులు, రికార్డు నిర్వహణ తదితర అంశాలను సమగ్రంగా పరిశీలించారు. పథకం అమలులో ఎలాంటి నిరక్ష ‍ ్యం లేకుండా పారదర్శకంగా వ్యవహరించాలని అధికారులకు సూచించారు. పనులు నాణ్యతతో పూర్తి చేయాలని, కార్మికులకు సమయానికి వేతనాలు అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం ముదిగొండలో ఏర్పాటుచేసిన ఇందిరా మహిళ డైరీని పరిశీలించారు. మహిళా సంఘాల లావాదేవీలు, పొదుపు వివరాలు, రికార్డు నిర్వహణపై సమాచారం సేకరించి పలు సూచనలు చేశారు. మహిళలు ఆర్థికంగా మరింత బలపడేలా ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ పీడీ శ్రీదేవి, ఎంపీడీఓ శ్రీదేవి, అడిషనల్ పీఓ రంగనాయకమ్మ, ఏపీఎం సత్యనారాయణ, ఈజీఎస్ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, ఐకేపీ సిబ్బంది పాల్గొన్నారు.

# ట్రాఫిక్ నిబంధనలను వాహనాలు నడపాలి

**- అరైవ్ అలైవ్ కార్యక్రమంలో ఎస్సై సవిత**

**మధిర ఫిబ్రవరి 23 ప్రభాతవార్త :**



ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతమైన పౌరులుగా వ్యవహరిస్తూ వాహనాల చట్టం నువ్వు అనుసరిస్తూ వాహనాలను నడపాలని మధిర పట్టణ ఎస్సై సవిత కోరారు. రోడ్డు ప్రమాదాల నివారణ చర్యల్లో భాగంగా సోమవారం వైరా ఏసిపి ఎస్ సారంగపాణి నేతృత్వంలో సబ్ డివిజన్ వ్యాప్తంగా నిర్వహిస్తున్న రెండవ విడత అరైవ్ ఆలైవ్ కార్యక్రమంలో భాగంగా ఆమె పట్టణంలోని ప్రధాన కూడళ్లలో రోడ్డు భద్రత వాహనాల చట్టం నిబంధనలు పై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రహదారిపై వాహనాలను నడిపేటప్పుడు ప్రతి ఒక్కరూ నిబంధనలను పాటించాలని సురక్షి తమైన రీతిలో వాహనాలను నడపడం ద్వారా తమతో పాటు ఇతరుల ప్రాణాలను కాపాడవచ్చునని తెలిపారు. అభద్రత తో నిరక్ష ్యంగా వాహనాలను నడిపి ప్రమాదాలకు కారణం కారాదని ఆమె కోరారు. అలాగే మోటార్ వాహనాల చట్టం నిబంధనల మేరకు లైసెన్సు కలిగిన వ్యక్తులకు మాత్రమే వాహనాలను ఇవ్వాలని అలాగే ప్రతి వాహనానికి సంబంధించి ఇన్సూరెన్స్ తో పాటు అన్ని ధ్రువీకరణ పత్రాలు కలిగి ఉండాలని ఆమె సూచించారు. నిబంధనలను అతిక్రమించి ప్రమాదాలకు కారణమయ్యే వారిపై చట్టపరిధిలో ప్రస్తుతం కఠినమైన కేసులు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రత్యేకించి యువత తప్పనిసరిగా లైసెన్సును కలిగి ఉండడంతో పాటు పరిమితమైన వేగంతో మోటార్ వాహనాలను నడపాలని ఆమె కోరారు. రాష్ట్రంలో జరుగుతున్న అనేక ప్రమాదాలకు ప్రత్యక్షంగా పరోక్షంగా నిరక్ష ్యపు పద్ధతిలో అతివేగంగా వాహనాల నడపడమే కారణమని అన్నారు. అనేక ప్రమాదాలలో విలువైన ప్రాణాలు కోల్పోయి, బాధిత కుటుంబాల్లో విషాదం అలుముకుంటోందని అన్నారు. రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా పోలీస్ శాఖ జిల్లాలో ప్రమాదాల నివారణపై దృష్టి సారించిందని, కాబట్టి వాణిజ్య, వర్తక వ్యాపారులు తమ వద్ద పనిచేస్తున్న వారికి కూడ తమవంతు భాద్యతగా రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సై వెంట హెడ్ కానిస్టేబుల్ ప్రకాష్ రెడ్డి పి సి లు దామోదర్ కొండ సుధాకర్, మంగీలాల్ సైదులు తదితరులున్నారు.




## పోలీస్ స్పోర్ట్స్‌మీట్‌లో సత్తా చాటిన జిల్లా పోలీసులు

**- మొత్తం 6 గోల్డ్, 6 రజతం, 7 కాంస్యం పతకాలు సొంతం**

**- క్రీడాకారులను అభినందించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు**

**కొత్తగూడెం క్రైమ్, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త:**



గత వారం రోజులుగా సైబరాబాద్ కమిషనరేట్ వేదికగా నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర 4వ పోలీస్ స్పోర్ట్స్ మీట్‌లో జిల్లా పోలీసు క్రీడాకారులు విశేష ప్రతిభ కనబరిచి మొత్తం 19 పతకాలు (06బంగారు, 06రజత, 07 కాంస్య) సాధించి జిల్లాను ముందు వరుసలో నిలిపారని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విజేతలకు పతకాలు అందజేసిన ఎస్పీ మాట్లాడుతూ... క్రీడలు మానసిక దృఢత్వాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. గెలుపోటములు సహజమని, విజేతలు జాతీయ స్థాయిలో మెరుగైన ప్రదర్శన ఇవ్వడానికి కృషి చేయాలని, ఓటమి చెందిన వారు నిరాశ చెందకుండా తమ లోపాలను సరిదిద్దుకొని ముందుకు సాగాలని సూచించారు. జిల్లాకు పతకాలు తీసుకువచ్చిన క్రీడాకారులందరిని ప్రత్యేకంగా అభినందించారు. టేబుల్ టెన్నిస్ ఓపెన్ సింగిల్స్ విభాగంలో భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ ఐపిఎస్ రజత పతకాన్ని సాధించారు. 45 సంవత్సరాల పైన బ్యాడ్మింటన్ డబుల్స్ విభాగంలో ఏఆర్ డిఎస్పీ సత్యనారాయణ రజత పతకాన్ని సాధించారు. స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ ఇ. శ్రీనివాస్ నాయక్ బాడ్మింటన్ డబుల్స్ విభాగంలో కాంస్య పతకాన్ని సాధించారు. పాల్వంచ సిఐ కే. సతీష్ టెన్నిస్ టీం విభాగంలో రజత పతకాన్ని సాధించారు. వెల్ఫేర్ ఆర్ఐ కృష్ణారావు టెన్నిస్ డబుల్స్ విభాగంలో రజత పతకాన్ని సాదించారు. కొత్తగూడెం 3టౌన్ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వర్తిసున్న బి. రత్నకుమారి నాలుగు పతకాలను సాధించినది. మహిళల బాక్సింగ్ విభాగంలో బంగారు పతకం, ట్రేడిషనల్ యోగా విభాగంలో బంగారు పతకం, జిమ్నాస్టిక్స్ విభాగంలో రజతం, కళాత్మక యోగా విభాగంలో ఒక కాంస్య పతకం సాధించారు. ఏఆర్ విభాగంలో పనిచేస్తున్న కానిస్టేబుల్ ప్రవీణ్ బ్యాడ్మింటన్ సింగిల్స్ లో బంగారు పతకం, మిక్సడ్ డబుల్స్ విభాగంలో రజత పతకాన్ని సాధించారు. జిల్లా ఏఆర్ విభాగంలో విధులు నిర్వర్తిసున్న మహిళా పోలీసు కానిస్టేబుల్ డి. సుష్మ 100 మీటర్లు, 200 మీటర్లు పరుగు పందెం విభాగాలలో బంగారు పతకాలు సాధించారు. చంద్రుగొండ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వర్తిస్తున్న బి. రజని ఖోఖో, రిథమిక్ యోగా విభాగాలలో 02 కాంస్య పతకాలు సాధించారు. ఏఆర్ విభాగంలో పనిచేస్తున్న కానిస్టేబుల్ వి. వంశీ 100 మీటర్లు, 200 మీటర్ల పరుగు పందెం విభాగాలలో 02 కాంస్య పతకాలను సాధించారు. అశ్వాపురం పోలీస్ స్టేషన్లో విధులు నిర్వర్తిస్తున్న మహిళా కానిస్టేబుల్ నాగస్వరూప బ్యాడ్మింటన్ మిక్సడ్ డబుల్స్ విభాగంలో బంగారు పతకం, విమెన్ డబుల్స్ విభాగంలో కాంస్య పతకం సాధించారు.





# పది పరీక్షలకు సర్వం సిద్ధం...

- పరీక్షా కేంద్రాల్లో పకడ్బందీగా నిర్వహించాలి...
- మార్చి 14 నుండి ఏప్రిల్ 16 వరకు పరీక్షలు...
- మొత్తం 73 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు...
- జిల్లా వ్యాప్తంగా పరీక్షలు రాయనున్న 13135 మంది విద్యార్థులు...
- పరీక్షా కేంద్రాల పరిసరాల్లో సెక్షన్ 163 అమలు...
- విధుల్లో నిరక్ష్యం వహించిన అధికారులపై కఠిన చర్యలు
- పరీక్షల సిబ్బంది శిక్షణలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

**కొత్తగూడెం, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త:**

మార్చి 14 నుండి ఏప్రిల్ 16 వరకు నిర్వహించనున్న పదో తరగతి పబ్లిక్ పరీక్షలను పకడ్బందీగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడీఓసీ కార్యాలయంలో పబ్లిక్ పరీక్షల నిర్వహణకు నియమించిన చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్మెంటల్ అధికారులు, కస్టోడియన్లు, జాయింట్ కస్టోడియన్లు, సిసెంటర్ కస్టోడియన్లు, మండల విద్యాశాఖాధికారులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. జిల్లా వ్యాప్తంగా మొత్తం 73 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ పరీక్షలకు 12,731 మంది రెగ్యులర్ విద్యార్థులు, 404 మంది ప్రైవేట్ అభ్యర్థులు హాజరుకానున్నారని పేర్కొన్నారు. పరీక్షలు ప్రతిరోజూ ఉదయం 9.30 గంటల నుండి మధ్యాహ్నం 12.30 గంటల వరకు నిర్వహించబడతాయని వెల్లడించారు. విద్యార్థుల భవిష్యత్తుతో ముడిపడిన అత్యంత కీలక అంశం కావడంతో పరీక్షల నిర్వహణలో అధికారులు అత్యంత అప్రమత్తంగా వ్యవహరించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ముఖ్యంగా చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్మెంటల్ అధికారులు, కస్టోడియన్లు, జాయింట్ కస్టోడియన్లు మరియు సెంటర్ సూపరింటెండెంట్లు తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించాలని ఆదేశించారు. మండల విద్యాశాఖాధికారులు, రెవెన్యూ డివిజనల్ అధికారులు తమ పరిధిలోని పరీక్షా కేంద్రాలను క్రమం తప్పకుండా పర్యవేక్షించి నివేదికలు సమర్పించాలని సూచించారు. గతంలో చోటుచేసుకున్న సంఘటనలు



పునరావృతం కాకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని, విధుల్లో నిరక్ష్యం వహించిన అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రశ్నపత్రాల భద్రత, రవాణా, భద్రపరిచే విధానం, సమయపాలన వంటి అంశాల్లో ఎటువంటి లోపం ఉండకూడదని స్పష్టం చేశారు. పరీక్షల నిర్వహణలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని సూచించారు. పరీక్షా కేంద్రాల పరిసరాల్లో సెక్షన్ 163 బి ని అమలు చేయడంతో పాటు, పోలీస్ శాఖ ద్వారా పర్యవేక్షణను బలోపేతం చేయాలని అన్నారు . కాపీచేసే చర్యలను పూర్తిగా అరికట్టేందుకు ప్రత్యేక ఫ్లయింగ్ స్క్వాడ్లు, సిట్టింగ్ స్క్వాడ్లు పరిశీలక బృందాలను నియమించాలని ఆదేశించారు. విద్యార్థులు ఒత్తిడి లేకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయడానికి అనుకూల పరిస్థితులు కల్పించాలని తెలిపారు. పరీక్షా కేంద్రాలలో తాగునీరు, నిరంతర విద్యుత్ సరఫరా, ఫ్యాన్లు, సరిపడ ఫర్నిచర్, పరిశుభ్రమైన మరుగుదొడ్లు వంటి మౌలిక వసతులు సమృద్ధిగా ఉండేలా చూడాలని సూచించారు. ప్రత్యేక అవసరాలు ఉన్న విద్యార్థులకు రైటర్ సౌకర్యం, ర్యాంపులు తదితర అవసరమైన సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు. అన్ని పరీక్షా విధుల్లో పాల్గొనే అధికారులు, సిబ్బంది విధిగా తమ ఐడీ కార్డులను ధరించాలని కలెక్టర్ స్పష్టంగా ఆదేశించారు. ఐడీ కార్డు లేకుండా ఎవరినీ పరీక్షా కేంద్రాల లోపలికి అనుమతించరాదని ఆదేశించారు. చీఫ్ సూపరింటెండెంట్లు ప్రభుత్వ నియమావళిని ఖచ్చితంగా పాటిస్తూ పరీక్షల నిర్వహణలో పారదర్శకత, నిష్పాక్షికత పాటించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. పరీక్షా కేంద్రాలలో మొబైల్ ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు నిషేధించబడినవని, నియమావళిని ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి నాగలక్ష్మి, అసిస్టెంట్ డైరెక్టర్ శంభు ప్రసాద్, పరీక్షల సహాయ కమిషనర్ మాధవరావు, మండల విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సెక్యూరిటీ సిబ్బందికి శిక్షణా తరగతులు ప్రారంభం

**కొత్తగూడెం, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త:**

సంస్థలో పనిచేస్తున్న 37 మంది సెక్యూరిటీ సిబ్బందికి వారం రోజులపాటు జరుగు 39వ బ్యాచ్ ఫస్ట్ ఎయిడ్ ఫైర్ ఫైటింగ్ శిక్షణా తరగతులను ఏరియా సెక్యూరిటీ అధికారి/ ట్రైనింగ్ అధికారి యం. డి జాకీర్ హుస్సేన్ కొత్తగూడెం కార్పొరేట్ లో ఉన్న యస్ పి.సి. ట్రైనింగ్ సెంటర్లో ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... ప్రతి యూనిఫాం సిబ్బందికి ఫస్ట్ ఎయిడ్, ఫైర్ ఫైటింగ్పై పూర్తి స్థాయి అవగాహన అవసరమని, అందులో భాగంగా యస్ పి.సి. విభాగములో ప్రతి సెక్యూరిటీ సిబ్బందికి ఫస్ట్ ఎయిడ్ మరియు ఫైర్ ఫైటింగ్పై శిక్షణనివ్వడం జరుగుతుందని, తద్వారా సెక్యూరిటీ సిబ్బంది పనితీరు గణనీయంగా మెరుగు పడిందని, వారం రోజుల శిక్షణా కాలంలో ఫస్ట్ ఎయిడ్ మరియు ఫైర్ ఫైటింగ్లోని అన్ని అంశాలపై బోధించడం జరుగుతుందని, అందుకోసం మెయిన్ హాస్పిటల్, మైన్స్ రెస్క్యూ స్టేషన్, మరియు భద్రాద్రి కొత్తగూడెం ఫైర్ స్టేషన్ నుండి ఫ్యాకల్టీని తీసుకోవడం



జరుగుతుందని, మనకు ఫస్ట్ ఎయిడ్ పై అవగాహన ఉంటే మన తోటి వారు ఆపదలో ఉన్నప్పుడు డాక్టర్ వద్దకు తీసుకు వెళ్ళే లోపు వారి ప్రాణాలను కాపాడవచ్చునని, మరియు మనం పని చేయు ప్రదేశాలలో అగ్ని ప్రమాదం సంభవించినపుడు వాటిని నివారించి సింగరేణి ఆస్తులను పరిరక్షించాలని, మెరుగైన వృత్తి నైపుణ్యంతో, క్రమశిక్షణతో, నీతినిజాయితీతో, అంకితభావంతో విధులు నిర్వహిస్తూ సమాజాభివృద్ధికై సెక్యూరిటీ సిబ్బంది అందరూ పాటుపడాలని తెలిపారు. డి. నారాయణ రెడ్డి, ట్రైనింగ్ ఇన్స్పెక్టర్ వందనసమర్పణ గావించారు.




**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

## ఉద్యోగులు ఖాళీ చేసిన క్వార్టర్స్‌ను పరిరక్షించాలి...

- జి.ఎం ను కలిసిన ఐఎన్టియూసి వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్

**రుద్రంపూర్, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త:**



సింగరేణి కొత్తగూడెం ఏరియాలో రిటైర్డ్ ఉద్యోగులు ఖాళీ చేసిన క్వార్టర్స్ లలో రేకులు పలగొట్టి , డోర్స్ తీ ని వే య ం డ ం జరుగుతుందని, డోర్స్, రేకులు తీయడం వల్ల పక్కన నివసిస్తున్న ఉద్యోగుల కుటుంబ సభ్యులకు ఇబ్బందికరంగా ఉందని కొత్తగూడెం ఏరియా ఐఎన్టియూసి వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ అన్నారు. జీఎం ఆఫీస్ నందు కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. శాలేం రాజును కలిశారు. ముఖ్యంగా చెత్త చెదారం పేరుకుపోయి జంతువులు, పాములు, నివాసం ఏర్పరచుకుంటున్నాయని, వాటిని కూలగొట్టకుండా ఉంటే ఉద్యోగులు దాంట్లో ఉండడానికి ఆస్కారం ఉంటుందని ఈ క్వార్టర్స్ లో సింగరేణి ఉద్యోగి లేదా మాజీ ఉద్యోగి లేదా సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగి ఉండటం జరుగుతుందన్నారు. వారందరూ సింగరేణి కొరకు సర్వీస్ చేసిన లేదా సర్వీస్ చేస్తున్న ఉద్యోగులే కాబట్టి వారి కోసం ఉద్యోగి ఖాళీ చేసిన క్వార్టర్స్ రేకులు డోర్లు తీయకుండా డోర్ లాక్ చేయవలసిందిగా, క్వార్టర్స్ లలో ఉన్న సమస్యలను వారికి వివరించడం జరిగింది. సింగరేణి కొత్తగూడెం ఏరియాలో అండర్ గ్రౌండ్ నందు పనిచేయుచున్న సీనియర్ జనరల్ అసిస్టెంట్లను సర్ఫేస్ లో త్వరగా ఇచ్చే విధంగా చూడాలని, ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న సర్ఫేస్ జనరల్ అసిస్టెంట్ పోస్టులను ముందుగా ఫుల్ ఫిల్ చేసి కనీసం150 మంది వరకు ఇచ్చే విధంగా చూడాలని, అలాగే వీకే కోల్ మైన్స్ నందు పని చేస్తున్న ఉద్యోగులను వివిధ ఉపరితల గనులకు / డిపార్ట్మెంట్ లకు డిప్రెషన్ పై వెళ్లిన వారిని వీకే కోల్ మైన్స్ నందు బొగ్గు ఉత్పత్తి చేయనున్నందున పేరెంట్ మైన్ వీకే కోల్ మైన్స్ కు మరల తీసుకురావాల్సిందిగా కోరడమైనది మరియు కొత్తగూడెం ఏరియాలోని వివిధ కార్మిక సంబంధ సమస్యల గురించి జీఎం గారితో చర్చించడం అయినది, జీఎం సానుకూలంగా స్పందించి పై అధికారులతో సంప్రదించి త్వరగా ఇచ్చే విధంగా చూస్తానని తెలియజేశారు.

# ముఖ్యమంత్రి రేవంత్‌తో మంత్రి తుమ్మల భేటీ

- ఖమ్మంలో టీటీడీ దేవస్థానానికి స్థలం కేటాయించాలని విజ్ఞప్తి
- ధ్వంసలాపురం రెవెన్యూ పరిధిలో స్థలం కేటాయింపుకు క్యాబినెట్ ఆమోదం
- ఖమ్మంలో టీటీడీ దేవస్థానానికి 20 ఎకరాలు కేటాయింపు
- సీఎం రేవంత్‌తో మంత్రి తుమ్మల భేటీ ఫలితం
- సీఎం రేవంత్ రెడ్డి, రెవిన్యూ మంత్రి పొంగులేటికి ధన్యవాదాలు తెలిపిన మంత్రి తుమ్మల

**ప్రభాతవార్త ప్రతినిధి,ఖమ్మం:**

ఖమ్మం జిల్లాకు ఆధ్యాత్మికంగా, సాంస్కృతికంగా ఒక మైలురాయిగా నిలిచే నిర్ణయం రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంది. ఖమ్మంలో తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) దేవాలయ నిర్మాణం కోసం ధ్వంసలాపురం రెవెన్యూ పరిధిలో 20 ఎకరాల భూమిని కేటాయిస్తూ రాష్ట్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. ఈ నిర్ణయం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో తీసుకోబడింది. ఈ మేరకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ప్రత్యేకంగా కలిసి విజ్ఞప్తి చేశారు. ఖమ్మం జిల్లాలో భక్తుల సంఖ్య రోజురోజుకు పెరుగుతోందని, తిరుమల దర్శనానికి వెళ్లలేని భక్తులకు స్థానికంగా టీటీడీ దేవాలయం ఏర్పడితే ఆధ్యాత్మిక అవసరాలు నెరవేరుతాయని ఆయన వివరించారు. దీనికి సానుకూలంగా స్పందించిన సీఎం రేవంత్ రెడ్డి, వెంటనే రెవెన్యూ శాఖకు ఆదేశాలు జారీ చేశారు. ముఖ్యమంత్రి ఆదేశాలు తడవుగా రెవిన్యూ శాఖ సమన్వయంతో భూమి కేటాయింపునకు కాంగ్రెస్ సర్కారు చర్యలు చేపట్టింది.

### - ఖమ్మానికి ఆధ్యాత్మిక కేంద్రమవుతుందా?

ధ్వంసలాపురం పరిధిలో కేటాయించిన 20 ఎకరాల్లో టీటీడీ ఆధ్వర్యంలో ఆలయ నిర్మాణంతో పాటు యాత్రికుల కోసం వసతి గృహాలు, కళ్యాణ మండపం, పార్కింగ్ సౌకర్యాలు, ధార్మిక కార్యకలాపాల కేంద్రాలు ఏర్పాటు చేసే అవకాశం ఉంది. ఇది ఖమ్మం నగర అభివృద్ధికి దోహదపడటమే కాకుండా, భక్తులకు మరింత సౌలభ్యం కల్పించనుంది.

### - మంత్రి తుమ్మల ధన్యవాదాలు...

భూమి కేటాయింపుకు ఆమోదం తెలిపిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కృతజ్ఞతలు తెలిపారు. ఖమ్మం జిల్లాపై సీఎం ప్రత్యేక దృష్టి పెట్టి అభివృద్ధి కార్యక్రమాలకు మద్దతు ఇస్తున్నారని ఆయన పేర్కొన్నారు."ఖమ్మం ప్రజల దీర్ఘకాలిక కోరిక నెరవేరింది. త్వరలోనే టీటీడీ అధికారులతో సమావేశమై నిర్మాణ ప్రక్రియ వేగవంతం చేస్తాం" అని మంత్రి తుమ్మల వెల్లడించారు.

### - అభివృద్ధి-ఆధ్యాత్మికతకు నాంది....

ఈ నిర్ణయం ద్వారా ఖమ్మం జిల్లాలో ఆధ్యాత్మిక పర్యాటకానికి కొత్త ఊపిరి లభించనుంది. స్థానికంగా ఉపాధి అవకాశాలు పెరగడంతో పాటు, వ్యాపార వర్గాలకు కూడా లాభాలు చేకూరే అవకాశముంది. క్యాబినెట్ ఆమోదంతో భూమి కేటాయింపు అధికారికంగా అమలులోకి రావడంతో, టీటీడీ దేవాలయ నిర్మాణానికి త్వరలోనే శంకుస్థాపన జరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఖమ్మం జిల్లాను ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దే దిశగా రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం ప్రజల్లో హర్షాతిరేకం రేపుతోంది.

# మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం సభలు, ప్రదర్శనలు, జరపండి

**- పిఓడబ్ల్యు రాష్ట్ర కార్యదర్శి శిరోమణి పిలుపు**

**ఖమ్మం అర్బన్, ఫిబ్రవరి 23(ప్రభాతవార్త):**

మహిళల ఉపాధిని దెబ్బతీస్తున్న వి బి జి రాంజీ పథకాన్ని వ్యతిరేకింగా మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవంసభలు, ప్రదర్శనలు, జరపాలని పి ఓ డబ్ల్యు రాష్ట్ర కార్యదర్శి శిరోమణి పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక రామ నరసయ్యవిజ్ఞాన కేంద్రంలో జిల్లా అధ్యక్షురాలు జి లలిత అధ్యక్షతన ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పి ఓ డబ్ల్యు రాష్ట్ర కార్యదర్శి సిహెచ్ శిరోమణి మాట్లాడుతూ...మార్చ్ ఒకటి నుండి ఎనిమిది వరకు గ్రామాలలో జనరల్ బాడీ నిర్వహించి 8వ తేదీన ఖమ్మంలో సదస్సు జరపాలిని వారు కోరినారుకేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళల ఉపాధి దెబ్బతీస్తున్న వికసిత్ భారత్ జి రామ్ జి పేరుతో కొత్త పథకాన్ని తీసుకువచ్చింది. ఈ చట్టం కార్పొరేటర్లకు అనుకూలంగా ఉన్నది వారు ఆరోపించారు. గ్రామీణ మహిళా కర్షకులకు పేదలకు వారి శ్రమను పెట్టుబడిదారులకు ఉపయోగపడే విధంగా ఉన్నాయి అని ఆమె అన్నారు, గ్రామీణ మహిళలకు ఉన్న హక్కును తొలగించి పెట్టుబడిదారుల దయాదాక్షణ్యాల మీద ఆధారపడే విధంగా ఈ కొత్త పథకం ఉన్నదని



విమర్శించారు. మహిళలు ఉపాధిగా భావించే ఈ చట్టం వలన వారికి పని లేకుండా చేస్తున్నది ఇప్పటికైనా ప్రభుత్వాలు ఆలోచించి ఉపాధి హామీ చట్టాన్ని యధావిధిగా ఉంచాలని కొత్తగా వచ్చిన విబి జి రాంజీ పథకాన్ని రద్దు చేయాలని ఆమె డిమాండ్ చేశారు. లేని పక్షంలో మహిళలు పెద్ద ఎత్తున ఆందోళన చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పీఓడబ్ల్యూ జిల్లా కార్యదర్శి ఆవుల మంగతాయి, పిఓడబ్ల్యు జిల్లా సహాయ కార్యదర్శి ప్రతాపనేని శోభ, పి ఓ డబ్ల్యు జిల్లా ఉపాధ్యక్షురాలు తుడుం ఝాన్సీ, జిల్లా నాయకులు సరోజినీ, లలిత, స్వాతి, ప్రమీల, సత్యవతి, పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి పోలీస్ క్రీడల్లో ప్రతిభ చూపిన క్రీడాకారులను అభినందించిన పోలీస్ కమిషనర్

**ఖమ్మం క్రైమ్ ప్రభాతవార్త:**

రాష్ట్రస్థాయి పోలీస్ క్రీడల్లో పతకాలను సాధించిన ఖమ్మం కమిషనరేట్ పోలీస్ క్రీడాకారులకు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అభినందించారు. ముందుగా పతాకాలను సాధించిన పోలీస్ క్రీడాకారులు పోలీస్ కమిషనర్ కార్యాలయం ఒక్కొక్కరిని ప్రత్యేకంగా కలిసి అభినందనలు తెలిపారు. ఖమ్మం కమిషనరేట్ పోలీస్ క్రీడాకారులు రాష్ట్రాస్థాయిలో క్రీడల్లో అద్బుత ప్రదర్శనతో 15 బంగారు పతకాలు, 8 రజిత పతకాలు, 16 కాంస్య పతకం మొత్తం 39 పతకాలను కైవసం చేసుకోవడం అభినందనీయమని పోలీస్ కమిషనర్ అన్నారు. ఇదేస్ఫూర్తితో భవిష్యత్‌లో జాతీయ స్థాయి పోలీస్ క్రీడల్లో ప్రతిభను కనబరిచి జిల్లా పోలీస్ శాఖకు మంచి పేరు తేవాలని ఆకాంక్షి ంచారు. పతకాలను సాధించేందుకుగా ముమ్మరంగా సాధన చేయాలని, క్రీడల్లో రాణించే వారికి మరింత ప్రోత్సాహం లభిస్తుందని పోలీస్ కమిషనర్



అన్నారు. కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ (ఏఆర్) కుమారస్వామి, అడిషనల్ డీసీపీ విజయబాబు, ఏ ఆర్ ఏసీపీ సుశీల్ సింగ్, నర్సయ్య, ఆర్ఐలు సురేష్, సాంబశివరావు, క్లూస్ టీం ఇన్స్పెక్టర్ నరేష్ పాల్గొన్నారు.

# ఖమ్మం కొత్త బస్ స్థాండుకు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ పేరు పెట్టాలి

**ఖమ్మం టౌన్, ప్రభాతవార్త:**

ఖమ్మం పట్టణంలోని నూతన బస్ స్థాండుకు భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పేరు పెట్టాలని ఎస్సీ ఎస్టీ బీసీ డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ సేవా సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఏప్రిల్ 14 న అంబేద్కర్ జయంతి సందర్భంగా ప్రభుత్వం అధికార ప్రకటన చేసి డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ బస్ స్థాండు గా నామకరణ చేయాలని విజ్ఞప్తి చేశారు. సోమవారం ఫిర్యాదుల దినం సందర్భంగా జిల్లా కలెక్టర్ ను కలిసి వినతి పత్రం అందజేయగా ప్రభుత్వం తో చర్చించి డిమాండ్ నెరవేర్చే దిశగా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఖమ్మం జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రులు కూడా పార్టీలకు అతీతంగా ముందుకు వచ్చి అంబేద్కర్ పేరు ప్రకటించాలని స్పష్టం చేశారు. ప్రపంచ దేశాల్లో జై భీమ్ నినాదాలతో అంబేద్కర్ విగ్రహాలకు నివాళులు అర్పిస్తుంటే ఖమ్మంలో మాత్రం నిరక్ష ్యల్లి ఎందుకని ప్రశ్నించారు



. గుర్తు తెలియని వ్యక్తుల పేర్లతో విగ్రహాలు ఏర్పాటు చేస్తూ కాలయాపన చేయడం మానుకుని రాజ్యాంగ శిల్పికి తగిన గౌరవం ఇవ్వాలని హెచ్చరించారు. జయంతి లోపే నామకరణపై స్పష్టమైన ప్రకటన చేయకపోతే ప్రజా ఉద్యమాలు తప్పవని ప్రకటించారు.





# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

**- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**ఖమ్మం ఫిబ్రవరి 23, ప్రభాత వార్త :**



ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి జిల్లా అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి ప్రజల అర్జీలను స్వీకరించారు. వేంసూరు మండలం మర్లపాడు గ్రామానికి చెందిన భీమిరెడ్డి పుల్లారెడ్డి భరణిపాడు నుంచి పర్వతాపురం ఆర్ అండ్ బీ రోడ్డు గుంతలతో అధ్వాన్నంగా ఉందని, భరణిపాడు కాలువ మీద ఉన్న వంతెన శిథిలావస్థలో ఉందని, వీటికి అవసరమైన మరమ్మత్తు పనులు వెంటనే చేపట్టాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఈఈ ఆర్ అండ్ బీ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఖమ్మం నగరం ఖానాపురం హవేలికి చెందిన ఎన్. నటరాజ్ తాను దివ్యాంగుడినని తనకు సొంత ఇల్లు లేనందున ఇందిరమ్మ ఇంటిని మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఈఈ హౌసింగ్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. నేలకొండపల్లి మండలం అప్పల నర్సింహపురం గ్రామస్తులు తమ గ్రామంలో సెల్ఫోన్ సిగ్నల్ లేకపోవడం వల్ల చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, గ్రామ ప్రజల ఇబ్బందుల దృష్ట్యా జియో టవర్ నిర్మించుటకు అనుమతించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, కలెక్టరేట్ డి విభాగం పర్యవేక్షకులకు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. వైరా మున్సిపాలిటీ 14వ వార్డుకు చెందిన ఎస్సీ కాలనీ వాసులు నిరుపయోగంగా ఉన్న ఎన్.ఎస్.పి. కెనాల్ స్థలంలో ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి అనుమతి ఇవ్వాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, వైరా మున్సిపల్ కమీషనర్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ దీక్షా రైనా, జిల్లా అధికారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్ లు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రాణాలు పోతున్నా స్పందించని ప్రభుత్వం

**- పెన్షనర్ బకాయిలను తక్షణం చెల్లించాలి**

**- ఎస్జిపిఏటి రాష్ట్ర అధ్యక్షులు రాజేంద్రబాబు**

**- రిలే నిరాహార దీక్షలు ప్రారంభం**

**ఖమ్మం టౌన్, ప్రభాతవార్త:**

పెన్షనర్ల బకాయిలు చెల్లించక పోవడం, ఆరోగ్యపరమైన సమస్యల పరిష్కారానికి హెల్త్ కార్డులను జారీ చేయకపోవడం తదితర కారణాలతో రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్లు ప్రాణాలు కోల్పోతున్నా ఈ ప్రభుత్వం స్పందించకపోవడం శోచనీయమని రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం (ఎస్సీపిఏటి) అధ్యక్షులు అర్వింణి రాజేంద్రబాబు అన్నారు. పెన్షన్ బకాయిలు రాక ఒక ఖమ్మం జిల్లాలోనే ఏడుగురు ప్రాణాలు కోల్పోయారని అయినా ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం ఆధ్వర్యంలో పెన్షనర్ల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సోమవారం కలెక్టరేట్ ఎదుట రిలే నిరాహార దీక్షలను ఆయన ప్రారంభించారు. తొలి రోజు దీక్షల్లో 21 మంది పెన్షనర్లు దీక్షలో కూర్చోనగా పెద్ద సంఖ్యలో పెన్షనర్లు, వివిధ సంఘాల ప్రతినిధులు హాజరై సంఘీభావం తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం జిల్లా అధ్యక్షులు పరిశ పుల్లయ్య అధ్యక్షతన జరిగిన సభలో రాజేంద్రబాబు మాట్లాడుతూ 2024 మార్చి మాసం నుండి ఉద్యోగ విరమణ చేసిన వారికి బకాయిలు చెల్లించ లేదని ఇందులో కొందరికి పెన్షన్ సైతం రావడం లేదన్నారు. ఉద్యోగ విరమణ తర్వాత ఆర్థిక ఇబ్బందులతో పెన్షనర్లు మనో వేదనకు గురవుతున్నారని ఆయన తెలిపారు. పలుమార్లు వివిధ రూపాలలో రాష్ట్ర ప్రభుత్వానికి విన్నవించినా ఫలితం లేకపోయిందన్నారు. ఈ నెల 28న ప్రవేశపెట్టే రాష్ట్ర బడ్జెట్లో పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి రూ.20వేల కోట్లు కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. స్వాతంత్ర్యానికి ముందే పెన్షన్ విధానం ప్రారంభమైందని దేశ చరిత్రలో పెన్షన్ బకాయిలు చెల్లించకుండా ఇంత కాలం ఏ ప్రభుత్వం లేదని రాజేంద్రబాబు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన వ్యాలిడేషన్ చట్టం పెన్షనర్ల ఉనికిని



ప్రమాదంలోకి నెడుతుందన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ అధికారంలోకి రాగానే పెన్షనర్లకు నగదు రహిత వైద్యం అందిస్తామని హామీ ఇచ్చిందని కానీ ఇంత వరకు ఆ దిశగా చర్యలు చేపట్టలేదని దీనితో సరైన వైద్య సాయం పొందలేక పెన్షనర్లు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన తెలిపారు. మెడికల్ అలవెన్స్ పెంపుదల చేయాలని అనేక దశాబ్దాల పాటు పోరాడి సాధించుకున్న పెన్షనర్ హక్కులను కాపాడేవిధంగా చట్టాలు రూపొందించాలని రాజేంద్రబాబు డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వ పెన్షనర్ వ్యతిరేక విధానాలను నిరసిస్తూ మార్చి 25న దేశ వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. 398 ప్రత్యేక ఉపాధ్యాయులకు నోషనల్ ఇంక్రిమెంట్లు ఇవ్వాలని, వెల్నెస్ సెంటర్లలో వసతులు కల్పించాలని, బకాయిలను ఏక మొత్తంగా చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కారమయ్యేంత వరకు ఆందోళనలు వివిధ రూపాల్లో కొనసాగుతాయని ఆయన తెలిపారు. ఈ రిలే నిరాహార దీక్షలలో రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి బి. నర్సయ్య, రాష్ట్ర కార్యదర్శి మేరీ ఏసుపాదం, జిల్లా ప్రధాన కార్యదర్శి రాయల రవికుమార్, ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు గోపిచంద్, టిజివో జిల్లా అధ్యక్షులు కొంగర వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి మోదుగు వేలాద్రి, తపస్ జిల్లా అధ్యక్షులు గంద్ర వెంకటరమణారెడ్డి, వివిధ సంఘాల నేతలు రామారావు, రామకోటేశ్వరరావు, మనోహర్రాజు సంఘీభావం తెలిపారు. 82 సంవత్సరాల విశ్రాంత మండల విద్యాదికారి దుగ్గినేని శ్రీనివాసరావు ఈ దీక్షలకు ప్రత్యేకంగా హాజరై సంఘీభావం తెలపటం అందరినీ ఆకర్షించింది.

**- నేడు మహిళా పెన్షనర్ల దీక్ష :**

రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం ఆధ్వర్యంలో మంగళవారం మహిళా పెన్షనర్లు దీక్షల్లో పాల్గొననున్నట్లు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పరిశ పుల్లయ్య, రాయల రవికుమార్ లు తెలిపారు. రెండవ రోజు దీక్షలను జయప్రదం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.

## పేదవాళ్ళకేనా రూల్స్

**- ఫారెస్ట్ అధికారుల అక్రమాలను సిఎం దృష్టికి తీసుకెళ్తాం..**

**- జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు గురిజాల గోపి**

**మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 23:**

అన్ని అక్రమాలకు పాల్పడుతున్న అటవీశాఖ అధికారుల పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పిర్యాదు చేస్తామని, పేదవాళ్ళకేనా అన్ని రూల్స్ బడా బాబులకు ఉండవా అని జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు గురిజాల గోపి అన్నారు. ఆయన సోమవారం మణుగూరు పట్టణంలోని రేణుకా చౌదరి క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. అడవిలో ఎన్నో గిరిజన గ్రామాలకు సరైన రహదారులు,విద్యుత్తు సౌకర్యం కల్పించేందుకు ప్రయత్నిస్తే...రూల్స్ గుర్తుకు వచ్చే అటవీ అధికారులకు గుట్ట మల్లారం వద్ద ఇసుక ర్యాంపుల కోసం పచ్చని వృక్షాలు,చెట్లను నాశనం చేసి మూడు లారీలు పట్టే రోడ్డు వేసినప్పుడు రూల్స్ ఎక్కడికి పోయాయని ప్రశ్నించారు. అడవిలో ఎటువంటి అనుమతి పత్రాలు లేకుండా భారీ రోడ్డును ఎలా నిర్మించారో చెప్పాలన్నారు. గతంలో ఈ ప్రాంత అడవిలో రోడ్డు ఉందని దొంగ పత్రాలు సృష్టించి బడా బాబులతో చేతులు కలిపి భారీ యంత్రాలతో అక్రమంగా రోడ్డు నిర్మించిన అవినీతి అధికారులను వదిలిపెట్టే ప్రసక్తే లేదన్నారు.ఇసుక



ర్యాంపుల కోసం అక్రమంగా నిర్మించిన రోడ్డుకు జలపాతాలకు రహదారి అని పెట్టి మోసం చేస్తున్నారని అన్నారు. రోడ్డు నిర్మాణంకోసం ఏ ఏ ఉన్నతాధికారులు ఎటువంటి అనుమతి పత్రాలు ఇచ్చారో అని ఎఫ్ డి ఓ ను కానీ,ఎఫ్ ఆర్ ఓ ను కానీ ప్రశ్నిస్తే దాటవేస్తున్నారని తెలిపారు. ఆదివాసీ సంఘాలను ఏకంచేసి ఎఫ్డిఓ కార్యాలయాన్ని ముట్టడిస్తామని ఆయన తెలిపారు. ఇప్పటికే అటవీ అధికారుల అక్రమాలను మాజీ కేంద్ర మంత్రి రేణుకా చౌదరి దృష్టికి తీసుకెళ్లామని..ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి కూడా తీసుకెళ్తున్నామని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో మణుగూరు రేణుక అక్షర మహిళా మండలి అధ్యక్షురాలు పూనెం సరోజ, ఎండి షబానా, కోరి శ్యామల, కన్నపురం వసంత, దేరంగుల సుజాత, రెడ్డీబోయిన రేణుక,కన్నపురం శైలజ, లక్కీశెట్టి హేమలత పాల్గొన్నారు




## ఐటిడిఏ పిఓను కలిసిన సర్పంచ్ తాటి వెంకటలక్ష్మి

**- పలు సమస్యలపై వినతిపత్రం అందజేత**

**అశ్వాపురం, ప్రభాతవార్త ఫిబ్రవరి 23:**

గొందిగూడెం గ్రామపంచాయతీలో నెలకొన్న సమస్యలపై సర్పంచ్ తాటి వెంకటలక్ష్మి ్ర సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ ను కలిసి సమస్యలపై వినతి పత్రాన్ని అందజేశారు.గ్రామంలోని ప్రాథమిక పాఠశాల,అంగన్ వాడి సెంటర్ లకు ప్రహరీ గోడలు,గ్రామంలో వేసవికాలం దృష్ట్యా నీటి ఎద్దడి లేకుండా నివారించేందుకు ప్రత్యేక నిధులను



మంజూరు చేయాలని,అలాగే ఏజెన్సీ పంచాయితీ కాబట్టి గ్రామ అభివృద్ధికై ప్రత్యేకంగా,అదనంగా సబ్ ప్లాన్ నిధులను మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణలక్ష్మి చెక్కులు పంపిణి చేసిన ఎమ్మెల్యే పాయం

**అశ్వాపురం, ప్రభాతవార్త, ఫిబ్రవరి 23 :**



అశ్వాపురం మండల కేంద్రంలో గల రైతు వేదికలో నిర్వహించిన అశ్వాపురం మండలానికి చెందిన 29 మంది లబ్దిదారులకి కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేసిన పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పేదల ప్రభుత్వమని,రాష్ట్రంలోని పేద వర్గాలకు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. పేదలకు సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని, రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిందని గుర్తు చేశారు. ముఖ్యంగా రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేసిందని తెలియజేశారు. మీ కుటుంబంలో ఆడబిడ్డకు పెళ్లి చేసి ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న కుటుంబాలకు ఆసరాగా ఉండేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కళ్యాణ లక్షి ్ర చెక్కులను మరియు ముఖ్యమంత్రి సహాయ నిధులను అందజేస్తుందని ఈ డబ్బులు జాగ్రత్తగా మీ కుటుంబ అవసరాలకు వాడుకోవాలని తెలియజేశారు. రాష్ట్రం లో అతిత్వరలో రాజీవ్ యువవికాసం ద్వారా లబ్ధిదారులకు రుణాలు మంజూరు చేయడం జరుగుతుందని, ప్రతి పేదవాడు సొంతింటి కల నిజం చేసుకునేందుకు ఇందిరమ్మ ఇళ్లను కాంగ్రెస్ ప్రభుత్వం అందజేస్తుందని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల విషయంలో ఇటువంటి అవకతవకలకు వీలు లేకుండా పకడ్బందీగా అర్హుల ఎంపిక జరుగుతుందని, ఇళ్ల విషయంలో ఎవరైనా డబ్బులు డిమాండ్ చేస్తే నా దృష్టికి తీసుకురావాలని ఎమ్మెల్యే అన్నారు.




## మేకల సామేలు అకాల మృతి బాధాకరం

**- సిపిఐ మండల కార్యదర్శి అనంతనేని సురేష్**

**అశ్వాపురం, ప్రభాతవార్త, ఫిబ్రవరి 23:**

అమెర్ధ గ్రామపంచాయతీ కాలనీకి చెందిన ఆటో యజమాని మేకల సామేలు సోమవారం తెల్లవారుజామున అనారోగ్య కారణంగా మృతి చెందటంతో సిపిఐ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి అనంతనేని సురేష్ వారి స్వగృహానికి వెళ్లి సామేలు పార్థీవ దేహానికి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.మేకల సామెలు అకాల మృతి బాధాకరమన్నారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వేల్పుల మల్లికార్జున్,సిపిఐ మండల సహాయ కార్యదర్శులు



రాయపూడి రాజేష్,ఎడిల్లి కమలాకర్,గ్రామస్తులు బేతం జయరాజ్. కాపుల రాజు,మేకల భాస్కర్, కాపుల అనిల్,బేతం పేతురు. ఇరుగు నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## సహకారం మీది.. అభివృద్ధి మాది

**- చింతిర్యాల సర్పంచ్ కోర్సా అలివేలు**

**అశ్వాపురం, ప్రభాతవార్త ఫిబ్రవరి 23:**

చింతిర్యాల కాలనీ గ్రామపంచాయతీలో సర్పంచ్ కోర్సా అలివేలు అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు.గ్రామ సభలో ప్రజలు పాల్గొని వివిధ సమస్యలపై వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది.ఈ గ్రామసభ ను ఉద్దేశించి సర్పంచ్ కోర్సా అలివేలు మాట్లాడుతూ అధికారులు ప్రజలు పరిశుభ్రతపై అవగాహన కలిగి ఉండాలని చెత్త చెదారం రోడ్లమీద వేయకుండా పాలకవర్గానికి సహకరించాలని మురుగునీటిని రోడ్లపైకి వదలకుండా ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలని తాగునీటిని సద్వినియోగం చేసుకోవాలని,పై విషయాలు దృష్టిలో పెట్టుకొని గ్రామస్థులు పాలకవర్గానికి సహకరించినట్లయితే,గ్రామాన్ని అన్నివిధాలా అభివృద్ధి చేసే బాధ్యత మా పాలకవర్గం చూసుకుంటుందని ప్రజలకు తెలియచేశారు.పంచాయతీని ఆదర్శ పంచాయతీగా తీర్చిదిద్దడానికి ప్రజలు సహకరించాలని వివిధ శాఖల




అధికారులు తోడ్పాటు అందించాలని ప్రజలకు,అధికారులకు విన్నవించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వెన్న అశోక్ కుమార్ పంచాయితీ కార్యదర్శి సవలం శాంతి ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ ఎర్రయ్య పోలీస్ డిపార్ట్మెంట్ హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాసరావు హెల్త్ డిపార్ట్మెంట్ ఏఎన్ఎం సాగరిక వివోఏ సునీత అంగన్వాడీ టీచర్లు అరుణకుమారి మంగతాయి ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీను ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.

## రెండవ విడత శిక్షణా కార్యక్రమాలు ప్రారంభం

**అశ్వాపురం, ప్రభాతవార్త, ఫిబ్రవరి 23:**



మండల కేంద్రంలో రైతు వేదిక లో రెండవ విడత మండలం లోని వార్డు సభ్యులకు శిక్షణా కార్యక్రమాలను ఎంపీడీఓ ముత్యాల రావు ప్రారంభించారు.వార్డు సభ్యులు అందరూ కార్యక్రమం కు హాజరై శిక్షణ ను సద్వినియోగం చేసుకోవాలని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో యూడీసీ పద్మావతి, పంచాయతీ కార్యదర్శి మల్లేశం,తౌపిక్,పలువురు పంచాయతీ కార్యదర్శులు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## పారిశ్రామిక విద్యతో భవిష్యత్తుకు బంగారు బాటలు

**– మణుగూరు ప్రభుత్వ ఐటిఐ ఏ టి ఓ ఎం శ్రీనివాసరావు**

**మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 23:**

పారిశ్రామిక విద్య మీ భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తుందని మణుగూరు ప్రభుత్వ ఐటిఐ ఏ టి ఓ ఎం శ్రీనివాసరావు అన్నారు. ఆయన సోమవారం ఐటిఐ ఏటీసీల అడ్మిషన్ క్యాంపెనింగ్ లో భాగంగా సమితి సింగారంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సందర్శించి పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు కే పరమయ్య చేతుల మీదుగా ఏటిసి పోస్టల్ ఆవిష్కరించారు. అనంతరం పదో తరగతి విద్యార్థులను కలిసి ఐటిఐ ఎటిసి కోర్సుల గురించి వివరించడం జరిగిందన్నారు. పదో తరగతి పూర్తి చేసిన విద్యార్థులు ఐటిఐ చేసినట్లయితే సత్వర ఉద్యోగ ఉపాధి అవకాశాలు కలుగుతాయని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం విద్యార్థులకు అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించాలని



లక్ష ్యంతో ఏర్పాటు చేసిన ఏటీసీలోని పలు కోర్సులు ఎంతో ప్రయోజనకరంగా ఉన్నాయన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలని సూచించారు. ప్రభుత్వ ఐటిఐ ప్రిన్సిపాల్ జి రవి ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఏటిసి మాస్టర్ ట్రైనర్ కే పూర్ణచంద్రరావు, చైతన్య భార్గవ్, పాఠశాల ఉపాధ్యాయులు బి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## అజోల్ల తొట్టి నిర్మాణంపై అవగాహన

టేకులపల్లి ఫిబ్రవరి 23 ప్రభాతవార్త :

టేకులపల్లి మండలం పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో రైతులకు అవగాహన కల్పించడానికి తన సొంత ఖర్చులతో కార్యాలయం ఆవరణలో అజోల్ల తొట్టి నిర్మాణం చేపట్టారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మల్లేశ్వరి ఏపీవో శ్రీనివాస్ ఈసీ తిరుపతయ్య పంచాయతి కార్యదర్శులు ప్రశాంత్ మహేష్ ఉమామహేష్ ఉపాధి హామీ సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు.



## పరీక్ష సమయంలో విద్యార్థులు భయాన్ని విడాలి

టేకులపల్లి ఫిబ్రవరి 23 ప్రభాతవార్త :

టేకులపల్లి ఉన్నత పాఠశాల లో పదవ తరగతి విద్యార్థులకు పోటీ పరీక్షల సమయంలో ఆత్మస్థైర్యంతో విద్యార్థులు భయాన్ని విడనాడాలని లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పలు సూచనలు చేశారు ఈ కార్యక్రమంలో మణుగూరు జూనియర్ కాలేజ్ ప్రిన్సిపల్ సత్య ప్రకాష్ క్లబ్ సభ్యులు బ్రహ్మాచారి బోడ పుణ్య నాయక్ పాల్గొని మాట్లాడుతూ



విద్యార్థులు చదువును కష్టపడి కాకుండా ఇష్టపడి చదివితే భవిష్యత్తు ఉజ్వలంగా ఉంటుందని వారు ఉన్నారు.

## ముదిరాజ్ కులస్థులు రాజకీయాల్లో మరింతగా రాణించాలి

ఇల్లందు, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త:



ముదిరాజ్ కులస్థులు రాజకీయాల్లో మరింతగా రాణించాలని ముదిరాజ్ సంఘ పట్టణ అధ్యక్షుడు భోళ్ల సూర్యం, మున్సిపల్ వైస్ చైర్మన్ పెండేల రాజు లు అన్నారు. సోమవారం స్థానిక సత్యనారాయణపురంలో ముదిరాజ్ సంఘ పట్టణ, మండల కమిటీ ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన మున్సిపల్ వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, రిటైర్డ్ ప్రభుత్వ ఉపాధ్యాయులు, మాజీ సింగరేణి ఉద్యోగులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ  ఇల్లందు మున్సిపాలిటీలో ముదిరాజ్ సంఘానికి చెందిన ముగ్గురు కౌన్సిలర్లు, సుభాష్ నగర్ గ్రామపంచాయతీ ఉపసర్పంచ్, ఇరువురు ప్రభుత్వ ఉపాధ్యాయులు, సింగరేణి రిటైర్డ్ ఉద్యోగికి సన్మానం చేయడం సంతోషకరమన్నారు. రాష్ట్రంలో ముదిరాజ్ కులస్థులు 40 నుంచి



60 లక్షలు, ఇల్లందు పట్టణంలో 8వేలకు పైగా ఉన్నారని తెలిపారు. ముదిరాజ్ కులస్థులకు సంఘం అండగా ఉంటుందని, ప్రతి కార్యక్రమంలో అందరిని కలుపుకొని ముందుకు సాగాలని సూచించారు. ముదిరాజ్ మహిళలు సైతం సంఘ బలోపేతానికి సహకరించాలని కోరారు. ముఖ్యంగా ముదిరాజ్ కులస్థులు ఐక్యతగా ఉండాలని పేర్కొన్నారు. అనంతరం మున్సిపల్ వైస్ చైర్మన్ పెండేల రాజు, వార్డు కౌన్సిలర్లు దండు సారయ్య, గందె పద్మ, సుభాష్ నగర్ పంచాయతీ ఉప సర్పంచ్ కొలిపాక కవిత, రిటైర్డ్ ప్రభుత్వ ఉపాధ్యాయులు చిలుకపల్లి రమేష్, చిన్నబోయిన వెంకన్న, సింగరేణి రిటైర్డ్ కార్మికుడు గుళ్ళ పోషయ్య, నాయకులు ఎర్రసంగి వెంకన్న లను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘ మండల అధ్యక్షుడు పురుషోత్తం, ముదిరాజ్ సంఘ నాయకులు గందె సదానందం, బోళ్ల వెంకటసాగర్, పెండేల హరికృష్ణ, బండి రాజయ్య, గూళ్ళ మొగిలి, పికె శ్రీనివాస్, యలమందరావు, వెంకటనర్సయ్య, భోళ్ల గోపి, కళావతి, క్రాంతి, చింతిరాల వెంకన్న, ఎంఢ్రి ముత్తయ్య, దాసబోయిన వెంకన్న, ముదిరాజ్ కులస్థులు పాల్గొన్నారు.

## ప్రతి వార్డులో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తాం

ఇల్లందు, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త:

ఇల్లందు మున్సిపాలిటీ పరిధిలోని ప్రతి వార్డులో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తానని మున్సిపల్ చైర్ పర్సన్ దొడ్డ కిరణ్ మిత్ర డానియల్ స్పష్టం చేశారు. సోమవారం మున్సిపల్ పరిధిలోని ఆరో వార్డులో విస్తృతంగా పర్యటించారు. వార్డులో నెలకొన్న సమస్యలను కౌన్సిలర్ రాధ కమల్ కోరి చైర్పర్సన్ దృష్టికి తీసుకువెళ్లారు. వార్డులోని ప్రతి గల్లీకి తిరుగుతూ అక్కడి సమస్యల గురించి కౌన్సిలర్ తో చర్చించారు. వార్డులలో శానిటేషన్, డ్రైనేజీ, వీధిలైట్లు, మంచినీటి సమస్య, పైప్ లైన్ లీకేజ్ వంటి సమస్యలు ఉంటే వాటిని త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. నూతనంగా మున్సిపల్ చైర్ పర్సన్ గా ఎన్నికైన దొడ్డ కిరణ్ మిత్ర డానియల్ దంపతులను వార్డు కౌన్సిలర్ రాధ కమల్ కోరి దంపతులు



శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు దొడ్డ డానియల్, నాయకులు కమల్ కుమార్ కోరి, ఎనగంటి చిన్న శ్రీను, అవుదుర్తి సాయి, కొండపల్లి సంపత్, దళిత రత్న మేకల శ్యామ్, శానిటరీ ముఖర్ధమ్ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## నూతనంగా ఎన్నికైన పురపాలక సంఘం చైర్ పర్సన్ దొడ్డ కిరణ్ మిత్రకు సన్మానం...

ఇల్లందు అర్బన్, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త :



నూతనంగా మున్సిపల్ చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేసిన దొడ్డ కిరణ్ మిత్ర డానియల్ దంపతులను సోమవారం రేపల్లెవాడ సర్పంచ్ బానోతు శారద సన్మానం చేశారు ఈ కార్యక్రమంలో,పోటు రవి మాజీ ఉపసర్పంచ్ ,బింగి కృష్ణ గ్రామ శాఖ అధ్యక్షులు, పూనం శ్రీరాములు ప్రధాన కార్యదర్శి, గూగులోత్ నీరిషా వార్డు మెంబర్, వల్లాల కొమరయ్య మాజీ డైరెక్టర్, మరియు మాజీ వార్డు మెంబర్లు గాజుల వెంకన్న , బింగి భద్రం స్వరూప, యూత్ లీడర్లు కుంజా సందీప్ బింగి మహేష్ తదితరులు సన్మనించిన వారిలో ఉన్నారు.

## నేడే మెగా వైద్య శిబిరం

పినపాక,ప్రభాత వార్త,పిబ్రవరి 23:

మోరిటెక్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం ఏడూళ్ల బయ్యారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కాంప్లెక్స్ పరిధిలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ఎంఈఓ నాగయ్య తెలిపారు.మెగా వైద్య శిబిరంలో వివిధ విభాగాల నిపుణ వైద్యులు పాల్గొని సాధారణ ఆరోగ్య పరీక్షలు, నిర్వహించడంతో పాటు అవసరమైన వారికి ఉచిత వైద్య సలహాలు, మందులు అందజేస్తారని చెప్పారు.విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంఈఓ నాగయ్య పిలుపునిచ్చారు.వైద్య శిబిరం ఉదయం నుంచి ప్రారంభమై సాయంత్రం వరకు కొనసాగుతుందని, పాల్గొనే వారు ముందుగానే హాజరై వివరాలునమోదు చేసుకోవాలని అయన సూచించారు.




ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## జీపి కార్మికుల వేతనాలు చెల్లించాలి....

**- ఎంపిఓకి ఐఎఫ్టియు వినతి**

ఇల్లందు అర్బన్, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త :



గత మూడు నెలలుగా పెండింగ్లో ఉన్న గ్రామపంచాయతీ కార్మికుల వేతనాలు తక్షణమె చెల్లించాలని కోరుతూ ఐ ఎఫ్ టి యు అనుబంధ తెలంగాణ ఆదర్శ గ్రామపంచాయతీ  మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో సోమవారం ఇల్లెందు మండల పంచాయతీ అధికారి(ఎంపిఓ) చిరంజీవికి వినతిపత్రం సమర్పించారు.ఈసందర్భంగా గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి డి.ప్రసాద్, ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు కొక్కు సారంగపాణి మాట్లాడుతూ నిత్యం గ్రామపంచాయతీలను శుభ్రం చేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు ప్రభుత్వం వేతనాలు చెల్లించకపోవడం సిగ్గుచేటని విమర్శించారు. వేతనాలు చెల్లించకపోవడం వల్ల కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా ప్రభుత్వం పెండింగ్లో ఉన్న కార్మికుల వేతనాలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు.ఈకార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్షులు తొగర సామెల్,మండల అధ్యక్షులు రామిశెట్టి నరసింహారావు,జిల్లా నాయకులు రామండ్ల మోహన్ రావు,టి. సుమలత,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## న్యాయవాది సూర్యంకు ఘన నివాళి

**- బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రూ.1.01 లక్షల ఆర్థిక సహాయం**

మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 23:



మణుగూరు ప్రథమ శ్రేణి జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ కోర్టు బార్ అసోసియేషన్ సభ్యులు సోమవారం న్యాయవాది పగిడిపల్లి సూర్యంకు శ్రద్ధాంజలి ఘటించారు. మణుగూరు కోర్టు మీటింగ్ హాల్లో నిర్వహించిన సంతాప సభలో సూర్యం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి, రెండు నిమిషాలు మోనం పాటించారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ సీనియర్ న్యాయవాదులు మాట్లాడుతూ.. న్యాయవాది సూర్యంకు మణుగూరు బార్ అసోసియేషన్తో ఉన్న సుదీర్ఘ అనుబంధాన్ని స్మరించుకున్నారు. అసోసియేషన్ కార్యక్రమాల్లో ఆయన చురుకుగా పాల్గొనడమే కాకుండా, సహచర న్యాయవాదులకు ఎల్లప్పుడూ సహకారం అందించిన విషయాన్ని గుర్తు చేశారు. న్యాయవృత్తిపట్ల ఆయనకు ఉన్న నిబద్ధత, వినయశీల స్వభావం అందరికీ ఆదర్శమని పేర్కొన్నారు.అనంతరం బార్ అసోసియేషన్ సభ్యులు సూర్యం స్వగృహానికి వెళ్లి ఆయన కుటుంబ సభ్యులకు రూ.1,01,000 లు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. త్వరలోనే మరికొంత నగదు సహాయం కూడా అందించనున్నట్లు తెలిపారు. సూర్యం ఇద్దరు పిల్లల చదువుల ఖర్చులకు అవసరమైన సహకారం అందించడమే కాకుండా, ఎప్పుడైనా ఏ అవసరం వచ్చినా అసోసియేషన్ను సంప్రదించాలని, తాము ఎల్లవేళలా అండగా ఉంటామని సభ్యులు హామీ ఇచ్చారు.సభలో పలువురు న్యాయవాదులు పాల్గొని సూర్యం ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు బద్దం శ్రీనివాస్ రెడ్డి, చిర్ర రవికుమార్, న్యాయవాదులు ఎస్ వి రమణ రెడ్డి, బొమ్మ రామకోటయ్య, కె నగేష్ కుమార్, కె విజయ్, మేదరమెట్ల శ్రీనివాస్, జాడి చొక్కాయ, అంకం సర్వేశ్వరరావు, పోశం భాస్కర్, మధుసూదన్, నాగార్జున రెడ్డి, వాసవి తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి



**కామేపల్లి, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త:**

బంజారా గిరిజనుల ఆరాధ్య దైవం, సంఘసంస్కర్త సేవాలాల్ మహారాజ్ 287వ,జయంతి వేడుకలను కామేపల్లి మండలం రామకృష్ణాపురం గ్రామంలో ఆంగోత్ రమేష్ సాధు ఆధ్వర్యంలో ఉత్స వ కమిటీ సారధ్యంలో సోమవారం వైభ వంగా నిర్వహించారు.కోలాహాలంగా పం డుగ వాతావరణంలో సాంప్రదాయ వేష ధారణలతో వేడుకలను నిర్వహించారు. అత్యంత భక్తి శ్రద్ధలతో మహా బోగ్ బండా రో నిర్వహించారు.వేడుకలను ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ సభ్యులు రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి,సర్పంచ్ లు అజ్మీర ద్వాలి, అజ్మీర బుల్లి, ఉపసర్పంచ్ లు అజ్మీర బన్సీలాల్, అజ్మీర నాగమణి, తాసిల్దార్ సిహెచ్ సుధాకర్, ఎంపీడీవో జి.రవీందర్, ఎస్సై పి.శ్రీకాంత్, ఏవో బి. తారా దేవి, ఎంఈఓ జి.వెంకట్, మండల పశువైద్యాధికారి డాక్టర్ జి.నాగులు,ఉత్స వ కమిటీ సభ్యులు భూక్య శ్రీను నాయక్, జర్పుల రామారావు, అజ్మీర హరినాయక్, అజ్మీర రాందాస్ నాయక్, అజ్మీర అర్జున్ నాయక్, అజ్మీర చిన్న నాయక్, అజ్మీర కుమార్, అజ్మీర సుశీల బాయ్ ప్రారంభిం చారు.అనంతరం జరిగిన సభలో ఎమ్మె ల్యే కోరం కనకయ్య, అగ్రికల్చర్ కమిషన్ సభ్యులు రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి మాట్లా డారు.బంజారాల సంస్కృతి సాంప్రదా యాల పరిరక్షణకు కృషి చేసిన గొప్ప వ్యక్తి సేవాలాల్ మహారాజ్ అన్నారు.సంఘ సం స్కర్త,బంజారాల ఆరాధ్యదైవం,ప్రకృతి ప్రేమికుడు,ఆధ్యాత్మిక గురువు సేవాలాల్ మహారాజ్ అన్నారు.సేవాలాల్ చిత్ర పటా నికి నివాళులర్పించారు.వారు మార్గంలో పయనిస్తూ సమాజ అభ్యున్నతికి ప్రతి ఒ క్కరూ కృషి చేయాలని ఆయన కోరారు. జాతిని ఐక్యం చేసి హక్కులకోసం..పా లకులకు వ్యతిరేకంగా పోరాడిన ధీరుడు సేవాలాల్ మహారాజ్ అని అన్నారు. లంబాడి..బంజార సమాజానికి ఆధ్యా త్మిక గురువు..సంస్కర్తగా గుర్తింపు పొం దారన్నారని అన్నారు.మూఢ నమ్మకాల ను,అన్యాయాలను తగ్గించేందుకు కృషి చేశారన్నారని అన్నారు.బంజార జాతి ఔన్నత్యాన్ని ప్రపంచాని కి చాటేలా అహిం సా సిద్ధాంతాలతో పునాదులు వేశారన్నా రని అన్నారు.గిరిజన జాతుల అభివృ ద్ధికి..సంక్షేమం కోసం జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు సద్గురు సంత్ సేవాలాల్ అని వారు పేర్కొన్నారు.భారత సంస్కృతి..సాంప్రదాయాల పరిరక్షణతో పాటు..హిందూ ధర్మస్థాపనలో సేవా లాల్ మహారాజ్ కృషి ఎనలేనిదని అన్నారు. సేవాలాల్ మహారాజ్ చూపిన మార్గంలో ప్రతి ఒక్కరు నడవాలని పిలుపునిచ్చారు. ఘనంగా నిర్వహించిన ఈ జయంతి వేడుకల్లో ఇల్లందు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రాంబాబు, రాజ్ కుమార్ జాదవ్, ఇస్లావత్ లక్ష్మణ్ నాయక్, మాలో త్ రామారావు, బోడ మంగ్యాజి నాయక్, భూక్య నాగేంద్రబాబు నాయక్, భూక్య సీతారాములు, కొర్ర రాములు, అజ్మీర మాన్సింగ్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నర్సింహారెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ డీఎస్, జిల్లా కాంగ్రెస్ నాయకు లు ఏపూరి మహేంద్ర కుమార్, తోటకూరి శివయ్య, షేక్ పతే మహమ్మద్, మద్దినేని రమేష్ బాబు,మాజీ ఎంపీటీసీలు రామ్ రెడ్డి జగన్నాథ రెడ్డి, నల్లమోతు లక్ష్మయ్య, మాజీ సొసైటీ చైర్మన్లు పుచ్చకాయల వీరభద్రం యాదవ్, గుజ్జర్లపూడి రాంబాబు, నల్లమోతు వెంకట నరస య్య, సూదనకు కోటయ్య, అజ్మీర రవి, అజ్మీర భాస్కర్,ఆంగోత్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.తొలుత గోపాలపురం తండా నుండి ఆర్కే పురం లోని జయంతి ఉత్సవాల వేదిక వరకు బంజారా గిరిజన మహిళలు సాంప్రదా య వేషధారణలతో భారీ ర్యాలీ నిర్వహిం చారు.ఈ సందర్భంగా మహిళలు,యువ జనులు, సర్పంచులు, ఉప సర్పంచ్ లు, అధికారులు, ఉద్యోగులు చేసిన నృత్య ప్రదర్శనలు అందరినీ ఎంతగానో అలరిం చాయి.

## వెంకట సాయి ని పరామర్శించిన కౌన్సిలర్ మాదినేని

**వైరా టౌన్ ఫిబ్రవరి 23 (ప్రభాతవార్త)**



వైరా మున్సిపాలిటీ 6 వార్డుకు చెందిన పోలూరి సైదులు కుమారుడు వెంకట సాయి ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన విషయం తెలుసుకొన్న వైరా మున్సిపాలిటీ 12వ వార్డు కౌన్సిలర్ మాదినేని సునీత ప్రసాద్ సోమవారం సైదులు నివాసానికి వెళ్లి ఆయన కుమారుడు వెంకట సాయిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. అనంతరం ప్రమాదం జరిగిన తీరును పోలూరు సైదులు ద్వారా అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని భగవంతుని ప్రార్థిస్తున్నట్లు ఆమె తెలిపారు.

## వార్డు సభ్యులకు ఐదు రోజుల శిక్షణ కార్యక్రమం



**అశ్వారావుపేట రూరల్, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త:**

మండలంలోని 15 గ్రామ పంచాయతీలకు చెందిన వార్డు సభ్యులకు ఐదు రోజుల శిక్షణకార్యక్రమం సోమవారం ప్రారంభమైంది. స్థానిక రైతు వేదికలో జరిగిన కార్యక్రమంలో ఫస్ట్ బ్యాంచ్ కింద 15 గ్రామ పంచాయతీలకు చెందిన 124 మంది వార్డు సభ్యులకు వార్డు సభ్యుల విధి విధానాలు, గ్రామ పాలన, అభివ ద్ధి కార్యక్రమాల అమలు తదితర అంశాలపై శిక్షణలో వివరించారు.

## రోడ్డు ప్రమాదాలపై అవగాహన



**అశ్వారావుపేట రూరల్, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త:**

ఎరైవ్, ఎలైవ్ కార్యక్రమంలో భాగంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సోమవారం వాహన దారులకు రోడ్డు ప్రమాదాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. స్థానిక రింగ్‌రోడ్ సెంటర్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎసఐ అఖిల మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ సురక్షితంగా ఇంటికి చేరుకోవడమే కార్యక్రమ ప్రధానఉద్దేశ్యమని అన్నారు. వాహన దారుడు హెల్మెట్ తప్పని సరిగా ధరించాలని, అతివేగం ప్రమాదకరమని, ట్రాఫిక్ రూల్స్ పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, వాహన దారులు పాల్గొన్నారు.

## సిఎంఆరఎఫ్ దరఖాస్తులు అందజేసిన ఎమ్మెల్యే జారె

**దమ్మపేట, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త:**



అశ్వారావుపేట నియోజకవర్గ పరిధిలో అనారోగ్య బాధితులు ప్రైవేట్‌ఆసుపత్రుల్లో చికిత్స పొందిన బిల్లులను ఆర్థిక సహాయం కోసం అందజేసిన దరఖాస్తులను హైదరాబాద్‌లో సోమవారం ఎమ్మెల్యే జారె ఆదినారాయణ అందజేశారు. మొత్తం 270 దరఖాస్తులను హైదరాబాద్ సెక్రటిరియేట్‌లో సంబంధిత సిఎంఆరఎఫ్ విభాగంలో సిబ్బందికి జారె అందజేశారు. ఈసందర్భంగా జారె మాట్లాడుతూ బాధిత కుటుంబాలకు త్వరితగతిన ఆర్థిక సహాయం మంజూరు చేయాలని కోరారు. పేదమధ్యతరగతి కుటుంబాలు అనారోగ్య సమస్యలతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో సిఎం రిలీప్ ఫండ్ ద్వారా లబ్ది చేకూరేలా క షి చేయటమే కాకుండా ఎలఓసి రూపంలో అత్యవసర సమయంలో ఖరీదైన సర్జరీలు కూడా ఉచితగా అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు.




## ప్రభుత్వ వైద్యశాలలో ఇన్వెర్టర్ లేకపోవడం సిగ్గుచేటు

**దమ్మపేట రూరల్ ఫిబ్రవరి 23 ప్రభాతవార్త**

:కరెంటు పోతే ప్రభుత్వ వైద్యశాలలో ఇన్వెర్టర్ పని చేయకపోవడం బాధాకరమని అశ్వరావుపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే మెచ్చ నాగేశ్వరావు అన్నారు. ప్రమాదంలో గాయపడిన వ్యక్తి ఆదివారం రాత్రి అత్యవసర చికిత్స కోసం ప్రభుత్వ వైద్యశాలకు వెళ్ళగా కరెంటు లేకపోవడంతో సెల్ ఫోన్ టార్చితోనే ప్రధమ చికిత్సను డాక్టర్ అందించారు. ప్రభుత్వ వైద్యశాలలో ఇన్వర్టర్ పనిచేయకపోవడం ప్రజల ప్రాణాలతో చలగాటమే అని ప్రభుత్వ వైఖరిని తప్పుపట్టారు. వెంటనే ఇన్వెటర్ రిపేర్ చేయించాలని డిమాండ్ చేశారు.

## భద్రత కోసం హెల్మెట్ తప్పనిసరి




**దమ్మపేట రూరల్ ఫిబ్రవరి 23 ప్రభాతవార్త :**

రోడ్డు సేఫ్టీ లో భాగంగా హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని సిఐ నాగరాజు, దమ్మపేట ఎస్సై సాయి కిషోర్ రెడ్డి అవగాహన కార్యక్రమం మందలపల్లి క్రాస్ రోడ్ వద్ద నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు రోడ్ సేఫ్టీ నిబంధనలు అనుసరించి హెల్మెట్ ధరించడం ద్వారా భద్రతగా గమ్యాన్ని చేరవచ్చు అని తెలిపారు. కార్యక్రమంలో వాహనదారులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## రాఘవరావుకు ఎమ్మెల్యే జారె పరామర్శ



**దమ్మపేట రూరల్ ఫిబ్రవరి 23 ప్రభాతవార్త :**

మాజీ సొసైటీ చైర్మన్ ఎల్లిన రాఘవరావు తలకు గాయమై హైదరాబాద్ హాస్పటల్లో చికిత్స పొందుతున్నారు. సోమవారం అశ్వరావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ కాంగ్రెస్ నాయకులు ఎర్ర వసంతం, కె.వి సత్యనారాయణ, ఎర్ర గొర్ల రాధయ్య, సీనియర్ నాయకు లు రావు గంగాధరరావు, కోటగిరి సత్యం బాబు, గొల్లపల్లి కోటేశ్వరరావు లతో కలిసి రాఘవరావును పరామర్శించారు. రాఘవరావు ఆరోగ్య పరిస్థి తిని డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. కోలుకోవాలని ఆకాంక్షించారు.

## ఉచిత వైద్య శిబిరం

**ఏన్కూరు, ఫిబ్రవరి 23, ప్రభాత వార్త**

న్యూజరూసాలెం చర్చి పాస్టర్ ఇమ్యునియల్ సంగసాని..జంగాల రాజేశ్వర రావు సేవ్ యువర్ లివర్ ఫౌండేషన్ ఖమ్మం..సాయిరాం హాస్పిటల్స్ ఖమ్మం వారి సహకారంతో ఏన్కూరులోని నర్సయ్య హాస్పిటల్ సమీపంలోఆర్య వైశ్య కల్యాణ మండపంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహిం చారు.ఉదయం 10:00 గంటల నుండి మధ్యాహ్నం 1:00 గంట వరకు ఏ ర్పాటు చేసిన వైద్య శిబిరం నందు సుమారు 100 మంది రోగులకు గాను ఉ చితంగా వైద్య పరీక్షలు నిర్వహించి..ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ వైద్య శిబిరంలో జంగాల రాజేశ్వరరావు సేవ్ యువర్ లివర్ ఫౌండేషన్ డై రెక్టర్ సామ్యూల్ గెడ్డామ్..సాయిరాం హాస్పిటల్ ఎండి డాక్టర్ విజయ్ వర్మ ఎండి డిఎం నెఫ్రాలజిస్ట్,డాక్టర్ భార్గవి శివలంక ఎంఎస్సీ న్యూట్రిషనిస్ట్,డా క్టర్ శ్రావణి ఎంబిబిఎస్,డాక్టర్ రేణుక ఎంబిబిఎస్,డాక్టర్ భరత్..బిపిటి ఆర్తో ఫిజియోథెరపిస్ట్ లు పాల్గొన్నారు.




# పంచాయతీరాజ్ చట్టంపై అవగాహన కోసం శిక్షణ తరగతులు

**కారేపల్లి ఫిబ్రవరి 23 ప్రభాతవార్త**

నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచులకు పరిపాలనకు సంబంధించి పంచాయతీరాజ్ చట్టంపై అవగాహన కోసమే శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నట్లు ఎం పి ఓ రవీంద్ర ప్రసాద్ అన్నారు. సింగరేణి మండలానికి సంబంధించిన 41 మంది సర్పంచులు ఐదు రోజుల శిక్షణ తరగతుల కోసం ఖమ్మం వెళ్లారు. ఈ సందర్భంగా సోమవారం ఎంపీ ఓ మాట్లాడుతూ మాట్లాడు సర్పంచ్లకు గ్రామ పాలన వ్యవస్థ, పంచాయతీ రాజ్ చట్టం ప్రకారం అధికారాలు, నిధులు, ఖర్చులు, సర్పంచ్ పాత్ర తదితర వాటితో మొత్తంగా 24 అంశాలపై శిక్షణ ఇస్తారన్నారు..పారిశుద్ధం, గ్రామసభలు, సమావేశాలు, స్టాండింగ్ కమిటీల ఏర్పాటు,



వనమహోత్స వం, నిధుల అడిట్, ప్రజా ఆరోగ్యం, జనన, మరణాల నమోదు, ఈ అప్లికేషన్, ఆర్థిక ప్రణాళిక, ప్రాథమిక లక్ష్యాలపై శిక్షణ ఇస్తారు. జిల్లాలోని సర్పంచులు శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.గ్రామ సర్పంచులు ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకునే విధంగా పనిచేయాలనే ఉద్దేశంతో ఈ శిక్షణను ప్రత్యేకంగా రూపొందించారన్నారు.. గ్రామాభివృద్ధి, ప్రణాళికల సిద్ధం, గ్రామ సభల సమర్థవంతమైన నిర్వహణ, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పథకాల అమలు, నిధుల వినియోగంలో పారదర్శకత, గ్రామ ఖాతాల నిర్వహణ, సామాజిక ఆడిట్ విధానం, శుచిత్వ కార్యక్రమాలు, పర్యావరణ పరిరక్షణ, తాగునీటి సమస్యల పరిష్కారం, రహదారి, విద్యుత్ సదుపాయాల మెరుగుదల, పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాల పర్యవేక్షణ వంటి అనేక అంశాలపై అవగాహన కల్పిస్తారు అన్నారు.శిక్షణలో భాగంగా సర్పంచులు తమ గ్రామాలలో ఎదురవుతున్న సమస్యలను వివరించి, వాటి పరిష్కార మార్గాలపై చర్చించారు. అనుభవజ్ఞులైన శిక్షణ సిబ్బంది గ్రామ స్థాయిలో సమన్వయం, ప్రజల భాగస్వామ్యం, యువత పాత్ర, మహిళల భాగస్వామ్యం వంటి అంశాల ప్రాధాన్యతను వివరించారు.

# ఫిబ్రవరిలోనే మండుతున్న ఎండలు జాగ్రత్తలు

**ఏన్కూరు,ఫిబ్రవరి 23, ప్రభాతవార్త**

:ఫిబ్రవరిలో వాతావరణము కాస్త చల్లగానే ఉంటుంది.కానీ బయట చూస్తే ఎం డలు మండిపోతున్నాయి.ఉదయం నుంచి సాయంత్రం వరకు ఎండలు ఉక్కి రిబిక్కిరి చేస్తున్నాయి.మధ్యాహ్నం వేళల్లో భగభగ మండుతున్న ఎండను చూసి ప్రజలు ఇండ్ల నుంచి బయటకు వచ్చేందుకు భయపడుతున్నారు.ఇ ఇప్పుడే ఇలా ఉంటే ముందు ముందు ఇంకెలాంటి పరిస్థితి ఉంటుందో అని జనం ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.వేసవి కాలం ప్రారంభం దశలోనే..ఎండ లు మండిపోతున్నాయి.ఇప్పుడే ఇలా ఉంటే.. ఏప్రిల్..మే నెల ఎలా ఉంటా యో అని ప్రజలు భయపడిపోతున్నారు.ఎండ వేడిమి నుండి ఆరోగ్యాన్ని కా పాడుకోవడానికి ఆరోగ్య నిపుణులు పలు సూచనలు చేస్తున్నారు.ఎండ దెబ్బ నుండి రక్షణ..వేసవి జాగ్రత్తలు..వేసవికాలం రాగానే



భానుడు భగభగలు మొదలయ్యాయి.పెరిగే ఉష్ణోగ్రతల వల్ల వడదెబ్బ..డీహైడ్రేషన్ వంటి ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉంది. ఈ చిట్కాలను పాటిస్తే ఎండాకాలంలో కూడా ఆరోగ్యంగా ఉండవచ్చు. నీరు ఎక్కువగా తాగండి..వేసవిలో శరీరంలో నీరు చెమట రూపంలో బయటకు పోతుంది.అందుకే దా హం వేయకపోయినా..తరచుగా నీరు తాగుతూ ఉండాలి. కొబ్బరి నీళ్లు..మ జ్జిగ..నిమ్మరసం వంటి సహజ పానీయాలు తీసుకోవడం చాలా ఉత్తమం.కె ఫిన్ ఎక్కువగా ఉంటే కాఫీ..టీలను తగ్గించడం మంచిది.పానీపూరి..వేపుళ్లు.. హోటల్స్ ఫుడ్స్ బయట ఫుడ్ కు దూరంగా ఉండాలి. పండ్లు..కూరగాయలు..శరీరంలో నీటి శాతం పెంచే తాజా పండ్లను అధికంగా తీసుకోవాలి.నీటి శా తం ఎక్కువగా ఉండే పుచ్చకాయ.. కర్బూజా..కీరదోస..సొరకాయ వంటి వా టిని డైట్ లో చేర్చుకోండి.రోడ్డు పక్కన అమ్మే కట్ చేసిన పండ్లను తినక పోవడమే మంచిది.ఎలాంటి దుస్తులు వాడాలి..లేత రంగులో ఉండే పలచని కాటన్ దుస్తులు ధరించాలి. ఇవి చెమటను పీ ల్చుకుని శరీరాన్ని చల్లగా ఉంచుతాయి.బిగుతుగా ఉండే దుస్తులు కంటే.. వదులుగా ఉండేవి ఎంచుకోండి. ఇతర సూచనలు..కనీసం రోజుకు రెండుసార్లు స్నానం చేయడంవల్ల శరీరం చల్లబడుతుంది.ఇం టికి కిటికీలకు..కర్టెన్లు వాడటం ద్వారా లోపలికివేడి రాకుండా చూసుకోవచ్చు పిల్లలు..వృద్దుల విషయంలో అదనపు జాగ్రత్తలు అవసరమని ఆరోగ్య నిపు ణులు చెబుతున్నారు.

# వేగవంతం చేసిన సి సి రహదారి పనులు

**కారేపల్లి ఫిబ్రవరి 23 ప్రభాతవార్త**

ఎన్నో సంవత్సరాలుగా కొద్ది మీటర్ల రహదారి మార్గం అస్తవ్యస్తంగా మారడంతో వాహనదారులు పలు ఇబ్బందుల కు గురైన క్రమంలో ఎట్టికేలకు కారేపల్లి పోలీస్ స్టేషన్ నుండి రైల్వే గేట్ వరకు రహదారి విస్తరణ పనులు చురుకుగా కొనసాగుతున్నాయి. సుమారు 50 లక్షల రూపాయల వ్యయంతో నిర్మాణ దశలో ఉన్న రహదారి మార్గంలో కలవర్టు నిర్మాణం పూర్తయి సీసీ పనులు కొనసాగుతున్నాయి. రహదారి ప్రక్కనే వర్షాకాలంలో వరద నీరు ఉధృతంగా ప్రవహిస్తుండటంతో ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న రహదారి మార్గం కొంతమేరకు కాంక్రీట్ తో వాల్ ఏర్పాటు చేసి పనులు నిర్వహిస్తున్నారు.అయితే ప్రతిరోజు 8 ట్రిప్పులు ఆర్టీసీ సర్వీసు నడుస్తుంది. ఈ మార్గంలో ఖమ్మం మాదారం బస్ సర్వీసు కారేపల్లి వరకే వస్తుండడంతో 20 గ్రామాల ప్రజలు బస్ సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్నారు. గత సంవత్సరం కారేపల్లి పేరుపల్లి రహదారి మార్గం ఆరు కోట్ల రూపాయలతోనూ అ ప్పాయి గూడెం రావోజి తండా వరకు రెండు కోట్ల సి ఆర్ ఆర్ నిధులతో రోడ్డు విస్తరణ పనులు గత డిసెంబర్లో 2024వ సంవత్సరంలో ప్రారంభించారు.కారేపల్లి మాదారం రహదారి మార్గంలో సీసీ రోడ్డు పనులు వేగవంతంగా జరుగుతున్నాయి. పేరుపల్లి సమీపంలో కొంత రహదారి మార్గం సూర్య తండా నుంచి రా ఓ జి తండా వరకు బీటీ నిర్మాణ పనులు పూర్తి కావలసి ఉంది. అ పాయి గూడెం నుండి రైల్వే గేట్ వరకు సీసీ నిర్మాణం పూర్తయింది. బస్ సర్వీస్ లేక ప్రజలు పడుతున్న ఇబ్బందులు విషయమై సంబంధిత కాంట్రాక్టర్



వీరారెడ్డిని వివరణ అడగ్గా 20 రోజుల్లో గేటు వరకు సీసీ నిర్మాణం పనులు పూర్తవుతాయని తెలిపారు. నిబంధనలకు అనుగుణంగానే రహదారి పనులు చేపట్టామని అన్నారు. వర్షాకాలం కావడంతో పేరుపల్లి వరకు రహదారి పక్కన వరద కోతకు గురికావడంతో మరం తోలించి రోడ్డు రోలర్ తో చదును చేయించినట్లు తెలిపారు. ప్రజలకు ఇబ్బంది కలగకుండా త్వరితగతినే బస్సు వెళ్లే విధంగా చర్యలు తీసుకుంటామని అన్నారు.15 రోజుల్లో పెండింగ్ లో ఉన్న సుమారు కిలోమీటర్ పైగా రహదారి మార్గం బీటీ నిర్మాణ పనులు పూర్తి చేస్తామన్నారు.

## సంస్కృతి సాంప్రదాయాల పరిరక్షణకు సేవాలాల్ కృషి

**ఏన్కూరు,ఫిబ్రవరి 23, ప్ర భాత వార్త :**

సేవాలాల్ మహారాజు ఒక సంఘసంస్కర్త..బంజారాల ఆరాధ్య దైవం..ప్రకృ తి ప్రేమికుడు..ఆధ్యాత్మిక గురువు..బంజారాల సంస్క ృతి సాంప్ర దాయాల పరిరక్షణకు కృషి చేసిన గొప్ప వ్యక్తి అని ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయుడు డీ. యస్ నాగేశ్వరరావు అన్నారు. మూల పోచారం గ్రామం లోని ప్రభుత్వ గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాలలో సంత్ శ్రీ సేవాలాల్ మహా రాజ్ 287వ జయంతి వేడుకలను నిర్వహించారు. సేవా లాల్ చిత్ర పటానికి ఆయన..ఉపాధ్యాయులు..పూలమాలలు వేసి భోగ్ బం డారో పూజా నిర్వహించారు. పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యా యుడు డిఎస్.నాగేశ్వరరావు మాట్లాడుతూ..సంత్ శ్రీ సేవాలా ల్ మహారాజ్ చూపిన మార్గంలో పయనిస్తూ సమాజ అభ్యున్నతికి ప్రతి ఒక్క రూ కృషి చేయాలని ఆయన కోరారు.జాతిని ఐక్యం చేసి హక్కులకోసం..పా లకులకు వ్యతిరే కంగా పోరాడిన ధీరుడు సేవాలాల్ మహారాజ్ అని ఆయన అన్నారు. లంబాడి..బంజార సమాజానికి ఆధ్యాత్మిక గురువు..సంస్కర్తగా గు ర్తింపు పొందారన్నారనిఅన్నారు.బంజార సమాజ ఐక్యత నైతిక వి లువలు..సంస్క ృతి పరిరక్షణకు ఎంతో కృషి చేశారన్నారన్ని ..బాల్యంలోనే ఆధ్యాత్మికత పట్ల ఆకర్షితులై తపస్సు మరియు ధ్యానం ద్వారా సమాజ సేవకు అంకితమ య్యారన్ని అన్నారు.సేవాలాల్ మహారాజ్ బం జారా సమాజంలో ఉన్న మూఢనమ్మకాలను..అన్యాయాలను తగ్గించేందుకు కృషి చేశారన్నారని ఆయన అన్నారు.బంజార జాతి ఔన్నత్యాన్ని ప్రపంచాని కి చాటేలా అహిం సా సిద్ధాంతాలతో పునాదులు వేశారన్నారని అ న్నారు.గిరిజన జాతుల అభివృద్ధికి..సంక్షేమం కోసం జీవితాన్ని అంకితం చేసి న మహానీయుడు సద్గురు సంత్ శ్రీ సేవాలాల్ అని అన్నారు. సేవాలాల్ మహారాజ్ చూపిన మార్గంలో ప్రతి ఒక్కరు నడవాలని ఆయన అన్నారు.లంబాడీలలో జ్ఞాన జ్యోతిని వెలిగించిన గొప్ప ఆధ్యాత్మిక గురువు..సంత్ సేవాలాల్ మహా రాజ్ అని ఆయన కొనియాడారు.బోగ్ బండారో పూజారి..తెలంగాణ గోర్ బంజార ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు బి.శోభన్ నాయక్, బి.రవి, బి.రవి,బి.సింగ్యా,వి. రమేష్,జే. నాగేశ్వరరావు, యం.చందర్ రావు, పి.శ్రీనివాస్,ఎ.సుస్మిత,బి.శారద బాయి,టి.హరియా నాయక్,డి.ఉషశ్రీ,టి. సౌందర్య,కపూర్య,మీరు నాయక్,కళ్యాణి,సుగుణ మరియు పాఠశాల విద్యా ర్థులు,తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనలకు అనుగుణంగా పనులు చేయాలి

**కారేపల్లి ఫిబ్రవరి 23 ప్రభాతవార్త**



ఉపాధి హామీ కూలీలు నిబంధనలకు అనుగుణంగా పనులు చేయాల్సి ఉంటుం దని పంచాయతీ కార్యదర్శి సంతోష్ అన్నారు. చిన్న మడంపల్లి గ్రామంలో సోమవారం ఈజీఎస్ పనుల సామాజిక తనిఖీ గ్రామసభ ఉప సర్పంచ్ ఎజ్జు స్వర్ణలత ఆధ్వర్యంలో నిర్వహించారు. సామాజిక సిబ్బంది సురేష్ ˇ 14 పనులకు నివేదిక సమర్పించారు.2024 25 లో ప్లాంటేషన్ పనులు జరగలేదని తెలిపారు. వివిధ పనులకు సంబంధించి పేమెంట్లలో 5000 రూపాయలు అదనంగా చెల్లించాలని వాటిని రికవరీ కోసం ప్రతిపాదించినట్టు తెలిపారు. ప్రస్తుతం జరుగుతున్న ఉపాధి పనులలో కూలీల కోసం టెంటు మంచినీటి సౌకర్యం కల్పించలేదని గుర్తించినట్టు తెలిపారు. పంచాయతీలు 527 మందికి జాబ్ కార్డు ఉండగా 267 మందికి పని కల్పించినట్టు తెలిపారు. కొందరు పేర్లు యాడ్ కాలేదని దృష్టికి వచ్చినట్టు తెలిపారు. పంచాయ తీ కార్యదర్శి సంతోష్ మాట్లాడుతూ జాబ్ కార్డులు గల ప్రతి ఒక్కరికి ఉపాధి అవకాశాలు కల్పించేందుకే ఈ పథకం ముఖ్య ఉద్దేశం అన్నారు. ఈ కార్యక్రమంలో నాగేశ్వరరావు ఈసం నరసయ్య పాల్గొన్నారు.

## రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్ కు హాజరు కావాలి

**కామేపల్లి, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త:**

మండల పరిధిలోని కామేపల్లి, పాత లింగాల, కొమ్మినేపల్లి రైతు వేదికల లో మంగళవారం ఉదయం 10 గంటలకు రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహిస్తు న్నట్లు మండల వ్యవసాయ శాఖ అధికా రి బి.తారా దేవి సోమవారం తెలిపారు. నిషేదిత హెచ్ టి ప్రత్తి సాగు పై రైతు లకు శాస్త్రవేత్తలు కాన్ఫరెన్స్ ద్వారా అవగా హన కల్పిస్తారని తెలిపారు.మండల ప రిధిలోని రైతులు ఈ కాన్ఫరెన్స్ లో పాల్గొ నాలని కోరారు.సందేహాలను కూడా రైతు లు శాస్త్రవేత్తల ద్వారా నివృత్తి చేసుకోవచ్చు నన్నారు.

## మిత్రుని కుటుంబానికి ఆర్థిక సాయం



**కామేపల్లి, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త:**

మిత్రుని కుటుంబానికి పూర్వ విద్యార్థులు ఆర్థిక సహాయం సోమవారం అందజేశా రు.అందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.కామేపల్లి మండలం పండితాపురం గ్రామానికి చెందిన చల్లా సాంబయ్య అనారోగ్యంతో మృతి చెందగా 1992 పదవ తరగతి బ్యాచ్ విద్యార్థులు తమ బాల్య మిత్రుని కుటుంబానికి రూ. 13000 ను ఆర్థిక సహాయంగా అందిం చారు.తొలుత సాంబయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించా రు.ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు మూడు కృష్ణ ప్రసాద్ నాయక్, మేకల మల్లికార్జునరావు,ఎస్.కె అబ్బాస్, కృష్ణ, బీసీ సెల్ మండల అధ్యక్షులు చల్ల మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే...

**సత్తుపల్లి ఫిబ్రవరి 23 ప్రభాతవార్త:**

సత్తుపల్లి లోని ద్వారకాపురి ఏడో లైన్ లో వేంచేసియున్న శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవాలయం ప్రథమ వార్షిక బ్రహ్మోత్స వాలుశనివారం అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా దేవాలయానికి ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ హాజరైప్రత్యేక పూజలు చేసి యాగశాలలో హాజరయ్యారు చేశారు. సందర్భంగాఆలయ కమిటీ తరఫున ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానందుకు సాదరంగా స్వాగతం పలికి ఆలయ కమిటీ చిరు సత్కారం చేయడమైనది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ బొంతు సుమలత వేణు,ఆలయ వ్యవస్థాపకులు రాగాల చంద్రారెడ్డి, సత్యవతి ఆలయ ప్రధాన నిర్వహకులు ద్రోణంరాజు మల్లికార్జున శర్మ, ఆలయ ప్రధాన అర్చకులు శ్రీమాన్ ఉదయ్ కుమార్ ఆచార్యులు గాదె



నాగు, రాగాల రమేష్ రెడ్డి ,వెనిగళ్ళ మహేష్, నాగళ్ళ నాగేశ్వరరావు, నాగళ్ళ ప్రసాదు, పాల్గొన్నారు.




# సింగరేణి సమస్యలపై జిఎంకి వినతిపత్రం ఇచ్చిన అధికారులు...

**సత్తుపల్లి ఫిబ్రవరి 23 ప్రభాతవార్త :**

సింగరేణిలో దీర్ఘకాలికంగా నెలకొని ఉన్న సమస్యలను పరిష్కరించాలని సింగరేణి ఆఫీసర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సత్తుపల్లి ఏరియా సింగరేణి జనరల్ మేనేజర్ చింతల శ్రీనివాస్ కు సోమవారం లిఖిత పూర్వకంగా వినతిపత్రం అందించారు. సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ కి సింగరేణి ఆఫీసర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సత్తుపల్లి జిఎం చింతల శ్రీనివాస్ ద్వారా దీర్ఘకాలిక సమస్యలైన పి అర్ పి , పే అబ్రిడేషన్ మీద మెమోరాండం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జేవిఆర్ఓసి ప్రాజెక్ట్ అధికారి ఎన్విఆర్ ప్రహ్లాద , కిష్టారం ప్రాజెక్టు అధికారి సునీల్



వర్మ, జేవిఆర్ఓసి ప్రాజెక్టు ఇంజనీర్ డి శ్రీనివాసరావు, ప్రాజెక్టు ఇంజనీర్ కిష్టారం ఓసి జివి రావు , జేవిఆర్ఓసి మేనేజర్ బి రాజేశ్వరరావు , కళ్యాణ్ రామ్ , కిష్టారం ఓసీ మేనేజర్ బుడగం రామకృష్ణ, సీఎంఓఏఐ వైస్ ప్రెసిడెంట్ రమేష్ బాబు ట్రెజరర్ శ్రీనివాస్ ఇతర ఆఫీసర్లు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ కౌన్సిలర్స్ కుసన్మానం...

**సత్తుపల్లి ఫిబ్రవరి 23 ప్రభాతవార్త :**

సత్తుపల్లి మున్సిపాలిటీకి ఇటీవల జరిగిన ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన కౌన్సిలర్ అభ్యర్థులని అత్యధిక మెజార్టీతో గెలిపించడంతో బి ఆర్ ఎస్ మండల యువ నాయకులు వల్లభనేని పవన్ ఆధ్వర్యంలో ఆ పార్టీ కార్యకర్తలు సోమవారం ఘనంగా సన్మానం చేశారు. సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య క్యాంపు కార్యాలయంలో మాజీ మున్సిపల్ చైర్మన్ కూసంపుడి మహేష్, మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరుఉమామహేశ్వరరావు, వీరపనేని రాధికా బాబి , బెల్లంకొండ రాము, జాన్ మహమ్మద్ మీర్జా, జొన్నలగడ్డ లత, లను వల్లభనేని పవన్ ఆధ్వర్యంలో ఘనంగా శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ ఎస్ పార్టీ నాయకులు



కార్యకర్తలు హాజరయ్యారు.

# విశ్వశాంతిలో సైన్సు వారోత్సవాలు...

## - విద్యార్థులకు ఎన్నో ప్రయోజనాలు: ఆర్టీసీ డీఎం

**సత్తుపల్లి ఫిబ్రవరి 23 ప్రభావవార్త :**



జాతీయ సైన్స్ దినోత్సవం ఈనెల 28 పురస్కరించుకుని స్థానిక విశ్వశాంతి విద్యాలయంలో ఈనెల 19 నుంచి " సైన్స్ వారోత్సవాలు"నిర్వహిస్తున్నారు. మొదటి రోజు డ్రాయింగ్, రెండో రోజు కొల్లేజు ఆర్ట్, మూడోరోజు పోస్టర్ మేకింగ్ పోటీలు నిర్వహించడం జరిగింది. మొదటి 3 రోజుల పోటీలలో విజేతలైన వారికి సోమవారం ఆర్టీసీ డిఎం లక్ష్మీ మ్రనారాయణ, సహాయ మేనేజర్ ప్రవీణ్ కుమార్ లు హాజరై విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఎన్నో ప్రయోజనాలు వున్నాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కొల్లేజ్ ఆర్ట్ అనేది కాగితం ముక్కలు, ఫోటోలు, బట్ట ముక్కలు, ఆకులు వంటి వివిధ వస్తువులను ఒక ఉపరితలంపై అతికించి రూపొందించే కళ అన్నారు. డ్రాయింగ్, పోస్టర్ మేకింగ్, కొల్లెజ్ ఆర్టుసృజనాత్మకతను పెంచుతాయి అని అన్నారు. విద్యార్థులు తమ ఊహాశక్తిని ఉపయోగించి కొత్త ఆకృతులు రూపొందిస్తూ, చేతి-కంటి సమన్వయాన్ని అభివృద్ధి చేస్తుంది.కత్తిరించడం, అతికించడం వల్ల నైపుణ్యం పెరుగుతుంది అనిఆలోచనా శక్తిని మెరుగుపరుస్తుంది అని అన్నారు.ఎలా అమర్చాలి, ఏవి ఉపయోగించాలి అనే విషయాల్లో నిర్ణయాలు తీసుకోవడం నేర్చుకుంటారు.ఏకాగ్రతను పెంపొందిస్తుశ్రద్ధగా పని చేయడం అలవాటు అవుతుంది.ఆత్మవిశ్వాసాన్ని పెంచుతుతమ చేతులతో రూపొందించిన కళాఖండాన్ని చూసి గర్వంగా భావిస్తారు అనిభావాలను వ్యక్తపరచడానికి సహాయపడుతుతమ ఆలోచనలు, భావాలు చిత్రాల ద్వారా తెలియజేయగలుగుతారుఅని లక్ష్మీ మ్రనారాయణ, ప్రవీణ్ కుమార్ లు పేర్కొన్నారు. ఈ పోటీలు నిర్వహిచున్న టీచర్లు శారద, నరేంద్రలను స్కూల్ యాజమాన్యం పసుపులేటినాగేశ్వరరావు, సత్యనారాయణ లను వారు అభినందించారు.

# అక్రమ హౌస్ అరెస్టులను ఖండించిన బిజెపి నేతలు...

**సత్తుపల్లి ఫిబ్రవరి 23 ప్రభాతవార్త :**

కామారెడ్డి బిజెపి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి రాష్ట్ర బిజెపి అధ్యక్షులు నారపరాజు రామచంద్రరావుని అక్రమంగా హౌస్ అరెస్టు చేయటం రేవంత్ రెడ్డి సర్కార్ నియంతృత్వ ధోరణికి మచ్చుతునకని బిజెపి నేతలు తీవ్రంగా ఖండించారు. సత్తుపల్లి భారతీయ జనతా పార్టీ నియోజకవర్గ కార్యాలయంలో సత్తుపల్లి మండల అధ్యక్షులు సాలి శివకృష్ణ, అధ్యక్షతన సోమవారం జరిగిన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ప్రధాన కార్యదర్శి నాయుడు రాఘవరావు హాజరై మాట్లాడుతూ, కామారెడ్డిలో ఎమ్మెల్యే వెంకటరమణ రెడ్డి కార్యాలయంపై దాడికి ప్రయత్నం చేయడమే కాకుండా, అడ్డొచ్చిన బీజేపీ కార్యకర్తలపై రౌడీ లుగా గుండాయిజం తో దాడిచేసారని, బీజేపీ కార్యకర్తలనుకలుసుకోవడానికి బయలుదేరిన వెంకటరమణ రెడ్డిని హౌస్ అరెస్టు చేసారని, కామారెడ్డిలో కాంగ్రెస్ నాయకులు షబ్బీర్ అలీ తన సొంత రాజ్యాంగాన్ని అమలు చేస్తున్నార ని వారు తీవ్రంగా ఆరోపించారు.బీజేపి కార్యకర్తలనుపరామర్శించడానికి బయలుదేరిన రాష్ట్ర అధ్యక్షులు నారపరాజు రామచంద్రరావు ని బీజేపీ



ఎమ్మెల్యేలను, ముఖ్య నాయకులను హౌస్ అరెస్టు చేసి షబ్బీర్ అలీ కి, కాంగ్రెస్ ప్రభుత్వం వత్తాసు పలుకుతుందనిఆరోపించారు. ఈ అక్రమ అరెస్టులను, దాడులను వెంటనే ఆపాలని డిమాండ్ చేశారు.లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం చేపడతామని వారుప్రభుత్వాన్నిహెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు సుదర్శన్ మిశ్రా , జిల్లా కార్యదర్శి సురేందర్ రెడ్డి, పట్టణ ప్రబారి పడిగల మధుసూదన్ రావు, ఏంసూరు పార్టీ మండల అధ్యక్షుడు గోర్ల ప్రభాకర్ రెడ్డి, సత్తుపల్లి పట్టణ ప్రధాన కార్యదర్శి మందా శివ, సీనియర్ నాయకులు బాలకృష్ణ రెడ్డి, పట్టణ కార్యదర్శి కార్తీక్ యాదవ్, పాలకొల్లు శ్రీనివాస్, సాయి తదితరులు పాల్గొన్నారు.

# మట్టా దయానంద్ నివాళులు, పరామర్శలు

**కల్లూరు, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త**

కల్లూరు మండలం పెద్ద కోరుకోండి గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మాజీ సర్పంచ్ మాదిరాజు జగన్నాధరావు ఇటీవల మరణించగా సోమవారం రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ వారి చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అలాగే కల్లూరు మండలం, చెన్నూరు గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయుకులు జామలయ్య అత్త జీనుగు ఆగ్నేష్ ఇటీవల మరణించగా వారి చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు . ఈ కార్యక్రమంలో కల్లూరు ఎఎంసి చైర్మన్ బాగం నీరజ ప్రభాకర్ చౌదరి, కల్లూరు మున్సిపల్ చైర్మన్ ధరవత్ మెహన్ నాయక్, కల్లూరు మండలం కాంగ్రెస్ నాయకులు పసుమర్తి చంద్రరావు, కల్లూరు మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# బొగ్గు టిప్పర్ డ్రైవర్లకు అవగాహన

**పెనుబల్లి, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త :**

సింగరేణి బొగ్గు టిప్పర్ డ్రైవర్లు వాహనాలను జాగ్రత్తగా నడపాలని మీ అతి స్పీడు నిర్లక్ష్యంతో కుటుంబాలు రోడ్డున పడతాయని సత్తుపల్లి రూరల్ సీఐ ముత్తు లింగం,సింగరేణి సత్తుపల్లి బ్రాంచ్ మేనేజర్ శ్రీనివాసరావు లు అన్నారు. సోమవారం పెనుబల్లిలో సింగరేణి బొగ్గు రవాణా లారీ ఆఫీస్ వద్ద డ్రైవర్లకు యజమాన్యం పోలీస్ రవాణా సింగరేణి సంస్థలు సంయుక్తంగా అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ, జిఎంలు మాట్లాడుతూ డ్రైవర్లు వాహనం నడిపేటప్పుడు మద్యం తాగి,సెల్ ఫోన్లు మాట్లాడుతూ వాహనాలు నడపవద్దని మొత్తం మీద మీరు నడిపేది కేవలం 60 కిలోమీటర్లు అని మీకు యజమాన్యం టార్గెట్ పెట్టిందని అతి స్పీడ్ గా నిరక్ష ్యంగా వాహనాలు నడపొద్దని సూచించారు. ముఖ్యంగా సత్తుపల్లి లోడింగ్ పాయింట్ నుంచి దిగుమతి అయ్యే కొత్తగూడెం వరకు 60 కిలోమీటర్ల పరిధిలో ఈ రోడ్డు మొత్తం మీకు పూర్తి అవగాహన ఉంటుందని, జనాభా సంచారం ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో, మూలమలుపు వద్ద వాహనాలను ఓవర్టేక్ చేసేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని అలాంటి ప్రదేశాలలో వాహనాలు ఓవర్టేక్ చేయొద్దని సూచించారు. ముఖ్యంగా లంకపల్లి, లంకాసాగర్ క్రాస్ రోడ్డు, వి ఎం బంజర్, పెనుబల్లి, ఉప్పలచలక, మద్దుకూరు వంటి మూలమలుపు ప్రాంతాల్లో వాహనాలు అతి స్పీడ్ గా



వెళ్లిన సెల్ ఫోన్ మాట్లాడినా, మద్యం మత్తులో వున్నా కేసులు నమోదు చేస్తామని వారు తెలిపారు.రోడ్డు ప్రమాదాలు జరిగితే ప్రమాదానికి కారణమైన డ్రైవర్ కుటుంబం బాధిత కుటుంబాలు కుటుంబ యజమానులను కోల్పోయి అట్టి కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని డ్రైవర్లు జాగ్రత్తగా వ్యవహరించి వాహనాలు నడపాలని సూచించారు. రోడ్ల పైన అడ్డ దిడ్డంగా వాహనాలు నిలిపివేయటం సరైన విధానం కాదని సి ఐ, జియం లు అన్నారు. ప్రమాదానికి కారణమైన డ్రైవర్లకు డ్రైవర్లకు కోట్లు శిక్షలు పడి జైలు జీవితం గడపాలు వస్తుందని హెచ్చరించారు. ఇకనుండి పగలు రాత్రులు సైతం డ్రంక్ అండ్ డ్రైవ్ కార్యక్రమం చేపడతామని అందులో దొరికిన వారి లైసెన్స్ లను రద్దు చేస్తామని, తద్వారా డ్రైవర్లు జీవనోపాధి కోల్పోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బొగ్గు టిప్పర్ల డ్రైవర్లు యాజమాన్యం సిబ్బంది పాల్గొన్నారు.

# రాష్ట్రంలో కాంగ్రెస్ ఆటవిక పాలన సాగిస్తోంది

**నేలకొండపల్లి ఫిబ్రవరి 23 ప్రభాతవార్త:**

రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం ఆటవిక పాలన సాగిస్తోందని బిజెపి పాలేరు అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జ్ నున్నా రవికుమార్ తీవ్రంగా ధ్వజమెత్తారు. భారతీయ జనతా పార్టీ నాయకుల అక్రమ అరెస్టులను, బిజెపి నాయకులపై కాంగ్రెస్ పార్టీ నాయకుల దాడులు దౌర్జన్యాలు, అక్రమ అరెస్టులకు నిరసనగా మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ ఆధ్వర్యంలో ఆ పార్టీ శ్రేణులు సోమవారం నేలకొండపల్లి లోని పిఎస్ఆర్ సెంటర్ నందు ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను వారు దగ్ధం చేశారు. ఈ సందర్భంగా బిజెపి పాలేరు అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జ్ నున్నా రవికుమార్ మాట్లాడుతూ బిజెపి రాష్ట్ర అధ్యక్షులు నారపరాజు రామచంద్ర రావు, బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వ రెడ్డి ల అక్రమ అరెస్టులను, కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి పై కాంగ్రెస్ పార్టీ నాయకుల దాడులను ఆయన తీవ్రంగా ఖండించారు. బిజెపి



నేతలపై దాడులు, దౌర్జన్యాలు చేయటం అన్యాయమని ఆయన అన్నారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యం మంట కలిసిందని ఆయన అన్నారు. కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి కార్యాలయంపై కాంగ్రెస్ పార్టీ గుండాల దాడి చాలా దుర్మార్గమని, బాన్సువాడ, ఆర్మూర్ లలో జరిగిన సంఘటనలు ఈ రాష్ట్రంలో హిందువులకు భద్రత లేకుండా పోయిందనటానికి నిదర్శనమని ఆయన అన్నారు. భారతీయ జనతా పార్టీ ఎదుగుదలను చూసి తట్టుకోలేక కాంగ్రెస్ పార్టీ దౌర్జన్యాలకు పాల్పడుతుందని ఆయన విమర్శించారు. రాష్ట్రంలో జరుగుతున్న సంఘటనలను కేంద్ర ప్రభుత్వం క్షుణ్ణంగా పరిశీలిస్తుందని ఆయన చెప్పారు. భారతీయ జనతా పార్టీ కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ కుమార్ లు, బిజెపి జాతీయ నాయకులు పొంగులేటి సుధాకర్ రెడ్డి తెలంగాణలో జరుగుతున్న పరిణామాలను ఎప్పటికప్పుడు కేంద్ర పార్టీ దృష్టికి తీసుకు వెళ్తున్నారని చెప్పారు. రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తల పై ఎటువంటి దాడులు జరిగిన చూస్తూ ఊరుకోబోమని, తగిన గుణపాఠం చెప్తామని ఆయన హెచ్చరించారు. రాష్ట్రంలో రాబోయేది భారతీయ జనతా పార్టీ ప్రభుత్వమేనని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు కోటి హనుమంతరావు, మండల ప్రధాన కార్యదర్శి మల్లెబోయిన గోవిందరావు, నాయకులు కందరబోయిన గోపి, కొండా హర్షవర్ధన్, జల్లా సురేష్, గురజాల వీరబాబు , రావల్లి కొండల్, కాలింగ వెంకటేశ్వర్లు, స్వామిదాస్, అల్లు కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

# అమెరికన్ సామ్రాజ్యవాదాన్ని తిప్పికొట్టాలి

**నేలకొండపల్లి, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త:**

ప్రపంచవ్యాప్తంగా స్వేచ్ఛాయుత సమాజ మనుగడుకు తీవ్ర అవరోధంగా మారిన అమెరికన్ సామ్రాజ్యవాదాన్ని తిప్పి కొట్టాలని నేలకొండపల్లి మండల సిపిఎం కార్యదర్శి కే.వి.రామిరెడ్డి పిలుపు నిచ్చారు. సోమవారం నేలకొండపల్లి లోని సిపిఎం కార్యాలయం (రావెళ్ల సత్యనారాయణ భవనం) నందు పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో ప్రపంచవ్యాప్త సామ్రాజ్యవాద శక్తుల ఆగడాలు ఆధిపత్యం దురాఘాతలపై చర్చ గోష్టి జరిగింది. ఈ సందర్భంగా పార్టీ మండల కమిటీ సభ్యుడు పగిడికత్తుల నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో కే.వి రామిరెడ్డి మాట్లాడుతూ పెట్టుబడిదారీ వ్యవస్థ సామ్రాజ్యవాద శక్తుల వికృత రూపం ఎలా ఉంటుందో అమెరికాలో అధ్యక్షుడు ట్రంపు



నాయకత్వంలో జరుగుతున్న దాడులు, ఆక్రమణలు, ఋజువు చేస్తున్నాయని విమర్శించారు. ఇజ్రాయిల్ ను ప్రోత్సహించి పాలిస్తీనాపై చేస్తున్న దాడులకు అక్కడి సామాన్య ప్రజానీకం తల్లడిల్లుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెనుజులా దేశ అధ్యక్షుడు నికోలస్ మధురోను ముందస్తు సమాచారం లేకుండా ప్రజాస్వామ్య విరుద్ధంగా అక్రమంగా అరెస్టు చేసి నిర్బంధించడం దుర్మార్గపు చర్య అన్నారు. ప్రపంచవ్యాప్తంగా అమెరికా చేస్తున్న ఆగడాలు, నియంతృత్వానికి, భారత్ పై ట్రంపు పెడుతున్న ఆంక్షలను ప్రజలు, ప్రజాస్వామిక వాదులు, రైతులు, కార్మికులు, వ్యవసాయ కూలీలు, సమస్త ప్రజానీకం చైతన్యవంతమై సామ్రాజ్యవాద దురాఘాతాలను ఎండగట్టేందుకు ఐక్యంగా ఉద్యమించాలని ఆయన పిలుపు నిచ్చారు. అనంతరం చర్చ గోష్ట్ లో పార్టీ సిపిఎం జిల్లా నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు, రచ్చ నరసింహారావు పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల నాయకులు భూక్య కృష్ణ, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బొడ్డు మధు, కట్టెకోల వెంకన్న, డేగల వెంకటేశ్వరరావు, దండా సూర్యనారాయణ, సిరికొండ నాగేశ్వరరావు,పోతనబోయిన పెరుమాళ్ళు, దండా సైదారావు, సామాల మల్లికార్జునరావు, డేగల హరి ప్రసాద్, గాదె వెంకటేశ్వరరావు, గరికపాటి మధు తదితరులు పాల్గొన్నారు.

# త్రాగు నీటి సరఫరా పైపులను ధ్వంసం చేసిన గుర్తు తెలియని వ్యక్తులు

**తిరుమలాయపాలెం, (ప్రభాత వార్త)**

మండలపరిదిలోని బచ్చోడు గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో త్రాగు నీటి సరఫరా పైపులను ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేసి ఒక పైపును తీసుకెళ్లారని, పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.కృష్ణ మోహన్ స్థానిక పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేసినట్టు తెలిపారు. ఈ ఘటనను గ్రామ బిఆర్ఎస్ పార్టీ 7,9 వార్డు సభ్యులు, రామకృష్ణ, రాజు మరియు సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు గొర్రెపాటి రమేష్, వీరస్వామి లు సందర్శించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ,



వీలైతే పాఠశాలకు సహకరించండి కానీ దయచేసి ఇలాంటి చర్యలకు పాల్పడవద్దునని వారి కోరారు. గతంలో కూడా రెండుసార్లు ఇలానే పైపులను ధ్వంసం చేశారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. బాధ్యులను గుర్తించి వారిపై తగిన చర్యలు తీసుకోవాలని వారు కోరారు. అదేవిధంగా గొర్రెపాటి రమేష్ మాట్లాడుతూ, గ్రామంలో ఉన్న విద్యాలయం, దేవాలయం కంటే గొప్పది అని అలాంటి విద్యాలయం కొరకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి తప్ప ఇలాంటి నీచమైన చర్యలకు పాల్పడి పాఠశాలలోని విద్యార్థులకు అందుబాటులో ఉన్న సౌకర్యాలను దూరం చేయవద్దని వారు కోరారు. గ్రామ పాలకవర్గం వెంటనే పాఠశాలలోని పైపు మరమ్మతులను చేపట్టి విద్యార్థులకు ఇబ్బంది కలవకుండా నీటి వసతులను ఏర్పాటు చేయాలని వారు కోరారు. అలాగే నీటి సరఫరా పైపులను ధ్వంసం చేసిన వారిని గుర్తించి తగిన ప్రజలు తీసుకోవాలని రమేష్ కోరారు.

## సీపీఎస్ ఉద్యోగుల డీఏ బకాయిలు వెంటనే చెల్లించాలి.

**కూసుమంచి, ఫిబ్రవరి 23 (ప్రభాతవార్త) :**

రాష్ట్రవ్యాప్తంగా ఈనెల 20 నుంచి 24 వరకు మండలస్థాయిలో డీఏ బకాయిలు చెల్లించాలంటూ టీఎస్ సీపీఎస్ ఈయూ ఆధ్వర్యంలో నిరసనలు తెలుపుతున్నారు. అందులో భాగంగా సోమవారం ఖమ్మం జిల్లాలో పలుచోట్ల నిరసన కార్యక్రమాలు చేపట్టారు. సీపీఎస్ ఉద్యోగ, ఉపాధ్యాయులకు సంబంధించి పెండింగ్ లో ఉన్న డీఏ బకాయిలు వెంటనే చెల్లించాలంటూ ఖమ్మం జిల్లా, కూసుమంచి మండలం, జీళ్ళ చెరువు కాంప్లెక్స్ మీటింగ్ లో మధ్యాహ్న భోజన విరామ సమయంలో ఉపాధ్యాయులు, ఉద్యోగులు ప్ల కార్డులతో నిరసన తెలిపారు. కార్యక్రమంలో టీఎస్ సీపీఎస్ ఈయూ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు చంద్రకంటి శశిధర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీపీఎస్ ఉద్యోగులకు రావాల్సిన డీఏ బకాయిలను వాయిదాల రూపంలో చెల్లించటం బాధాకరమని, ప్రభుత్వం సకాలంలో వీటిని చెల్లించకుండా వాయిదాల సంఖ్యను పెంచుకుంటూ పోవడం వలన ప్రస్తుతం ఆ వాయిదాల సంఖ్య 60 కు చేరుకున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ వాయిదాల రూపంలో రావాల్సిన మొత్తం సుమారు రూ.1200 కోట్లకు చేరుకోవడంతో సీపీఎస్ ఉద్యోగ ఉపాధ్యాయులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం ప్రతినెలా పెండింగ్ బిల్లులకై చెల్లిస్తున్న 750 కోట్ల రూపాయలను బకాయిలు క్లియర్ చేయటానికి కేటాయించాలని డిమాండ్ చేశారు..ఎన్నికల హామీ మేరకు పాత పెన్షన్ పునరుద్ధరణ చేస్తూ ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు. ఈకార్యక్రమాల్లో జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్ భాను, జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు శ్వేత, నరసింహారావు, శ్రీకాంత్, మోహన్, రవికృష్ణ పాల్గొన్నారు.




## ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

**నేలకొండపల్లి, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త:**



రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయం ఇంచార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి వెల్లడించారు. సోమవారం రైతు వేదిక నందు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలకు సంబంధించిన 44 మంది లబ్ధిదారులకు గాను రూ.44 లక్షల 5వేలు విలువ గల చెక్కులను ఆయన పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు, మండల తహసీల్దార్ ఓరుగంటి వెంకటేశ్వర్లు, ఆర్ఐ అల్లం రవికుమార్, బోదులబండ గ్రామ సర్పంచ్ కట్టెకోల నాగార్జున, జిల్లా, మండల కాంగ్రెస్ నాయకులు నెల్లూరి భద్రయ్య, కొడాలి గోవిందరావు, బచ్చలకూరి నాగరాజు, జెర్రిపోతుల సత్యనారాయణ, జెర్రిపోతుల అంజనీ, నల్లాని మల్లికార్జునరావు, కడియాల నరేష్, గుడిమళ్ళ మధు, వివిధ గ్రామాల సర్పంచులు పాల్గొన్నారు.

## రాజకీయాలకు అతీతంగా గ్రామాభివృద్ధికి సహకరించండి

**నేలకొండపల్లి, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త:**



రాజకీయాలకు అతీతంగా గ్రామాభివృద్ధికి సహకరించాలని భైరవునిపల్లి గ్రామ సర్పంచ్ గుండపనేని లక్ష్మణరావు వెల్లడించారు. సోమవారం భైరవునిపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామ సభ నిర్వహించారు. ఈ సమావేశంలో సర్పంచ్ గుండపనేని లక్ష్మణరావు మాట్లాడుతూ గ్రామ పంచాయతీని ఆదర్శ పంచాయతీ గా తీర్చిదిద్దేందుకు కార్యచరణ ను రూపొందిస్తున్నట్లు చెప్పారు. పరిసరాలను ప్రతీ ఒక్కరూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. గ్రామాభివృద్ధిలో తోడ్పాటును అందించేందుకు ప్రతీ ఒక్కరూ పన్నులు చెల్లించాలని కోరారు. ఆదర్శ పంచాయతీ గా తీర్చిదిద్దేందుకు అందరూ సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో ఉప సర్పంచ్ ఆలేటి మహేష్, వార్డు సభ్యులు గ్రామ పెద్దలు కడారు వెంకటేశ్వరరావు, పోలంపల్లి పిచ్చయ్య. మరికంటి రమేష్, గండు సైదులు. యం.రత్నం, అంగన్వాడీ టీచర్లు, ఏఎన్ఎం లు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పోలీసుల ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ




**నేలకొండపల్లి, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త:**

ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని నేలకొండపల్లి ఎస్సై పి. సంతోష్ వెల్లడించారు. సోమవారం నేలకొండపల్లి నందు స్థానిక పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ట్రాఫిక్ నిబంధనలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై పి.సంతోష్ మాట్లాడుతూ ప్రజలు,యువత ట్రాఫిక్ నిబంధనలు తప్పకుండా పాటించాలని, మద్యం సేవించి, హెల్మెట్ లేకుండా, లైసెన్సు, లేకుండా బైకులు నడిపే వారిపై చట్టపరమైన చర్యలు చేపడతామని ఆయన హెచ్చరించారు. ట్రాఫిక్ నిబంధన విషయంలో ప్రజలు, యువత పోలీసులకు సహకరించాలని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచులు, ప్రజలు, యువకులు, పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి బాల్మెంటెన్ పోటీల్లో బాలుర విభాగంలో విజేతలుగా కామారెడ్డి, బాలికల విభాగంలో మెదక్







**ప్రభాతవార్త, ఖమ్మం టౌన్:**
సీఎం కప్ రెండో ఎడిషన్ లో భాగంగా ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియం లో రాష్ట్రస్థాయి బాల్ బ్యాట్మెంటన్ పోటీలు ఘనంగా ముగిసాయి. తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా స్పోర్ట్స్ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి ఆర్చరీ, బాల్ బాడ్మింటన్ పోటీలు 5 రోజులపాటు నిర్వహించారు. ఈ పోటీల్లో సుమారు 800 మంది క్రీడాకారులు 200 మంది కోచ్ లు, మేనేజర్ లు, ఖమ్మం జిల్లా వ్యాయామ విద్య ఉపాధ్యాయులు, ట్రైనీ వ్యాయామ విద్య ఉపాధ్యాయులు, స్టేడియం సిబ్బంది ఈ యొక్క క్రీడల్లో పాలుపంచుకున్నారు. ఖమ్మం బాల్ బాడ్మింటన్ అసోసియేషన్ వారి సహకారంతో ఖమ్మం డి వై ఎస్ ఓ తుంబురు సునీల్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ పోటీలు సోమవారం అట్ట హాసంగా ముగిసాయి. ఈ పోటీలకు రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుండి సుమారు 800 మంది క్రీడాకారులు, 200 మంది కోచ్ లు, మేనేజర్లు పాల్గొన్నారు. ఈ పోటీలలో పాల్గొన్న క్రీడాకారులకు వసతి కల్పించినటువంటి బ్లూమూన్ స్కూల్ యాజమాన్యానికి, అంబేద్కర్ భవన్ చైతన్య స్కూల్ ప్రియదర్శిని కాలేజీ వారికి అలాగే టిఎన్జీవో, బిపిడి కాలేజీ వారికి ఖమ్మం జిల్లా స్పోర్ట్స్ వారు కృతజ్ఞతలు తెలియజేశారు. రాష్ట్ర స్థాయి బాల్ బ్యాట్మెంటన్ పోటీల్లో బాలుర విభాగంలో కామారెడ్డి మొదటి బహుమతి, రంగారెడ్డి రెండో బహుమతి, మూడో బహుమతి కొమర భీమ్ ఆసిఫాబాద్, నాలుగవ బహుమతి సంగారెడ్డి, బాలికల విభాగంలో మొదటి బహుమతి మెదక్, రెండో బహుమతి ఖమ్మం, మూడో బహుమతి నిజామాబాద్, నాలుగవ బహుమతి నల్గొండ విజేతలుగా నిలిచాయి. డబుల్స్ బాలుర విభాగంలో కొమరం భీమ్ ఆసిఫాబాద్ మొదటి బహుమతి, సంగారెడ్డి రెండో బహుమతి, మూడో బహుమతి నల్గొండ, నాలుగో బహుమతి రంగారెడ్డి, బాలికల డబుల్స్ విభాగంలో మొదటి బహుమతి మెదక్, రెండో బహుమతి వరంగల్, మూడో బహుమతి ఖమ్మం, నాలుగో బహుమతి కొమరం భీమ్ ఆసిఫాబాద్ విజేతలుగా నిలిచాయి. బహుమతి ప్రధాన కార్యక్రమంలో ఖమ్మం జిల్లా బాల్ బ్యాట్మెంటన్ అసోసియేషన్ కార్యదర్శి బొంతు శ్రీనివాసరావ్, వేజల్ల సురేష్, సీనియర్ క్రీడాకారుడు ఎన్వి రమణ, స్కూల్ గేమ్ కార్యదర్శి వై రామారావు, క్రిస్టఫర్ బాబు, చీఫ్ రిఫరీ రామకృష్ణ, వ్యాయామ విద్య ఉపాధ్యాయులు, డివైఎస్ ఓ సిబ్బంది, ట్రైనీ వ్యాయామ విద్య ఉపాధ్యాయులు, మెడికల్ సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది, వివిధ జిల్లాలనుంచి వచ్చినటువంటి కోచ్లు మేనేజర్లు, గ్రౌండ్ సిబ్బంది కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మోడుబారిన మొట్లకు మొలకలొచ్చేనా..?

- **లక్షల రూపాయల ప్రజాధనం వృథాయేనా..?**
- **బీడు భూములుగా పల్లె ప్రకృతి వనాలు...**
- **అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాలుగా ఈ వనాలు..!**
- **ప్రత్యేకమైతే తప్ప నిర్వహణ కష్టమే...**





**అశ్వాపురం, ప్రభాతవార్త, ఫిబ్రవరి 23:**
తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల్లో పచ్చదనాన్ని నింపుటకు, ఆహ్లాద కరమైన వాతావరణం ఏర్పాటు చేయుటకు, రోజు రోజుకూ పెరిగిపోతున్న కాలుష్యాన్ని కొంత మేరకైనా నివారించవచ్చనే సదుద్దేశంతో మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా 4 లక్షల రూపాయల ఖర్చు నుండి మొదలుకొని ప్రతీ గ్రామంలో పల్లె ప్రకృతి వనాలు ఏర్పాటు చేశారు. నేడు వనాలు మాయమై బీడు భూములుగా దర్శనమిస్తున్నాయి. కొన్ని గ్రామాలలో ఈ ప్రకృతి వనాలు భూముల స్వభావాన్ని బట్టి వనాలుగా ఏర్పడగా ఇంకొన్ని గ్రామాల్లో ఎండిపోయి, విరిగిపోయి మోడుబారిపోయి మొట్ల తో దర్శనమిస్తున్నాయి. గ్రామ శివారులో ఉన్న కొన్ని వనాలు అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాలుగా మారి మద్యం ప్రియులకు గూడు గా మారినవి. ఈ పల్లె ప్రకృతి వనాలతో పాటు కొన్ని మేజర్ గ్రామ పంచాయతీ లలో సుమారు ఐదు ఎకరాల విస్తీర్ణంలో లక్షల రూపాయల వ్యయంతో బృహత్ పల్లె ప్రకృతి వనాలు ఏర్పాటు చేశారు. నేడు అవి నిర్జీవమై ఎండిన మొక్కలతో దర్శనమిస్తున్నాయి. ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల కంటే ముందు దాదాపు రెండు సంవత్సరాలుగా గ్రామ పంచాయతీ లకు పాలకవర్గాలు లేకపోవడంతో, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధులు గ్రామ పంచాయతీ లకు రాకపోవటంతో వీటి సంరక్షణ, పర్యవేక్షణ కరువైపోయింది. కనీసం సస్యరక్షణా చర్యలు చేపట్టక పోవటంతో, నీటి సౌకర్యం లేకపోవటంతో కళావిహీనమైపోయినాయి. హరిత హారం తో పాటు వీటికి కూడా నీటిని అందించాలనే ఉద్దేశంతో ప్రతీ గ్రామ పంచాయతీ కి ట్రాక్టర్ లను, ట్యాంకర్ లను ఏర్పాటు చేసినా నిధుల లేమితో వారిని నిర్వహించలేక పోయారు. కొన్ని గ్రామాలలో పశువుల బారిన పడకుండా ఈ వనాల సంరక్షణ కై ఏర్పాటు చేసిన ఫెన్సింగ్ సైతం దొంగిలించబడింది. కొన్ని మేజర్ గ్రామ పంచాయతీ లలో పిల్లలు ఆడుకోవటానికి జారుడు బల్లలు, రౌండ్ వీల్ చైర్స్, వంటి వసతులు, వ్యాయామం చేయటానికి ఫాతింగ్ వే వంటివి ఏర్పాటు చేశారు. ఇవి నిర్వహణ లేక ఆట పరికరాలు మొత్తం తుప్పు పట్టిపోయినాయి. ఫాతింగ్ వే మొత్తం ముళ్ళ పొదలతో నిండి పోయింది. ఈ వనాలను నిర్మించినపుడు మొదట అధికారుల ఆదేశాల ప్రకారం కొనోపర్పస్ మొక్కలను నాటటంతో, తదనంతర పరిణామాలలో రాష్ట్ర ప్రభుత్వం వాటిని తీసివేయాలని ఆదేశించడంతో ఆ చెట్లను యుద్ధ ప్రాతిపదికన నిర్మూలించారు. కానీ అదే స్థలంలో మళ్ళీ కొత్త మొక్కలని నాటటం మరిచారు.. ఏ గ్రామాలు అయితే పచ్చదనంతో విరాజిల్లాలని పల్లె ప్రకృతి వనాలను లక్షల రూపాయలను ఖర్చు పెట్టి నిర్మించారో గత రెండు సంవత్సరాలుగా గ్రామ పంచాయతీ లకు పాలక వర్గాలు లేక, నిధుల లేమితో కొట్టు ముట్టాడుతూ, వాటిని సంరక్షి ంచలేక ఆ లక్ష్యం నెరవేరకుండా ముగిసిన కథ అయినది.

### - పునర్వైభవం వచ్చేనా...?

గ్రామ పంచాయతీ లకు నూతన పాలవర్గాలు ఏర్పడటంతో ప్రకృతి ప్రేమికుల్లో మళ్ళీ కొత్త ఆశలు చిగురించుకున్నాయి. ఎండిపోయిన చెట్ల స్థానం లో మళ్ళీ కొత్త మొక్కలు నాటి వీటిని సంరక్షించాలని, నిర్జీవమైన, బీడు బారిన స్థలంలో మళ్ళీ కొత్త మొక్కలు నాటి పల్లె ప్రకృతి వనాలను పునర్నిర్మించాలని వారు కోరుతున్నారు. కానీ ఇప్పుడున్న పరిస్థితుల్లో గ్రామ పంచాయతీ ల పాలనలో అనేక సమస్యలు పేరుకొని పోయి ఉన్న తరుణంలో, ఆ సమస్యల పరిష్కారానికై వచ్చే నిధులు కూడా సరిపోతాయా అని పాలకవర్గం సందిగ్ధంలో ఉన్న క్రమంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేకమైన నిధులు కేటాయించితే తప్ప వీటిని పునర్నిర్మించలేని పరిస్థితి. ప్రభుత్వాలు ఆ దిశగా ఆలోచన చేసి ఈ పల్లె ప్రకృతి వనాల కు నిధులు కేటాయించి వాటిని కాపాడాలని పలువురు ప్రజాప్రతినిధులు అభిప్రాయ పడుతున్నారు.



# మార్చి 1న ఉచిత ఆయుర్వేద మెడికల్ క్యాంపు

### - ఎస్పీకి ఆహ్వానం

**కొత్తగూడెం టౌన్, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త:**
శ్రీ వెంకటరమణ ఆయుర్వేదిక్ ఆసుపత్రి ఆధ్వర్యంలో మార్చి 1వ తేదీన కొత్తగూడెం గాజుల రాజం బస్తి పాత బస్ డిపోలో ఉచిత ఆయుర్వేద మెడికల్ క్యాంపు ఏర్పాటు చేసినట్లు డాక్టర్ రమేష్ బాబు చెప్పారు. ఈ మెడికల్ క్యాంపునకు హాజరుకావాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు తో పాటు శీతీ సిఐ శ్రీనివాస్, డాక్టర్ రమేష్ బాబు సోమవారం ఆహ్వానం పలికారు. సయాటికా, స్పాండిలైటిస్, మోకాళ్ళ అరుగుదల, కీళ్ల నొప్పులు, డిస్క్ సమస్యలు, నడుము నొప్పి, మెడ ఎముకల అరుగుదల, సోరియాసిస్, రుమటాయిడ్, ఆర్థరైటిస్, ఆస్టియా అర్థరైటిస్, లంబార్ స్పాండిలైటిస్, సర్వైకల్ స్పాండిలైటిస్ తదితర వాటికి ఉచితంగా వైద్య పరీక్షలు చేయడంతో పాటు మందులు అందించడం జరుగుతుందని డాక్టర్ రమేష్ బాబు తెలిపారు. అదేవిధంగా ఉచిత ఎముకల పట్టుత్వ పరీక్ష కూడా చేయబడుతుందని కార్పొరేషన్ తోపాటు పరిసర మండలాల ప్రజలు ఈ ఆయుర్వేద ఉచిత మెడికల్ క్యాంపు సద్వినియోగం చేసుకోవాలని కోరారు మరింత సమాచారం కోసం 95159 05766, 94408 73399 నెంబర్ కి సంప్రదించాలని కోరారు.








# కార్పొరేషన్ మేయర్ గణేష్‌ను సన్మానించిన టిఆర్ఎస్ నాయకులు...

**కొత్తగూడెం, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త:**
కొత్తగూడెం నగరపాలక సంస్థ నూతన మేయర్ గా ఎన్నికైన మూడ్



గణేష్ ని బిఆరెఎస్ కార్పొరేటర్లు, నాయకులు పూలగుచ్ఛమిచ్చి శాలువలతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతామాలక్ష్మి, భీమా శ్రీధర్, రమాకాంత్ (వద్దిరాజు రవిచంద్ర పిఎ) ఇస్మాయిల్, జనిత్, ఇతరులు వివిధ శాఖలవారు ప్రజా సంఘాల నాయకులు తదితరులు ఘనంగా సన్మానించడం జరిగింది.